Vol. III
No. 4

28th June, 1978
(Wednesday)
7 Ashadh 1900 S.E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

### CONTENTS

| | PAGES |
|---|---|
| Oral Answers to Questions .. | 217 |
| Matters under rule 329: | |
| re: (1) Shortage of Nationalised Text Books, Note Books and selling of application forms by Private Colleges on higher rates .. | 246 |
| re: (2) Notice given by A.P.S.R.T.C. employees Union regarding strike from 29—6—1978 .. | 255 |
| Motion regarding waiving Rule 337 .. | 257 |
| Calling Attention to Matters of Urgent Public Importance: | |
| re: (1) Scarcity of drinking water in Nellore District .. | 257 |
| re: (2) Scarcity of drinking water in Nellore Town .. | 259 |
| Papers laid on the Table: .. | 261 |
| Papers placed on the Table: | |
| Decisions of the Business Advisory Committee .. | 263 |
| Government Motions: | |
| re: (1) Approval of the draft amendment to Rules, under Cotton Transport Act, 1923 .. | 263 |
| re: (2) Approval of the State Legislature to empower the Andhra Pradesh State Electricity Board to have on loan upto Rs. 250 crores .. | 263 |

Contd. on 3rd cover

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

Fourth Day of the Second Session of the
Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 28th June, 1978.

The House met at Half-past Eight of the Clock

(Mr. Speaker in the Chair)

## Oral Answers to Questions

### Share Capital Contributed By The Govt. To The Agricultural And General Aviation Coop. Society, Hyderabad

46—

*301 Q.-Sri S. Jaipal Reddy:- Will the Minister for Co-operation be pleased to state:

(a) the amount of share capital contributed by the Government to the Agricultural and General Aviation Co-operative Society, Hyderabad;

(b) the number of aircrafts purchased by this Society, the purpose for which the aircrafts are used;

(c) whether the society has sent a proposal for purchase of Passenger planes for traffic on feeder routes; and

(d) if so, the details of this proposal?

పార్లమెంటరీ సెక్రటరీ (శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి) :-(ఎ) రూ. 3,08,050.

(బి) మూడు విమానాలు. ఈ విమానాలు వ్యవసాయ పంటలపై మందులు జల్లడానికి, సర్వే పనులకు, చార్టరు పనులకు, సరదా విహారాలకు ఉపయోగించబడుతున్నాయి.

(సి) అవునండీ.

(డి) విమానాల విడి భాగాలు, ఇతర ఉపకారణాలతో సహా రూ. 50 లక్షల మొత్తం ఖరీదుతో 9 మంది ప్రయాణీకులను తీసుకొని వెళ్ళే, జంట ఇంజన్లు వుండే మూడు విమానాలను మొదట్లో కొనడానికి జిల్లా ప్రధాన కార్యస్థానాల్ని, ఇతర యాత్రా ప్రదేశాలను, పర్యటనా కేంద్రాల్ని కలిపే వివిధ

*An asterisk before the name indicates conflrmtion by the Member.

ఫీడరు రూట్లలో ఈ విమానాలను నడపడానికి ప్రతిపాదించబడింది. వెంటనే కావలసిన పెట్టుబడి రూ. 25.00 లక్షలుగా అంచనా వేయబడింది. ఈ సంఘం 50% అప్పు రూపంలోను. 50% సబ్సిడి రూపంలోను ఈ మొత్తం అంతటిని ప్రభుత్వం నుంచి కోరింది.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి (కల్వకుర్తి) :—ఈ సంఘం ఎన్ని వేల ఎకరాల భూమి పైన స్ప్రే చేసింది? రెండవది, ఫీడరు రూట్సుపైన పాసింజర్సు కొరకు ఎర్ క్రాఫ్ట్స్‌ను నడుపుతామనే ప్రపోజలును ఏమి చేశారు? అది ఏ స్టేజిలో ఉంది?

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—అధ్యక్షా, ఈ సంఘం 72 లో రిజిష్టరు కాబడింది. ఈ ఏరియల్ స్ప్రే మ్యాంగో గార్డెన్సు, చిల్లీస్, కాటన్, ధాన్యము, కాజుగార్డెన్సు పైన చేయడం జరిగింది. సుమారు నాలుగయిదు వేల ఎకరాలు వుంటుంది. ఇంకా డిటేల్సు నావద్ద వున్నవి. ఏరియల్ స్ప్రే ఆన్ మ్యాంగో గార్డెన్స ద్వారా రు. 21,524 వారు సంపాదించారు. చిల్లీస్, కాటన్, ధాన్యముద్వారా 2 18,560 రూపాయలు వారికి వచ్చాయి. కాజు గార్డెన్సుద్వారా రు. 7,112 చార్టరు సర్వీసెస్ ద్వారా రు. 26,500, జాయ్ రైడ్స్‌ద్వారా రు. 38,520. జిల్లా ఫీడరు రూట్సు చేయడానికి కార్యక్రమము యిచ్చారు. మూడు ప్లేన్స్ కావాలన్నారు. ముందు 90 లక్షల రూపాయలకొరకు కార్యక్రమం పెట్టారు. తరువాత 50 లక్షల రూపాయలు వారు లోను కావాలన్నారు. దానిని సెంట్రల్ గవర్నమెంటుకు పంపించడం జరిగింది. ఫీడరు రూట్సుకొరకు ఆల్ ఇండియా లెవెలులో ప్రభుత్వం డిసైడ్ చేసేవరకు ప్రొసీడు కావద్దని వుంది. సెంటరుకు పంపించారు. సెంటరునుండి యింకా ఎప్రూవల్ రాలేదు.

శ్రీ పి. వెంకట్రావు (నూజివీడు) :—అధ్యక్షా, ఇది ప్రైవేటు ఆర్గనైజేషనా? ప్రభుత్వ-ప్రైవేటు ఆర్గనైజేషనా? అథారిటీ ఎవరు? ఎకానమిక్ పొజిషను ఏమిటి? ఆ విమానాలద్వారా టోటల్ పదివేలకు మించలేదు. ఆ విమానాలు చేస్తున్న పని ఏమిటి? రైతాంగం కొరకు ఉపయోగించి ప్రభుత్వం తరఫున సబ్సిడీ యిచ్చి రైతులను ఆదుకునే కార్యక్రమం ఏమైనా వుందా? ఏ స్కీములో రైతులను యిన్‌వాల్వ్ చేస్తున్నారు?

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—ఇది కో-ఆపరేటివ్ సొసయిటీగా రిజిష్టరు చేయబడిందని క్వశ్చన్‌లోనే వుంది. అగ్రికల్చరల్ అండ్ జనరల్ ఏవియేషను కో-ఆపరేటివ్ సొసైటీగా 72 లో రిజిష్టరు కాబడింది. ప్రభుత్వం నుండి దానికి యింతవరకు 3 లక్షల రూపాయలు షేరు కేపిటల్‌గా యివ్వడం జరిగింది. దాన్లో వుండే సభ్యులు పైలెట్స్, టెక్నీషియన్సు, యం.ఎస్‌సి. బోటనీ చదువుకున్నవారు, అనెంప్లాయడ్ పీపుల్సు వున్నారు. పదిమంది చేరి ఆ సంఘం పెట్టుకున్నారు. ఆ సంఘానికి ప్రభుత్వం 3 లక్షలు షేరు కేపిటల్‌గా యిచ్చింది. ఈ విమానాలను పెస్ట్ కంట్రోలు చేయడానికి ప్రైవేటువారికి జాయ్‌రైడ్స్‌కు ఉపయోగించడం జరుగుతుంది. పెస్ట్ కంట్రోలుకొరకు వాడితే రెంటు రూపంలో డబ్బు వస్తుంది.

శ్రీ వి. సన్యాసినాయుడు (ఎలమంచిలి) :— ఈ విమానాలను కొన్ని జిల్లాలకే యిచ్చారు. మిగతా జిల్లాల అవసరానికి యిస్తారా? అట్లా యివ్వడం కొరకు ప్రపోజలు ఎవరు పంపించాలి? ఇంతవరకు పదివేల ఎకరాలకు చేశారన్నారు. ఎంత పరిమాణం వుంటే ఆ జిల్లాలో చేస్తారు.

శ్రీ ఎస్. అమరనాథరెడ్డి :— అయిను వేల ఎకరాలు అన్నాను. ఒక ఐటం. మొత్తము 77-78 వరకు this Society has taken up aerial spraying of 22,986 acres.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :— వాటిని ఎవరికైనా అద్దెకు యిస్తున్నారా ?

శ్రీ ఎస్. అమరనాథరెడ్డి :— సినిమావారికి అద్దెకు యివ్వబడింది. సినిమా యాక్టర్సుకు అద్దెకు యిచ్చారు. ప్రైవేటు వారికి అద్దెకు యిచ్చేదానికి అభ్యంతరం లేదు. వారి బైలాస్‌లో వుంది.

శ్రీ పూల సుబ్బయ్య (మార్కాపురం) :— క్రిమిసంహారక మందులు చల్లేదానికి ఎక్కువ చార్జీ చేస్తున్నారు. నోలాస్ నో గేన్ బేసిస్ మీద రైతాంగానికి ఎంత ఖర్చు అయితే అంతవరకే పరిమితం చేసి వసూలు చేస్తారా? సొసైటీ ద్వారా నడిపితే సబ్సిడి యిచ్చి మందు చల్లించి తక్కువ వసూలు చేసే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ ఎస్. అమరనాథ రెడ్డి :— ఇది ఎవియేషన్ కో ఆపరేటివ్ సొసైటీకి సంబంధించిన విషయం. ఛార్జెస్ ఎవరు చేసేది అంటే అగ్రికల్చర్ డిపార్టుమెంటు వారు ఒక రేటు ఫిక్స్ అవ్ చేస్తారు. వారు టెండర్లు కాల్ ఫర్ చేస్తారు. అందులో ఈ సొసైటీయే కాకుండా మిగిలినవారు కూడా పోటీ చేయవచ్చు. మన రాష్ట్రంలో ఈ ఒక్క సొసైటీయే ఉంది. సబ్సిడీ విషయం అగ్రికల్చర్ డిపార్టుమెంటు, గవర్నమెంటు చూడాలి. 8-40 a. m.

శ్రీ పి. వెంకట్రావు :— సినిమావాళ్ళకు, ఇంకొకరికి ఉపయోగపడుతుందని అంటున్నారు. ఈ రాష్ట్రంలో అగ్రికల్చరల్ పెస్టిసైడ్సును కంట్రోలు చేయడానికి దీనిని ఏ విధంగా ఉపయోగిస్తున్నారు? మనకు దాదాపుగా 50 లక్షల ఎకరాలు వరి ఉంది. ఇంకా మిగిలిన పంటలు ఉన్నాయి. వీటికి అగ్రికల్చర్ డిపార్టుమెంటు వారు ముందుకు వచ్చి ఎకరానికి 10, 15 రూపాయలు లేక వారు పెట్టినరేటులో సగం అనో-ఒక ప్లాను ప్రకారం సబ్సిడి ఇస్తే మిగిలినది రైతులు ఇచ్చి చల్లించుకొనడానికి వీలు అవుతుంది. అటువంటి స్కీము లేకుండా విమానాలు పెట్టి సినిమాలకు ఉపయోగించాము అంటే ఫలితం ఏమిటి ?

శ్రీ ఎస్. అమరనాథరెడ్డి :— ఆ విమానాలు పెట్టి సొసైటీ రిజిష్టరు చేశారు. దాని ఉద్దేశం స్ప్రేయింగ్ ఆఫ్ పెస్టిసైడ్సు. అనెంప్లాయిడు పైలెట్సుకు, అనెంప్లాయిడు ఎక్స్ సర్వీసుమెన్‌కు ఎంప్లాయిమెంటు కలుగజేయడం కోసం సెల్ఫు ఎంప్లాయిమెంటు స్కీము క్రింద ఇది చేయడం జరిగింది. దీని ముఖ్య ఉద్దేశ్యం ఆంధ్ర ప్రదేశ్ రైతాంగానికి ఉపయోగపడాలని, ఆ ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి (నరసాపూర్) :— ఆ రేట్ల వివరాలు ఏమిటి ఏ ఏ జిల్లాలలో వీటిని ఉపయోగించారు ?

శ్రీ ఎస్. అమరనాథ రెడ్డి :- అధ్యక్షా, ఆ రేట్ల వివరాలు మైలేజి ప్రకార ఉన్నాయి. స్ప్రే యింగుకు అయితే ఒక రేటు, జాయ్ రైడ్సుకు అయితే ఒక రేటు డిస్ట్రిక్ట్సుకు పోతే ఒక రేటు రకరకాలుగా రేట్లు ఉన్నాయి, 22,986 ఎకరాల ఇంతకుముందు స్ప్రేయింగ్ చేయడం జరిగింది. చిల్లీస్, కాటన్, వరి పంటలకు తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, గుంటూరు, కృష్ణా జిల్లాలలో ఇంతవరకు ఎక్కువ కార్యక్రమం చేయడం జరిగింది.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :— ఈ విమానయాన సంఘానికి వచ్చిన లాభం ఎంత ?

శ్రీ ఎస్. అమరనాథరెడ్డి :- ఇంతవరకు జాయ్ రైడ్సుకు మొదలైన వాటికి చేయడంవల్ల రు. 8,07,877-4 పైసలు ఇంతవరకు సంపాదించడం జరిగింది. 1975-76 వరకు ఆడిట్ చేయడం జరిగింది. ఆ ఆడిట్ రిపోర్టు ప్రకారం రూ. 54,649-15 పైసలు నష్టం వచ్చింది.

Sri S. Jaipal Reddy :—It is a Technicians' Co-operative Society to which the State Government has contributed. Therefore, is the Government ready to give preferential treatment in the matter of aerial spraying to this Society ?

Secondly, the P.A.C. in ite report of 1977-78, recommended adoption of the proposal for the purchase of a passenger aircraft for feeder routes, for the use of public. If this proposal is approved. most of the District Centres would be covered by these planes. There fore, will the Government actively consider the proposal sitting along with the Central Government and approve it?

శ్రీ ఎస్. అమరనాథరెడ్డి :— అధ్యక్షా, ఇది కోఆపరేటివ్ సొసైటీగా రిజిస్టరు కాబడింది కాబట్టి. ఇంతకుముందు ఏరియల్ సర్వే విషయంలో ఈ సొసైటీకి మన రాష్ట్ర ప్రభుత్వం కాంట్రిబ్యూట్ చేసింది కాబట్టి, ఈసొసైటీకి మన షేర్ కాపిటల్ ఇవ్వడం జరిగింది కాబట్టి ఇది అనెంప్లాయిడు పర్సన్సు పెట్టింది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం దీనికి ప్రిఫరెన్సు ఇవ్వడం జరిగింది— స్ప్రేయింగులో. ఈ ఫీడరు రోడ్సులో ఒక కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కార్యక్రమము ప్రకారం 18 ఎయిర్ పోర్ట్సు ఫిక్స్ అప్ చేయడం జరిగింది. 15 ఎయిర్ పోర్ట్సును వాళ్ళ కార్యక్రమాలకు పెట్టడం జరిగింది. అవి ఆదిలాబాద్, కడప, దోనకొండ, ఏలూరు, హైదరాబాద్, నాగార్జునసాగర్, రాజమండ్రి విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, వరంగల్. వారు కార్యక్రమం ఏర్పాటు చేసినప్పుడు ఇవి సిద్ధంగా ఉన్నాయి అప్పటికప్పుడు ఉపయోగించుకోవచ్చు అని చెప్పారు. ఇంకా 5 ఉన్నాయి. అవి బొబ్బిలి, తాడేపల్లిగూడెం, విజయనగరం, నల్గొండ, ఖమ్మం. ఇవి చిన్న రిపేయిర్సుతో, కొంత మొత్తాన్ని మన ప్రభుత్వం కాని ఈ సొసైటీ కాని పెట్టి చేస్తే ఈ విమానాలు దిగడానికి ఉపయోగపడతాయని

చెప్పారు. వారు రోడ్సు ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో 15 సెంటర్సుకు ఈ మెయిన్ ఫీడర్ రోడ్సు రన్ చేయడానికి ఒక కార్యక్రమం ఏర్పాటు చేసి ఒక స్కీము తయారుచేసి దానికి 90 లక్షల రూపాయలు రాష్ట్రప్రభుత్వాన్ని ఇమ్మని అడిగారు, తరువాత ఇంకొక ప్రపోజలు తయారుచేసి దానికి 50 లక్షల రూపాయలు ఇమ్మని ముఖ్యమంత్రిగారికి ఇచ్చారు. దీనిలో 50 శాతం సబ్సిడీ అడిగారు. దానిని మనం సెంట్రల్ గవర్నమెంటుకు పంపించడం జరిగింది.

## Leasing of Local Minor Irrigation Tanks To Fishermen Coop. Societies

47—

*5-(B) Q.-Sri Malladi Swamy:—Will the Minister for Panchayati Raj be pleased to state;

the action taken by the Government on G.O.Ms.No.836. Panchayati Raj (Somithi-I) Department dated 24-8-77 regarding grant of leases of Local Minor Irrigation tanks and Panchayati tanks to fishermen primary co-operative societies?

(పార్లమెంటరి సెక్రటరి) (శ్రీ) నీలం ఛార్లెస్ :—ది. 24-8-77వ తేదీగల పంచాయతీరాజ్ సమితి, శాఖ, ఎమ్. ఎస్. నెం. 836 జి ఒలో జారి చేయబడిన ముసాయిదా నియమావళిని 10-4-1978వ తేదీగల పంచాయతీ రాజ్ సమితి- ఎమ్. ఎస్. నెం. 343 జీ. ఒగా రూఢి చేయడం ఆ తరువాత 11-5-1978వ తేదీ గల ఆంధ్రప్రదేశ్ గెజిట్‌లో ప్రచురించడం జరిగింది.

(శ్రీ) సి హెచ్. విఠల్ రెడ్డి:— ఆ జి.ఒలోని వివరాలు ఏమిటి? ఆ జి.ఓలోని ప్రధాన ఉద్దేశ్యం ఏమిటి ?

శ్రీ నీలం ఛార్లెస్:—పైన తెలియజేసిననియమావళిని అనుసరించి గ్రామపంచాయతీ చేపలు పట్టే హక్కును బహిరంగ వేలం వేయకుండా కేవలం జెస్తల సహకార సంఘాలకు మాత్రమే కౌలును ఇవ్వవలసి ఉంది. గ్రామ పంచాయతీలు చాకిరేవులు ఉద్దేశించే చెరువులలో చేపలు పట్టే హక్కు బహిరంగ వేలం వేయకుండా స్థానిక రజక సేవా సంఘాలకు మాత్రమే కౌలుకు ఇవ్వవలసి ఉంది గ్రామ పంచాయతీలు మెడ్యూల్యు ప్రాంతంలో ఉన్నటువంటి చెరువులో చేపలు పట్టే హక్కు మెడ్యూల్యు తెగల వారు సభ్యులుగా ఉన్నటువంటి మత్స్య పరిశ్రమ సహకార సంఘాలకు కౌలుకు ఇవ్వవలసి ఉంది. అంతేగాకుండా మెడ్యూల్డు తెగలవారు సభ్యులుగా ఉన్నటువంటి సహకార సంఘం ఏది లేనప్పుడు మెడ్యూల్డు తెగలవారికి మాత్రమే బహిరంగ వేలంలో చేపలు పట్టే హక్కు ఇవ్వవలసి ఉంది అవి లేని ప్రాంతాలలో బహిరంగ వేలం వేయడానికి హక్కు ఉంది.

(శ్రీ) సి హెచ్. విఠల్ రెడ్డి:— ఈ జీ. ఒ ఉన్నప్పటికీ పంచాయతీలు మత్స్య పారిశ్రామిక సంఘాలకు ఇవ్వడం లేదు. దానిని గురించి ఏమి చెబుతారు ?

శ్రీ నీలం ఛార్లెస్:— అటువంటి సంఘటనలు ఎక్కడైనా జరిగి ఉంటే అవి ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తే తప్పకుండా చర్య తీసుకుంటాము.

శ్రీ సిహెచ్. పరశురామనాయుడు (పార్వతీపురం) :— అధ్యక్షా, పంచాయతీ క్రింద ఉన్న చెరువులు రెండు రకాలు, 1. మైనర్ ఇరిగేషన్ టాంక్సు, 2. పంచాయతీ టాంక్సు-అంటే ఫ్రెష్ వాటర్ టాంక్సు. అవి పంచాయతీలో వెస్ట్ అయి ఉన్నాయి. మైనర్ ఇరిగేషన్ టాంక్స్ రెవిన్యూ డిపార్టుమెంటులో ఇంకా ఉన్నాయి. మైనర్ ఇరిగేషన్ టాంక్సుకు సంబంధించి డైరక్టుగా ఫిషర్ మెన్ కో ఆపరేటివ్ సొసైటీసుకు ఇస్తున్నారు కాని మంచినీటి చెరువులలో రేటు ఫిక్సుచేసి వేలం పెట్టకుండా ఫిషర్ మెన్ కో ఆపరేటివ్ సొసైటీలకు డైరక్టుగా ఇచ్చేట్లు చూస్తారా?

వేలాలని పెట్టి ఎక్కువ రేటుకు పాడించడానికి ఒకరిని పెట్టి ఈ ఫిషర్ మెన్‌కు అందకుండా చేసి రైతులు కొనుక్కొని అప్పుడు ఫిషర్ మెన్‌కు ప్రయివేట్ సేల్ చేస్తున్నారు: కాబట్టి డైరక్టుగా ఒక ఫిక్సైడు రేటుకు ఫిషర్ మెన్ కోఆపరేటివ్ సొసైటీస్‌కు ఈ రెండు రకాల చెరువులు కూడా ఇవ్వడానికి ఏర్పాటు చేస్తారా ?

శ్రీ ఎన్. ఛార్లెస్:— ఈ విషయాలు ఇప్పటివరకు ప్రభుత్వ దృష్టికి రాలేదు. ఇప్పుడు మనవి చేస్తున్నారు కాబట్టి ఇకముందుపరిశీలించడం జరుగుతుంది.

## Increase of Powers And Funds To Panchayat Raj Bodies

8.50. a- m. 48—

*126 Q. Sri Bhattam Srirama Murthy(Paravada):—Will the Minister for Panchayati Raj be pleased to state:

(a) whether the Government contemplate to give more powers and funds to the panchayats and panchayati Raj bodies; and

(b) if so, the details thereof?

శ్రీ ఎన్. చార్లెస్:—అధ్యక్షా, ఇవి ఇంకా ప్రభుత్వ పరిశీలనలో ఉన్నవి.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—పత్రికలలో తరచుగా ప్రకటనలు వస్తున్నాయి. ఈ పంచాయతీరాజ్ బాడీస్‌కు అదనంగా అధికారాలు ఇవ్వడం, అదనంగా నిధులు ఇవ్వడం చేస్తామన్న మాట ప్రభుత్వం చెబుతున్నారు. అందులో ల్యాండు రెవెన్యూ ప్రత్యేకంగా వారికి కేటాయిస్తామన్న మాటకూడా పత్రికలలో వచ్చింది. కొన్ని కొన్ని సూచనలు పత్రికలలో వచ్చిన తరువాత కూడా శాసనసభలో ప్రశ్న వేసినప్పుడు దానికి సరైన సమాధానం లేకుండా ఆలోచన చేస్తున్నాము అని చెబితే బాగుండదు. శాసనసభను కూడా విశ్వాసంలోకి తీసుకొని అటువంటి ప్రతిపాదనలు స్థూలంగా తెలియజేస్తారా?

శ్రీ ఎన్. చార్లెస్:—వచ్చే బిల్లులో అవన్నీ ప్రవేశపెట్టడానికి ఆలోచిస్తాం.

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి:—మీరు ఆలోచిస్తారు నిజమే. ఆలోచన చేయలేదనే చెప్పడం లేదు. మీ ఆలోచన రూపం మేము కూడా తెలుసుకోవలసిన అవసరం ఉంది. పత్రికలలో ప్రకటనలు చేస్తున్నప్పుడు బయట ఈ విషయాలు తెలియజేస్తున్నప్పుడు శాసనసభలో తెలియజేయడానికి మంత్రిగారికి ఉన్న అభ్యంతరం ఏమిటి? శాసనసభలో ఎందుకు తెలియజేయకూడదు? ఏ అంశాల మీద ఆలోచిస్తున్నారు. ఏ ప్రతిపాదనలు ఉన్నాయి వాటిని స్థూలంగా అయినా తెలియజేస్తారా?

శ్రీ ఎస్. చార్లెస్:—ఇకమీదట తమ సలహా మేరకు తెలియజేస్తాము.

మిస్టర్ స్పీకర్:—ఆలోచనలో ఏ ప్రతిపాదనలు ఉన్నాయి. వాటిని స్థూలంగా అయినా తెలియజేస్తారా, అవి పత్రికలలో వస్తున్నాయి. నిజమా అని అడుగుతున్నారు.

శ్రీ ఎస్. చార్లెస్ :—గౌరవసభ్యులు అడిగిన సమాచారమునకు ఇప్పుడు తెలియజేయమంటే తెలియజేస్తాను. ఏ ఏ అధికారాలు ఉన్నాయి తెలియజేయమంటే తెలియజేస్తాను. ఇప్పుడు ఈ వరించిన జి. ఓ. ప్రకారము పంచాయితీలకు ఇవ్వబడిన అధికారాలు ఇవి:—1. ప్రాథమిక విద్య దశకు ముందు చదువులు, కుటీర పరిశ్రమల ఏర్పాటు వాటి అభివృద్ధి.....................

Mr. Speaker;—We are not passing any Bill. The proposals are under contemplation with the Government.

శ్రీ ఎస్. చార్లెస్:—ఈ విషయాలు సుమారు 10 దాకా ఉన్నాయి. వాటిని టేబిల్ మీద పెడతాను.

మిస్టర్ స్పీకర్ :—మీరు రేపు అదనంగా యిచ్చే అధికారాలు ఏమిటో చెప్పమంటున్నారు.

శ్రీ ఎస్. చార్లెస్ :— ఇవి చాలా ఉన్నాయి. టేబిల్ మీద పెడతాను.

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి :— కొన్ని అయినా మచ్చుకు మాకు తెలపమనండి. అధికారాలు ఒకటి, విధులు ఒకటి మాకు తెలుసుకోవలసి ఉంటుంది. ఏమన్నా సూచనలు చేస్తాము.

Mr. Speaker:—That will not help us. Suppose, he gives one or two proposals, then you will ask for the remaining. అవన్నీ తీసుకు వచ్చి టేబిల్ మీద పెడతాము అంటున్నారు. అవి చూసిన తరువాత సూచనలు చేయవచ్చు కదా?

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి :— పత్రికలలో వస్తున్నాయి. మాకు కొంచెం తెలియనివ్వండి: అవి టేబిల్ మీద రేపటెల్లుండిలోగా పెడతారా ?

శ్రీ ఎస్. చార్లెస్ :— వచ్చే సమావేశంలో పెడతాము.

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి :-అందుకే కొన్నిఅయినా ఇప్పుడు చెప్పమనండి,

Mr. Speaker:—Before the consideration of the proposals by the House, they say they will put the proposals before the House. Whatever

changes they want to bring, they will place on the table of the House. అందువల్ల సమగ్రంగా వాళ్ళు చేయదలుచుకున్న మార్పులు టేబిల్ మీద పెడతాము అంటున్నారు.

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి :— సమాచారం తెలుసుకోడానికి మీరు సహాయం చేయాలి. వాసుకు తెలియకుండా పత్రికలలో వస్తున్నది. మేము అడిగితే వచ్చే సమావేశంలో పెడతాము అంటారు.

మిస్టర్ స్పీకర్ :— పత్రికలలో చాలా విషయాలు వస్తాయి. However they will place them on the Table of the House.

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి :— అవును. ఈ సెషన్‌లో పెట్టమనండి.

Let him place them on the Table of the House during this Session.

శ్రీ ఎస్. చార్లెస్ :— ఒకటి, రెండు విషయాలు కాకుండా సంపూర్ణంగా, సమగ్రమైన విషయాలు అన్నీ సభవారికి తెలియచేయాలనే ఉద్దేశ్యంతోనే అలా అన్నాను. తమరు తెలియజేయమంటే సుమారు 10, 15 నిమిషాలు పడుతుంది. ఆ వ్యవధి ఇస్తే తెలియజేయడానికి సిద్ధంగా ఉన్నాను.

మిస్టర్ స్పీకర్ :— ఈ సభ పూర్తి అయ్యేలోగా అవన్నీ టేబిల్ మీద పెట్టండి.

శ్రీ ఎస్. చార్లెస్ :— సభ పూర్తి అయ్యేలోగా అవన్నీ కూడా టేబిల్ మీద పెట్టడం సాధ్యం కాదండి.

(Several Opposition Members rose)

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎస్. చార్లెస్ :— ప్రయత్నం చేస్తామండి.

(Several Opposition Members rose)

(ఇంటరప్షన్స్)

Mr, Speaker :— There must be some discipline in the House, I request the Members to maintain discipline and dignity of the House. It is not good if all the Members simultaneously rise and speak. Sri Sreerama Murthy asked one question and the Minister is replying. If the Members want to seek any clarification they can ask one by one after seeking my permission. Simply rasing from the seats and simultaneously speaking is not good. Let there be discipline and dignity of the House.

మీరు ఒక ప్రశ్న వేశారు. ఆయన నుంచి సరైన సమాధానం తెప్పించ మంటున్నారు. నేను వారిని సరైన సమాధానం ఇవ్వమని అడుగుతున్నాను. ఇలా నాకు అందరూ అడ్డంవచ్చి మాట్లాడటం సబబుగా ఉందంటారా ?

(ఇంటరప్షన్స్)

నేను అడుగుతున్నాను ఫైనల్‌గా ఎప్పుడు పెడతారని. డిసిప్లిన్ అందరూ పాటించాలి కదా. సరైన సమాధానం చెప్పకపోతే సరైన సమాధానం చెప్పలేదని

మీరు అడగవలసిందే. కానీ అందరూ లేచి ఒకేసారి మాట్లాడటం న్యాయం కాదు. నేను మాట్లాడుతున్నప్పుడు అందరూ మాట్లాడటం సాంప్రదాయం కాదు. ఇది సభా మర్యాద కాదు. సభ మర్యాద కూడా గమనించాలి.

(ఇంటరప్షన్సు)

మీరు ఈ సభ పూర్తి అయ్యే లోపల. 30వ తేదీ లోపల ఆ విషయాలు సభ ముందు ఉంచుతారా ?

శ్రీ ఎన్. చార్లెస్ :— మీ ఆదేశం ప్రకారం సెషన్ అయ్యే లోగా సభ వారికి తెలియజేస్తాను.

శ్రీ ఛాట్టం శ్రీరామమూర్తి :— నేను ఒక ప్రశ్న వేశాను. మంత్రిగారి దగ్గిర సమాధానం ఉంది పెద్ద సమాధానం అయితే కాగితం మీద పెట్టాలి. టేబిల్ మీద పెట్టాలని కూడా ఉంది. అటువంటప్పుడు ఈ టేబిల్ మీద పెట్టకుండా ఈ సెషన్‌లో పెట్టలేమని, ఇంక ఎప్పుడో పెడతామని, మీరు ఆదేశిస్తే పెడతామని ఈ రకంగా సభ తాలూకు కాలాన్ని వ్యర్థం చేయడం మంత్రిగారికి తగునా ? మీరు పులప్ చేయవలసింది శాసన సభ్యులను కాదు మంత్రివర్యులను అవునా కాదా ? దయచేసి ఆలోచన చేయమని కోరుతున్నాను.

నేను ప్రశ్న వేశాను. మంత్రిగారి దగ్గర పెద్ద అనర్సు ఉంది. పెద్ద అనర్సు ఉన్నప్పుడు టేబిల్ మీద పెట్టాలి. దానికి బదులు చదివితే 15 నిమిషాలు పడుతుందని, ఆతరువాత పెడతాము అని అవసవరంగా చర్చకు సావకాశం ఇచ్చి సభ్యుల టైము అంతా వేస్టు చేసినప్పుడు మీరు డైరక్షన్సు ఇచ్చేటప్పుడు అటు ప్రశ్నకు చూసి ఆదేశాలు వారికి కూడా ఇస్తే మేము కోఆపరేట్ చేయడానికి సిద్ధముగా ఉన్నాము. 9-00 a. m.

Mr. Speaker :—I have to pull up any Member whenever he goes out of order, whether he may be a Member or Minister.

But, here, I cannot compel a Minister to give a particular answer.

శ్రీ ఛాట్టం శ్రీరామమూర్తి:— అవసరం ఉంది. ప్రశ్న వేసినప్పుడు దానికి సమాధానము పెద్దదయి టయిము పడుతుంది అన్నప్పుడు ఆన్సరు టేబిల్ మీద పెట్టాలని మీరు ఇదివరకు ఇచ్చిన రూలింగులు ఉన్నాయి పెద్ద ఆన్సరు ఉన్నప్పుడు టేబిల్ మీద పెట్టాలని మీరు డైరెక్షన్సు ఇవ్వవచ్చు కదా.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—పంచాయతీలకు అదనపు అధికారాలు, అదనపు నిధులు సంక్రమింప చేసే వివరాలు తయారుగా ఉన్నాయా, ఉంటే టేబిల్ మీద పెడతారా?

శ్రీ యన్. ఛార్లెస్ :—ఏ అధికారాలు అయితే సిద్ధముగా ఉన్నాయో అవి అన్నీ టేబిల్ మీద పెడతాము.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— రేపు పెట్టించండి.

శ్రీ యం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) :— మొట్టమొదటి ప్రశ్న పంచాయతీలకు, పంచాయతీ సంస్థలకు హెచ్చు అధికారాలు నిధులు ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నదా అంటే సమాధానము ఇంకా ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని తరువాత చూస్తాము. అన్నారు. మరల రెండవసారి ప్రశ్న వేసినప్పుడు అది చాలా పెద్దదిగా ఉన్నది చదవడానికి 15 నిమిషాలు పడుతుంది అన్నారు మరల మూడోసారి అడిగినప్పుడు ఇప్పుడు మా దగ్గర సిద్ధముగా లేదండి తరువాత పెడతాము అన్నారు. ఇది ప్రివిలేజ్ క్రింద రాదా ?

Mr. Speaker :—Answer given here is :—"The matter is still under consideration of the Government." వారు అవి చదవబోయేటప్పటికి అవి ఇదివరకు ఉన్న అధికారాలు, మాకు కావలసినవి క్రొత్తగా సంక్రమింపజేసే అధికారాలు అంటే వారు అవి టేబిల్ మీద పెడతాము అన్నారు. Let us end it there .

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—ఇది సీరియస్ మేటరు. తరువాత కూడా ఈ ప్రశ్న వస్తుంది. మీకు నేను గుర్తు చేస్తున్నాను. ఇప్పుడు అధికారాలు చాలా ఉన్నాయన్నారు. పంచాయతీరాజ్ మార్పుల గురించి అడగలేము ఎక్కువ అధికారాలు, నిధులు గురించి అడిగాము. అది 15 నిమిషాలు పట్టే విషయము అవునా కాదా అన్నది ఈ సారి ఇచ్చేటప్పుడు మీరు ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న (సోంపేట) :—దీనికి మీరు ఏమయినా సెలవు ఇవ్వాలి. ఆ విషయము, మా బాధలు మీరు గమనించాలి. మీకు వచ్చిన సమాధానం ఫ్లోరు మీద ఇచ్చిన సమాధానము వేరుగా ఉన్నది. ఇది స్పీకరుగారు గమనించారా లేదా అన్న సందేహము మాకు విడిచిపెడితే ఎట్లా? ఇప్పుడు గౌరవ సభ్యుడు చెప్పినదాంట్లో తప్పు ఏమయినా ఉంటే దిద్దండి.

మిస్టర్ స్పీకర్ :—తప్పు కాదండి.

శ్రీ గౌతు లచ్చన్న :—రైటు అయినప్పుడు మాకు ఇచ్చినది ఫ్లోర్‌లో చెప్పినది పరస్పర విరుద్ధం అవుతుంది కదా?

మిస్టరు స్పీకరు :—మొట్టమొదట వారు ఈ విషయం పరిశీలనలో ఉన్నదన్నారు. మొదట ఈ ప్రశ్న ఎలా ఉత్పన్నము అయిందంటే శ్రీరామమూర్తిగారు పేపర్లలో పంచాయతీలకు ఏవో అధికారాలు ఇస్తున్నట్లు ప్రపోజల్సు వస్తున్నాయి. అవి అన్ని మేము పేపర్లో చూడకముందే మాకు సమాచారాగా కొన్ని తెలుపుతారా అన్నారు.

శ్రీ గౌతు లచ్చన్న :—ఇప్పుడు ప్రశ్న స్పష్టముగా ఉన్నది కదా. "If so, the details thereof."

మిస్టర్ స్పీకరు :—మీరు అప్పుడు లేరు. చదివితే చాలా టైము పడుతుంది అని వారు అన్నప్పుడు పరవాలేదంటే వారు చదవడం ప్రారంభించి

నప్పుడు అవి పాత అధికారాలు, క్రొత్తగా మీరు ఇచ్చే వనరుల గురించి సంక్రమింపజేసే పవర్సు గురించి చెప్పమన్నారు. అంటే వారు టేబిల్ మీద పెట్టడానికి ప్రయత్నము చేస్తామన్నారు. అది ఈ సెషనులోనే పట్టాలని వీరు అడిగారు.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—15 నిమిషాలు పడుతుంది అన్నారు.

శ్రీ గౌతు లచ్చన్న :—మీరు ప్రశ్న పరిశీలిస్తే 'ఎ'కి ఎఫర్ మేటివ్‌గా సమాధానము ఉన్నప్పుడు 'ఇఫ్ సో డిటెయిల్స్ దేరాఫ్'అని ప్రశ్నలో ఉన్నప్పుడు సమాధానముతోటి ఆ డిటెయిల్సు తెచ్చి ఇవ్వాలి కదా.

మిస్టర్ స్పీకరు :—అది కాదండి, అసలు ప్రశ్నకు సమాధానము పరిశీలనలో ఉన్నదని చెప్పారు. అప్పుడు శ్రీరామమూర్తిగారు పరిశీలనలో ఉన్న సంగతి చెప్పమన్నారు.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—అది రెండవ ప్రశ్నలోనే ఉన్నదండి వారు అడగవలసిన పనిలేదు.

మిస్టర్ స్పీకరు :—అసలు కన్సిడరేషన్ లేదంటే ఈ ప్రశ్నే ఉత్పన్నం కాదు.

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి :—దయచేసి మీరు మా ప్రొటక్షనుకు రావాలి మేము ప్రశ్న వేసినప్పుడు అదనపు అధికారాలు, నిధులు ఇవ్వాలని ప్రభుత్వము ఆలోచిస్తున్న వివరాలు కూడా వారి దగ్గర ఉన్నాయి ఆ వివరాలు ఏమిటి అని అడిగాను.

మిస్టర్ స్పీకరు :—వారు చదవబోయిన వివరాలు ఇదివరకు ఉన్న అధికారాలు.

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి :—లేదండి. ఇప్పుడు కొత్తగా ఆలోచిస్తున్న అదనపు అధికారాలు, నిధులు విషయం వారి దగ్గర ఉంది.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—ఇదివరకు ఉన్న అధికారాలు అడగలేదు.

శ్రీ యం. ఓంకార్ :—ప్రక్కన ఉన్న మంత్రిగారయినా ఈ భాగోతము చూస్తూ ఊరుకుండేకన్న ఇంటర్‌వీన్ అయి ఈ రకంగా ఉందని చెప్పవచ్చుకదా

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి :—ఫర్‌దర్ కన్‌ఫ్యూజను వచ్చింది. ఇప్పుడు ఉన్న పవర్స్, ఫంక్షన్సు గురించి మేము అడగలేదు కదా ? మీరు అదనముగా ఇవ్వదలచుకున్న దానిని గురించి అడిగాము.

మిస్టర్ స్పీకరు :—మీరు అదనముగా ఇవ్వదలచుకున్న నిధులు, అధికారాల గురించి ప్రపోజల్సు ఉంటే చదవండి, లేకపోతే సమగ్రమైన నివేదిక ఈ సెషను లోపల టేబిల్ మీద పెట్టండి.

శ్రీ యస్. ఛార్లెస్ :—సమగ్రమైన నివేదిక టేబిల్ మీద పెడతాము.

Unemployed Engineering Graduates in A.P.

49—

*4(I) Q.—Sri Nallapareddi Sreenivasal Reddi :—Will the Minister for Technical Education be pleased to state:

(a) the number of unemployed engineering graduates and diploma holders in Andhra Pradesh ; and

(b) the steps being taken by the State Government to provide employment for them ?

Minister for Labour and Employment (Sri G. Venkataswamy):-

(a) The number on Live Register as on 31-5-1978 Engineering Graduates - 2606. Engineering Diploma-holders - 6600.

(b) Information relating to Irrigation and Power Departments is placed on the table of the House. Information relating to Roads and Buildings, Public Health and Panchayat Raj Departments is yet to be received and will be placed on the table of the House.

ANSWER TO CLAUSE-B OF IRRIGATION DEPARTMENT :

Graduates and Diploma holders in Mechanical Engineering belonging to SC/ST and Graduates in Civil Engineering are being appointed as and when their names are sponsored by the Director of Employment and Training. Diploma holders in Civil Engineering sponsored by the Employment Exchange were called for interview in February, 1978 and 441 candidates interviewed have been appointed as Supervisors. In order to meet the increased need of Civil Engineers during the next five years, it has been decided to introduce one year Diploma course for Mechanical Graduates to be trained in Civil Eng - neering subjects.

ANDHRA PRADESH STATE ELECTRICITY BOARD :

The Government of India has sponsored a stipendray scheme under a half-million job programme during 1973. Under the above scheme,261 trained Engineering Graduates were apointed as Junior Engineers and 44 Diploma holders were appointed as line-men.

During August,1977. the Regional Employment Exchange was addressed to furnish the list of Graduate Engineers in the Electrical, Mechanical and Telecommunications who are on the rolls of the

Employment Exchange. The candidates sponsored by the Employment Exchange were interviewed during May, 1978 and action is being taken to appoint suitable candidates as Junior Engineers (Electrical), Mechanical, and Telecommunications.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి (వెంకటగిరి) :— అధ్యక్షా, రెండు వేల చిల్లర ఇంజనీరింగు గ్రాడ్యుయేట్లు, ఆరు వేల చిల్లర డిప్లొమా హోల్డర్సు అనెంప్లాయిడ్‌గా ఉన్నారు. ఇది చిన్న విషయము కాదు. మొత్తము తొమ్మిది వేల చిల్లర మంది ఔతున్నారు వీరందరిని ఎప్పటిలోపల ఎబ్‌సార్బ్ చేస్తారు? వీరికి ఏమయినా సెల్ఫ్ ఎంప్లాయిమెంటు క్రింద ఇండస్ట్రీసు ప్రోగ్రాము పెట్టి ఆ విధంగా వీరికి భృతి చూపిస్తారా ? మరి ఏ పథకము చేస్తున్నారు ?

శ్రీ జి. వెంకటస్వామి :— ఈ మధ్యనే ప్రభుత్వము అనెంప్లాయిమెంటు స్కీము క్రింద గ్రాడ్యుయేట్సును, ప్రత్యేకంగా డిప్లొమో హోల్డర్సును, ఐ. టి. ఐ. పాసయిన వారిని మన రాష్ట్రములో ఉన్న పబ్లిక్ సెక్టరు, ప్రభుత్వ ఇండస్ట్రీస్‌లో పోస్టులు క్రియేట్ చేసి వారిని ఎబ్‌సార్బ్ చేసే ప్రయత్నము చేస్తోంది. ఇప్పటికి ఇరిగేషను డిపార్టుమెంటు, ఎలక్ట్రిసిటీ బోర్డు ఇంటర్వ్యూ చేశారు. అందులో 441 మంది డిప్లొమో హోల్డర్సుని ఇరిగేషను డిపార్టుమెంటు వారు తీసుకున్నారు. భవిష్యత్తులో ఇంకా ఎక్కువ మంది గ్రాడ్యుయేట్సుని, డిప్లొమో హోల్డర్సుని అబ్‌సార్బ్ చేయడానికి ఎక్సెపెక్టు చేస్తున్నాము. ముఖ్యమంత్రిగారు ఎనౌన్సు చేసినట్లు 15 ఆగస్టు నుంచి అనెంప్లాయిమెంటు స్కీం ఎనౌన్సు చేశారు. సాధ్యమైనంత వరకు డిప్లొమో హోల్డర్సుని, అప్రెంటీసులను, గ్రాడ్యుయేట్సుని అబ్‌సార్బ్ చేయడానికి ప్రభుత్వము ప్రయత్నము చేస్తున్నది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రకటించిన యీ నిరుద్యోగభృతి యీ 9 వేల చిల్లర మందికికూడా అన్వయిస్తుందా ? 9-10 a.m.
తరువాత-వారు యిచ్చిన జవాబులో-మెకానికల్ ఇంజనీరింగు గ్రాడ్యుయేట్స్‌కు వన్ యియర్ సివిల్ ఇంజనీరింగులో డిప్లొమా కోర్సు పెట్టి, వారిని సివిల్ ఇంజనీర్స్‌గా అబ్జార్బ్ చేస్తున్నారు అన్నారు. అయితే వారు సివిల్ డిప్లొమా హోల్డర్సు విషయం చెప్పలేదు, సివిల్, మెకానికల్ సబ్జెక్టు వున్న డిప్లొమా హోల్డర్స్ విషయంకూడా చెప్పాలి. ఎలక్ట్రిసిటిబోర్డులో నంబర్ ఆఫ్ ఏజెన్సీస్ వున్నాయి, ఎందుకు ఎబ్‌సార్బ్ చెయ్యలేదు ?

శ్రీ జి. వెంకటస్వామి :—అధ్యక్షా, ఈ క్వొశ్చన్ నాకు సంబంధించింది కాదు కాని, నాకు వున్న ఇన్‌ఫర్మేషన్‌బట్టి మెంబర్‌గారికి మనవిచేస్తున్నాను- ఎలక్ట్రిసిటిబోర్డు ఎంతోమంది ఇంజనీరింగు గ్రాడ్యుయేట్స్‌ను ఇంటర్వ్యూచేసినది. ఆర్డర్సు వెళ్ళబోతున్నాయని నాకు తెలుసు. నేను మెంబర్‌గారి యీ యిన్‌ఫర్మేషన్ యిస్తున్నాను. వారు ఇంటర్వ్యూ చేసి పెట్టుకున్నారు, ఆర్డర్సు ఇస్తారు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్, నాకు సంబంధించిన ప్రశ్నకాదు, అని మంత్రిగారు అన్నారు. ఆయనకు సంబం

ధించిన ప్రశ్న కాకపోతే ఆయన ఎందుకని సమాధానం చెబుతున్నారు ? ఆయన వద్ద పూర్తి సమాచారం లేకపోతే యీ క్వశ్చన్ పోస్టుపోన్ చేయండి.

Mr. Speaker :-I am postponing this question.

Sri S. Jaipal Reddy ;—Sir the Hon'ble Minister says it is not my question, the concerned Minister will answer.

Mr. Speaker :—All these questions will come to-morrow.

శ్రీ గౌతు లచ్చన్న :—మంత్రిగారు చెప్పిన సమాధానంలో చిన్న క్లారిఫికేషన్ కావాలి, మంత్రిగారికి సంబంధించిన మొదటిభాగములో మెకానికల్ ఇంజనీరింగు గ్రాడ్యుయేట్స్, సివిల్ ఇంజనీరింగు వారిని ఇంటర్వ్యూ చేసి 441 మంది అభ్యర్థులను సూపర్ వైజర్స్‌గా నియమించడం జరిగిందని టేబుల్ పైన పెట్టారు, ఈ 441 మందిలో పట్టభద్రులు ఎంతమంది ? డిప్లొమాహోల్డర్స్ ఎంతమంది ?

Mr. Speaker :-You will get the whole answer to-morrow because the Question is Postponed for tomorrow.

Sri S. Jaipal Reddy (Kalwakurthi) :-Sir, Point of Order. His very answer is wrong.

Mr. Speaker :—He will answer to-morrow. I do not allow any further questions.

Sri S. Jaipal Reddy :—The Minister has said that the information from Panchayati Raj Department and Public Health Department has not been received by him. This question was put some two years back . . .

Mr. Speaker :-I have postponed this question for to-morrow. Let him get ths information from Panchayati Raj and other concerned Departments. Then he will give a comprehensive reply.

శ్రీ గౌతులచ్చన్న:-అధ్యక్షా, మరొక విషయం మీ దృష్టికి తీసుకురావాలి మీరు—క్వశ్చన్ అవర్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డర్‌కు ప్లేస్ లేదని రూలింగు యిస్తున్నారా ?

మిస్టర్ స్పీకర్ :—అది సాంప్రదాయం.

శ్రీ గౌతులచ్చన్న:-ప్రశ్నకుసరియైన సమాధానం రానప్పుడు పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేసే హక్కు సభ్యులకు వుంటుందా, లేదా ? అసంబద్ధమైన సమాధానం గనుకవస్తే దానిపై పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేసే హక్కు సభ్యులకు వుంటుందా ? వుండదా ?

Mr. Speaker:—I will give a ruling to-morrow.

STARTING OF PART TIME ENGINEERING DEGREE COURSE IN THE REGIONAL ENGINEERING COLLEGE, WARANGAL

50—

*7-(G) Q.-Sarva-ri C. Jangareddi and M. Venkaiah Naidu :— Will the Minister for Technical Education be pleased to state :

(a) whether a G. O. has been issued to start a part time Engineering Degree course in the Regional Engineering College. Warangal from June, 1978.

(b) if so, whether a copy of the same will be placed on the Table of the House ;

(c) if not, when the G. O. will be issued ; and

(d) the number of seats for which budget has been alotted ?

The Minister for Technical Education (Sri T. Hayagrivachari);—

(a) Not yet Sir,

(b) Does not arise.

(c) Financial implications are being worked out. The G. O. will be issued after all these formalities are over.

(d) Does not arise.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—వరంగల్లులోని ప్రాంతీయ ఇంజినీరింగు కళాశాలలో పార్ట్ టైమ్ ఇంజనీరింగు పట్టభద్ర తరగతులను నిర్వహించుటకు ప్రభుత్వం నిర్ణయించిందా ? నిర్ణయిస్తే ఎప్పటి నుంచి అది అమలుజరుపుతారు ?

శ్రీ టి, హయగ్రీవాచారి :—నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఫైనాన్స్ డిపార్టుమెంటు క్లియరెన్స్ రావలసి వుంది. ఆ తరువాత జి. ఒ. యివ్వడం జరుగుతుంది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ఫైనాన్స్ డిపార్టుమెంట్ క్లియరెన్స్ వచ్చిన తరువాత జి.ఒ జారీ చేస్తారు—సరే. అసలు పార్ట్ టైమ్ కోర్సెస్ నిర్వహించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందా, లేదా ?

శ్రీ టి. హయగ్రీవాచారి :—నిర్ణయించాము. ఈ సంవత్సరం నుంచి అమల్లోకి వస్తుంది.

శ్రీ యం. జగన్నాధం (వర్ధన్నపేట):—ఇది కేవలం వరంగల్లు ప్రాంతీయ ఇంజనీరింగు కళాశాలకు సంబంధించి మాత్రమేనా ? ఎందుకు అడుగుతున్నానంటే—గతసారి భాట్టం శ్రీరామమూర్తిగారు శాసనసభా ముఖంగా ఒక విషయం ప్రకటించారు. ఆ ఇంజనీరింగ్ కళాశాలవారు పాఠ్యప్రణాళిక సిద్ధం చేశారు, కాని ఇటీవల తెలిసింది—అక్కడ వున్న ప్రిన్సిపాల్ యిక్కడ అవసరం లేదని చెప్పాడని, తరువాత, హైదరాబాదును మినహాయిస్తే తెలంగాణాలో వున్న యీ ఒకేఒక్క కళాశాలలో యీ కోర్సెస్ ప్రారంభించకపోవడానికిగల కారణాలేమిటి ? ఈ సంవత్సరం అని వారు అంటున్నారు; అంటే ఎప్పటినుంచి ?

శ్రీ టి. హయగ్రీవాచారి :—వరంగల్లు కళాశాలకు సంబంధించి - అక్కడి ప్రిన్సిపాల్ అభ్యంతరం పెట్టలేదు. దీనికి సంబంధించి నిర్ణయం తీసుకోబడింది. ఈ సంవత్సరం ఆగస్టు, సెప్టెంబరు లోపలనే తరగతులు ప్రారంభించబడతాయి. దానికిగాను సుమారు 1 కోటి రూపాయలకు పైగా అవసరం అవుతుంది. ఫైనాన్స్ డిపార్టుమెంటు నుంచి అనుమతి రాగానే అమలు చేస్తారు.

9-20 a. m. శ్రీ ఎమ్ వెంకయ్యనాయుడు :— హైదరాబాదులో పార్ట్ టైం కోర్సులను ఈ మధ్య ఆపివేసినట్లు మరల పునరుద్ధరించినట్లు చెబుతున్నారు. తిరిగి క్లాసులు నడుస్తున్నాయా ?

శ్రీ టి. హయగ్రీవాచారి :— ఉస్మానియా ఇంజనీరింగు కాలేజి విషయం కాదు. నాగార్జునసాగరు ఇంజనీరింగు కాలేజిలో లెక్చరర్లు సమ్మె చేయడంవల్ల ఆగిపోవడం జరిగింది. సంప్రదింపులు జరిపి ఎలవెన్సులు ఎక్కువ చేయడం జరిగింది. ఇప్పుడు తిరిగి క్లాసులు నడుస్తున్నాయి.

శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు :—ఎలవెన్సులు చాలడం లేదని నాగార్జున సాగరు ఇంజనీరింగు కాలేజి లెక్చరర్లు సమ్మె చేస్తున్నారుకదా ?

శ్రీ టి. హయగ్రీవాచారి :—ఇప్పుడు పరిష్కారమైనది. క్లాసులు నడుస్తున్నాయి.

VACANCIES IN PHARMACOLOGY DEPARTMENTS OF MEDICAL COLLEGES

51—

*785 Q.-Sri M. Venkaiah Naidu :-Will the Minister for Health and Medical be pleased to state :

(a) the number of vacancies in Pharmacology Departments of Medical Colleges in the State ; and

(b) whether the Government have taken any steps to fill the vacant posts ?

The Minister for Health(Sri A.Madan Mohan) :-(a) One post of Professor or Pharmacology in Kurnool Medical College is vacant.

(b) Yes, Sir.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:—రాష్ట్రంలోని వైద్య కళాశాలల్లోని ఔషధ నిర్మాణ శాస్త్ర శాఖలలో ఎన్ని ఖాళీలున్నాయని ప్రశ్నలో ఉంటే ఒక ఫార్మకాలజీ ప్రొఫెసరు పోస్టు కర్నూలులో ఖాళీ ఉందని అన్నారు. మొత్తం ఉన్న ఖాళీలు అంతేనా ?

శ్రీ ఎ. మదనమోహన్:—మిగతా చోట్ల అవసరాన్ని బట్టి ఉన్నాయి. కర్నూలులో మాత్రం రెండవ ప్రొఫెసరు కావాలన్నారు. అక్కడ ప్రిన్సిపాలు ఫార్మకాలజీలో ప్రొఫెసరే, ఆయన లీవ్ మీద వెళ్ళారు. We have asked proposals from the Director of Medical Services. 1t is under active consideration of the Government.

శ్రీ ఎమ్, వెంకయ్యనాయుడు:—మంత్రిగారి సమాధానం డొంక తిరుగుడుగా ఉంది, రాష్ట్రంలోని వైద్య కళాశాలలో ఫార్మకాలజీ డిపార్టుమెంటులో ఎన్ని వేకెన్సీలని అడిగితే—

మిస్టర్ స్పీకర్ :—ఒకటి అని చెప్పారు కదా.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు: —ఆమాట ఒప్పుకోమనండి.

శ్రీ ఏ. మదనమోహన్:— నా వద్దఉన్న సమాచారం బట్టి అంతే. గుంటూరు, తిరుపతి, వరంగల్లు, హైదరాబాదు గాంధీ మెడికల్ కాలేజిలలో ప్రొఫెసర్లు ఇదివరకే ఉన్నారు, కర్నూలుకు అదనంగా ఒకరిని వేయాలని కోరడంవల్ల ఆలోచించి వేయడం జరిగింది. అక్కడ ప్రిన్సిపాల్ ఫార్మకాలజీ ప్రొఫెసర్. ఆయన ఛార్జి తీసుకుని సెలవు మీద వెళ్ళారు. దానిని భర్తీ చేయడానికి డి.ఎమ్.ఎస్ నుంచి ప్రపోజల్సు అడిగారు. యాక్టివ్ కన్సిడరేషనులో ఉంది.

శ్రీ వి. శివరామకృష్ణరావు (బద్వేల్):—ఫార్మకాలజీ డిపార్టుమెంటులో ప్రొఫెసరే కాకుండా లెక్చరర్లు, డిమాన్‌స్ట్రేటర్లు, రీడర్లు ఉంటారు. వారందరు ఆ డిపార్టుమెంటు క్రిందనే వస్తారు. ఒక ప్రొఫెసర్ పోస్టు మాత్రం ఖాళీ అంటున్నారు. అది వాస్తవమంటారా?

Sri A. Madan Mohan:—Sir, the question relates to the number of vacancies in pharmacology Department of Medical Colleges but not about the lecturers.

Mr. Speaker:—Number of vacancies in pharmacology Department.

శ్రీ ఎ. మదనమోహన్:—నావద్ద సమాచారం లేదు. కావాలంటే తెప్పిస్తాను.

శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు:—మంత్రిగారు ప్రశ్న చదువుకుని వచ్చినట్లులేదు, జవాబు కాదు, రాష్ట్రంలోని అన్ని వైద్య కళాశాలల్లోని ఫార్మకాలజీ డిపార్టుమెంటులలోని అన్ని ఖాళీలు గురించి అడిగాను. అక్కడ ఉండే అటెండరు కూడా ఆ డిపార్టుమెంటు క్రిందకే వస్తాడు. ఆయన కర్నూలులో ఒక్క ప్రొఫెసరు పోస్టు ఖాళీ ఉందని అన్నారు. అది సరైనదేనా? రెండవది ఆ వేకెన్సీ భర్తీ చేయడానికి ఎంతకాలం పడుతుంది? మెడికల్ కాలేజిలో ఒక సారి కోర్సుపూర్తి ఐన తరువాత మరల నేర్చుకునే అవకాశం లేదు. ఆ కోర్సు చదువుకోకుండా వచ్చిన డాక్టర్లు ఎట్లా ఉంటారో మీకు తెలుసు. ఎంత తొందరలో ఆ వేకెన్సీని భర్తీ చేస్తారు?

శ్రీ ఎ. మదనమోహన్:—వీలైనంత తొందరలో చేస్తాం.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:—మదనమోహన్‌గారు యువకులు, మాలాంటి వారే. ఉత్సాహవంతులు. నాకు తెలుసు. ఐనప్పటికి డిపార్టుమెంటు వారి కంట్రోలులో ఉన్నట్లు లేదు. క్రితం సారి ఉదయగిరి మెడికల్ కేంద్రంలో లేడీ డాక్టరు లేదంటే నెలాఖరుకు వేస్తానని అన్నారు. వారు ప్రయత్నం చేసారు కాని ఈ రోజు వరకు అక్కడ లేడీ డాక్టరు లేదు.

Mr. Speaker:— A Lady Doctor was posted to Udayagiri.

Sri M. Venkaiah Naidu:—But she has not joined so far.

Mr. Speaker:—That is another thing. Perhaps she is availing joining time.

శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు:—యువకులైన మంత్రులకు చేస్తాం, చూస్తాం, ఆలోచిస్తాం అని చెప్పాలని ముఖ్య మంత్రిగారు ట్రైనింగ్ ఇచ్చినట్లు ఉంది.

మిస్టర్ స్పీకర్:—వారు విజ్ఞాపన చేసుకున్నారు. వేయడం జరిగింది. నాకు తెలుసు. ఉదయగిరిలో జాయిన్ కామని వారు చెప్పడం జరిగింది. జాయినింగ్ కు కొంత టైం ఉంటుంది కదా.

శ్రీ ఇ. అయ్యప్పరెడ్డి (పాణ్యం):—ఇదంతా ఫార్మాలిటీకి సంబంధించినదేనా?

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు (ఉయ్యూరు):—స్పష్టంగా ప్రశ్న ఉన్నప్పటికి సమాధానం సరిగా చెప్పకపోవడం వల్ల మరల మరల ప్రశ్నలు వెయవలసి వస్తున్నది. చివరకు టైం ఐపోయింది అంటున్నారు. మమ్మల్ని నిందిస్తున్నారు. ఇది చాలా అన్యాయం. ప్రశ్నలు సరిగా చదువుకుని సరిగా జవాబు చెబితే తొందరగా అవుతాయి.

శ్రీ గౌతు లచ్చన్న:— ప్రశ్నలకు టైం చాలా పడుతున్నది కనుక గంట కంటె ఎక్స్ట్రా టైం తమరు ఎలా చేస్తే సరిపోతుంది.

మిస్టర్ స్పీకర్:— అది బి. సి. లో ఆలోచించాలి. మంత్రిగారు సమగ్రమైన సమాచారం తెప్పించి ఇవ్వండి.

శ్రీ ఎ. మదన్ మోహన్:—. అట్లాగే.

## Unemployed Medical Graduates in Andhra Pradesh

52—

* 4-(B) Q.—Sri Nallapareddi Sreenivasul Reddi :—Will the Minister for Health and Medical be pleased to state :

(a) the number of unemployed Medical Graduates in Andhra Pradesh ; and

(b) the steps taken by the State Government to prov de employment for them?

Sri A. Madan Mohan :—(a) About 2,755 are on the register of Employment Exchange as on 28—2—1978.

(b) Government Service is only one among the many avenues open for employment for medical graduates.

There was increase in the potential for Government service in 1977—78 in as much as 354 posts were created duing this period to augement medical caie. An honorarium of Rs. 500/- per month is offered to 100 Medical Practitioners who are prepared to work in rural areas where medical facilities are inadequate. Life saving drugs upto Rs, 100/- per month is also supplied to each. Regretfully only 33 allopathic doctors have taken advantage of this scheme.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :—2700 మంది వైద్య పట్టభద్రులు నిరుద్యోగులుగా ఉన్నారు ఒక టైంబౌండ్ కార్యక్రమం క్రింద వారికి ఉద్యోగం చూపించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించారా? ప్రతి పంచాయతీ సమితిలోను రెండవ పిహెచ్‌సి ని పెట్టడానికి పథకాలు వేస్తున్నారా?

**Sri A. Madanmohan :—Sir The Government is equally concerned about the whole problem.** వీలైనంతవరకు టాకిల్ చేస్తున్నాం. పోయిన సారి పబ్లిక్ సర్వీసు కమీషనులో ఇన్-సర్వీసు కాండిడేట్సు ఐదారు సంవత్సరాల నుండి ఆరు నెలలు కూడా సర్వీసు ఉన్న వారుంటే వారిలో కొంతమంది సెలక్టు కాని సందర్భంలో ప్రభుత్వం ఈ సమస్యను అర్థం చేసుకొని వీలైనంతవరకు ఎవరిని బైటకు పంపరాదని అదనంగా అయే ఖర్చు భరిస్తామని హెల్తు మినిస్టర్‌గా నేను వాగ్దానం చేయడం మీకు తెలుసు. ఈ మధ్యనే ముఖ్య మంత్రిగారు డిపార్టుమెంటు వారు కూర్చుని ఏ ఏ స్కీములవల్ల డాక్టర్ల నిరుద్యోగ సమస్య తీరుతుంది. ప్రభుత్వం ద్వారానే కాకుండా ఇతర విధాలుగా కూడా డాక్టర్ల నిరుద్యోగం తీర్చాలని అందుకు రిసోర్సెస్ మొబిలైజ్ చేయడం గురించి ఆలోచించడం జరిగింది.

వీలైనంతవరకు ప్రభుత్వము తగు శ్రద్ధ తీసుకొంటుంది. ప్రైమరీ హెల్తు సెంటర్స్‌లో ఒక్కొక్క డాక్టరును వేయాలనే విషయము కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదన కనుక 6వ ప్లానులో వారు కొంత అదనముగా డబ్బు కేటాయించి పంపిస్తామన్నారు. మేము కూడా వ్రాస్తున్నాము. ఆ డబ్బు వచ్చిన తరువాత వాటిని భర్తీ చేయడానికి ఆలోచిస్తాము.

శ్రీ పి. వెంకటరావు:— గ్రామాలలో డిస్పెన్సరీలు ఓపెన్ చేసే వారికి 9.30 a. m.
మందులు యిచ్చే స్టేజిలో గవర్నమెంటు డాక్టర్సు ప్రైవేటు ప్రాక్టీసు చేయకూడదనే బ్యాన్ రిమూవ్ చేశారు. ఎఫిషియెంట్ గవర్నమెంటు డాక్టర్సు కూడ ప్రైవేటు ప్రాక్టీసు చేస్తున్నారు. వారు పని చేస్తున్న హాస్పిటల్స్‌ని ప్రైవేటు ప్రాక్టీసు కోసము ఉపయోగించుకొనడం జరుగుతున్నది. డాక్టర్సు కోర్సు పూర్తి చేసిన వారికి గ్రామాలలో ప్రాక్టీసు పెట్టడానికి ధైర్యము చాలడము లేదు. ఈ రెండింటికి దగ్గర సంబంధము వుంది. దీనిని పరిష్కరిస్తే 3, 4 గ్రామాలకు ఒక డాక్టరు చొప్పున పనిచేస్తూ బ్రతకడానికి అవకాశము వుంటుంది. గవర్నమెంటు డాక్టర్సు ప్రైవేటు ప్రాక్టీసు చేయడము గురించి ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. మదన్‌మోహన్:— ఈ మధ్య సివిల్ అసిస్టెంట్ సర్జెన్స్ కాన్ఫరెన్సు జరిగింది. వారు ఆ సమావేశములో ప్రైవేటు ప్రాక్టీసు పైన బ్యాన్ పెట్టె విషయము కూడ చర్చించారు. ఒక తీర్మానము కూడా పాస్ చేశారు. 70 శాతము సుముఖంగా వుంటే 30 శాతము సుముఖంగా లేనట్లు కన్పించినది. నేను కూడ ఆ సమావేశములో పూర్తిగా వున్నాను. ప్రైవేటు ప్రాక్టీసుపైన బ్యాన్ పెట్టి ఒక కోటో, రెండు కోట్లో ఖర్చుతో నాన్ ప్రాక్టీసింగ్ అలవెన్సు అని యిచ్చిన తరువాత వారి ప్రైవేట్ ప్రాక్టీసును కంట్రోల్‌లోకి తీసుకురాకుండా పోతే మనము చేసిన ఖర్చు వృధా అవుతుంది. చాలా బాధాకరముగాను వుంటుంది. ప్రభుత్వము ఇంకా ఏ నిర్ణయానికి రాలేదు. గవర్నమెంటు ఓపెన్

మెండ్‌తో వుంది. అవుతుంది, కాదు అనే విషయము చెప్పడానికి అప్పుడే వీలు కాలేదు, 3, 4 గ్రామాలకు ఒక డాక్టరును వేస్తే అన్ఎంప్లాయిమెంటు తీరు తుందనేది. ఆ స్కీము కూడ ప్రభుత్వం దగ్గర వుంది. ఈ అవకాశాన్ని 33 మంది డాక్టర్సు మాత్రమే తీసుకొని పని చేస్తున్నారు. ఎంతమంది డాక్టర్సు ముందుకు వచ్చినా యివ్వడానికి ప్రభుత్వము సిద్ధముగా వుంది. ఒక్కొక్క డాక్టరుకు రు. 500/—లు ఆనరోరియమ్ యిస్తూ, డిస్పెన్సరీ పెట్టుకొనే అవకాశం, ఇతర సదుపాయాలు కల్గించడానికి సిద్ధముగా వున్నాము. డాక్టర్సు ముందుకు రావడములేదు. వారు ముందుకు వస్తే ఏ కొద్ది సమయము కూడ తీసుకొనకుండా సహాయము చేయడానికి సిద్ధముగా వున్నాము.

శ్రీ ఇ. అయ్యపు రెడ్డి :— రోగులను 3 రకాలుగా విభజించి పూర్‌కి ఫ్రీ మెడికల్ ఎయిడ్, ఆర్డినరీ పీపుల్‌కి బేర్ ఎక్స్‌పెన్సెస్, రిచ్ పీపుల్‌కి ఎక్స్‌పెన్సెస్ వసూలుచేసి హాస్పిటల్స్ ఎక్కువ చేయడానికి అవకాశము వుంటుందని ముఖ్యమంత్రిగారు ఇటీవల ఒక ప్రకటన చేశారు. దానిని అమలులోకి తీసుకువస్తున్నారా? వి.ఐ.పి.లు హాస్పిటల్స్‌ని పూర్తిగా ఆక్యుపై చేస్తున్నారు. వారికి ప్రతిదీ ఫ్రీ. వారిని ఎక్స్‌క్లూడ్ చేస్తే కొద్ది రిచ్ పీపుల్ మిగులుతారు. ఆ స్కీమును అమలుచేస్తే ఎక్కువ హాస్పిటల్స్ ఓపెన్ చేయడానికి, అన్ఎంప్లాయిమెంట్ తీర్చడానికి అవకాశము వుంటుంది కనుక అది అమలుచేస్తారా?

Sri A. Madan Mohan:— But, Sir, it is a separate question All the same when the Hon'ble Member has put this, I will give. the necessary information.

ఈ మధ్య ముఖ్యమంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని 3 టయిర్ సిస్టమ్ విషయములో డిస్కషన్ చేశారు. ప్రొపోజల్స్ తెప్పించాము. ఆ ప్రొపోజల్స్‌ని ఈ మధ్యనే ప్రభుత్వం ఆమోదించినది. అమలులోకి తీసుకువస్తారు. క్యూలలో నిలబడే పేదవారికి ఫ్రీ గాను, లోయర్ మిడిల్ క్లాస్, అప్పర్ మిడిల్ క్లాస్ వారికి యాక్చువల్ మెడిసిన్ కాస్ట్ రిచ్ పీపుల్ నుంచి కన్సల్టేషన్ ఫీజు, మందుల ఖరీదు తీసుకొనడం జరుగుతుంది. రిచ్ క్లాస్ పీపుల్‌కి ఫ్రీ గా చేస్తామని కాదు. యాక్చువల్స్ వసూలు చేస్తారు. వి.ఐ.పి.లు అంటే వారు వున్నారు. మేము వుంటాము. ఆ కేటగిరీ ఏ ఉద్దేశ్యముతో చేప్పారో నాకు తెలియదు.

శ్రీ ఇ. అయ్యపు రెడ్డి:— వి.ఐ.పి.లు పోతే రిచ్ క్లాస్ వుండదు.

Sri A. Madan Mohan:— Sir, I do not agree with his claim because I do not claim that I belong to the rich class.

శ్రీ పి. శ్రీరామమూర్తి (ఆముదాలవలస) :— గత సంవత్సరం అప్పుడున్న వైద్యశాఖామాత్యులు 30 వేల జనాభా వున్న చోట ఒక డాక్టరు వున్నట్లు, వారికి తగిన సౌకర్యాలు వున్నట్లు తెలియచేశారు. ప్రస్తుతము పబ్లిక్ హెల్త్ సెంటరులో ఒకే చోట ముగ్గురు డాక్టర్లను వేస్తున్నారు. చాల గ్రామాలలో కంట్రిబ్యూషన్ యిస్తాము బిల్డింగ్స్ కట్టి, డాక్టర్లను పోస్ట్ చేయండి అని కోరుతున్నారు. ఆ విధంగా చేయడానికి పూనుకొంటారా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :— డాక్టర్లను పోస్టు చేస్తున్నాము. బెడ్ స్ట్రెన్త్ ఎక్కువ చేయడం, కొత్త హాస్పిటల్స్ నిర్మించడం ఇప్పుడు వీలుకాదు. డబ్బు ఉన్నప్పుడు ఆ ప్రతిపాదనను ప్రభుత్వం తప్పక ఆలోచిస్తుంది.

శ్రీ యం. ఓంకార్ :— పోయిన ప్రభుత్వము సీనియారిటీ ఆధారంగా ఉద్యోగాలు యివ్వడానికి డాక్టర్సు లిస్టును తయారు చేసి ఆ ప్రకారంగా ఇస్తామని జి.ఓ. యిచ్చారు. కొత్త ప్రభుత్వము వచ్చిన తరువాత సీనియారిటీ ప్రాతిపదికను రద్దు చేసి పబ్లిక్ సర్వీస్ కమీషన్‌కి కూర్చొని దానిలో ఉత్తీర్ణులైన వారికి ఉద్యోగాలిస్తామని మార్చిన విషయము నిజమా ? దానికి కారణమేమిటి?

Sri. A. Modan Mohan : — Sir, you are well aware of the Constitutional position vis-avis the Public Service Commission. పి. యస్. సి. వున్నప్పుడు, ఈ క్లాస్ ఆఫ్ సర్వీస్ వారికి అప్పగించినపుడు సెలక్షన్స్ విషయములో వారి నుంచి తప్పుకుపోవడము వుండదు. అటువంటి పరిస్థితి వస్తే ఈ సభను కాన్ఫిడెన్సులోకి తీసుకుని చర్చిస్తాము, పోయిన ప్రభుత్వము ఎందుకు చేశారో నాకు తెలియదు.

శ్రీ యన్. రాఘవ రెడ్డి :— మూడు తరగతులుగా విభజించామన్నారు. అట్లా విభజించడానికి ఆదాయమును బట్టి చేశారో? లేక దానికి ఆధారము ఏమిటి?

శ్రీ ఎ. మదన్ మోహన్ :— ఆదాయము అంటే చిక్కు వస్తుంది. కోటీశ్వరుడు కూడ క్యూలో నిలబడితే బీదవానిగా ట్రీట్ చేస్తాము.

శ్రీమతి మల్లు స్వరాజ్యం (తుంగతుర్తి) :—ప్రైమరి హెల్తు సెంటర్స్‌లో యునాని, ఆయుర్వేద డాక్టర్లను కూడా వేస్తే బాగుంటుందేమో, దానిగురించి ఆలోచిస్తారా? ఈ హెల్తు సెంటర్స్‌లో మందులు వుండటం లేదు. కనుక మందులు సప్లయి చేయించి వైద్య సౌకర్యాలు ఎక్కువ చేస్తారా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—ఇదివరకు ప్రైమరి హెల్తు సెంటర్‌కు 14 వేల రూపాయలు ఇచ్చేవారు. ఇప్పుడు 20 వేల రూపాయలకు పెంచడం జరిగింది. అయిదు సబ్ సెంటర్స్‌కు 2 వేల రూపాయలు అదనంగా ఇస్తున్నాము. మొత్తం ప్రైమరి హెల్తు సెంటర్‌కు మందులకుగాని, ఇతర ఖర్చులకుగాని 40 వేల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది. ఇక యునాని, ఆయుర్వేదం డాక్టర్లను వేయాలంటే వారిలో వారికి తగాదాలు పెరుగుతాయేమో, వేరేగా వేయాలనే ఆలోచన వుంది.

శ్రీ ఎ. ఈశ్వర రెడ్డి (తిరుపతి) :—2750 మంది నిరుద్యోగులున్నారన్నారు. కాని ప్రైమరి హెల్తు సెంటర్స్‌కు వేసిన డాక్టర్లు అక్కడకు వెళ్ళి చేరడం లేదు, వెడతామన్నవారిని వేస్తే బాగుంటుంది కదా. అలా పంపుతారా?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—ఇప్పుడే ఆర్డర్సు జారి చేయడం జరిగింది. ఒక నెల తరువాత రెవ్యూ చేసి ఎవరు వెళ్ళలేదో వారి బదులు సెలక్టు అయిన వారిలో వరుసగా పంపటం జరుగుతుంది.

శ్రీ కె. వెంకటరామయ్య (గుత్తి) :—గుత్తిలో 10 వేల జనాభా వుంది అక్కడ ప్రైమరి హెల్తు సెంటర్ అవసరం వుంది కనుక ఏర్పాటు చేస్తారా?

Sri A. Madan Mohan:-Sir I am expected to answer, but I cannot be held responsible for all the omissions and commissions which may have taken place by the previous Government..

శ్రీ గౌతు లచ్చన్న :—ప్రీవియస్ గవర్నమెంటు లాప్సెస్‌కు ప్రెజెంటు గవర్నమెంటు బాధ్యత కాదన్నారు. గవర్నమెంటు కంటిన్యూయస్ బాడి కనుక ఆ బాధ్యత వీరు కూడా తీసుకోవాలి; అలా తీసుకుంటారా?

Sri A. Madan Mohan .—Sir, I said "Probably I am expected to answer, but I cannot be held responsible for all the omissions and commissions of the previous Government."

9.40 a.m.

శ్రీ జి. లచ్చన్న :—ఒమిషన్స్ తీసేసి కమీషన్స్ చూస్తారా?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—ఈ రోజుల్లో కమీషన్స్ బాగా చేస్తున్నాయి

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు) :—అధ్యక్షా, చాలామంది మందుల గురించి, డాక్టర్ల గురించి అడుగుతున్నారు కాని మా కొల్లేటి ప్రాంతంలో హాస్పిటలే లేదు. చుట్టూ నీరు వుండి ఎప్పుడూ జబ్బులు వస్తూవుంటాయి కనుక అక్కడ ఒక సెంటర్ ఏర్పాటు చేయటానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ ఎ. మదన్‌మోహన్ :—కొల్లేటి ప్రాంతంపై నాకు సానుభూతి వుంది ఇన్‌చార్జ్ మినిష్టరుగా చెప్పటం లేదు కాని అక్కడి జీవితం గురించి నాకు తెలుసు. గౌరవసభ్యులు అడిగింది సబబుగా వుంది. తప్పకుండా సానుభూతితో ఆలోచిస్తాను.

Underground Drainage Scheme for Visakhapatnam Municipality

53—

* 6-(D) Q.—Sarvasri C. Janga Reddy and N. S. N. Reddy : — Will the Ministet for Municipal Administration be pleased to state :

(a) whether it is a fact that the underground drainage scheme was sanctioned in Visakhapatnam Municipality ; and

(b) the period by which it will be completed?

మునిసిపల్ శాఖ మంత్రి (శ్రీ వి. నాగేశ్వరరావు) :—(ఎ) భూగర్భ మురుగు పారుదల పథకం పట్టణంలో కొంతభాగానికి మంజూరు చేయబడింది.

(బి) మురుగు నీటి కాలువలు త్రవ్వకం, మ్యానుహోల్సు, డ్రాప్సు ఏర్పాటు చేసే పనులు పూర్తి అయినాయి, ట్రీటుమెంటు పనులలో ఈ క్రింది అంశాలు కూడా పూర్తి అయినాయి.

(1) 0.6 ఎం.జి.డి. శ కి గల ఎయిరేడు లాగూను నిర్మాణం

(2) గ్రిట్ ఛాంబరు నిర్మాణం

(3) గ్రిట్ ఛాంబరు నుండి లాగూనుకు పైపు కనక్షన్లు ఏర్పాటు చేయడం

(4) లాగూన్ గట్లకు గరును వేయడం, దానిమీద పచ్చిక పెంచడం.

ఈ క్రింది అంశాలపై పని జరుగుతున్నది. ఆ పని 1978 జూలై ఆఖరు నాటికి పూర్తి కాగలదని ఆశించబడుతున్నది.

(1) ట్రాన్సుఫార్మరు నెలకొల్పడం

(2) ఇప్పటి తుఫాను నీటి మురుగు కాలువను మెరుగుపరచడం

(3) మెకానికలు ఎయిరేటర్లు ఏర్పాటు చేయడం,

శ్రీ ఎన్.ఎస్.ఎస్. రెడ్డి (విశాఖపట్టణం-II) :—ఎంత సొమ్ము శాంక్షన్ అయింది, ఎంత ఖర్చయింది ?

*శ్రీ వి. నాగేశ్వరరావు :—17 లక్షలు శాంక్షన్ అయింది. ఇప్పటికి 15 లక్షలు ఖర్చు చేయబడింది. ఇంకా 2 లక్షలు ఖర్చు చేసే పని పూర్తవుతుంది.

శ్రీ ఎన్. ఎస్. ఎస్. రెడ్డి :—విశాఖపట్టణంలో ఈ అండర్ గ్రౌండ్ డ్రయినేజి ఏ ఏ వార్డులలో జులైకు పూర్తి అవుతుందో చెప్పగలరా ?

*శ్రీ వి. నాగేశ్వరరావు :—పట్టణంలో ఒక భాగానికి, ఒక్క బ్లాకులో శాంక్షన్ అయింది. అటువంటి భాగాలు చాలా వున్నాయి. వేటివేటికో చెప్పలేను గాని ఒకటో బ్లాకుకు శాంక్షన్ అయింది. 78 జులై ఆఖరుకు పూర్తి కాగలదని అంచనా వేయబడింది.

శ్రీ పి. శ్రీరామమూర్తి : —డ్రయినేజి పూర్తయిన వార్డులలో కనెక్షన్స్ తీసుకోనివి వున్నాయి. వారు కనెక్షన్స్ తీసుకోకపోతే దుర్గంధం సిటీలోనుండి పోయే ప్రమాదం వుందికనుక తప్పనిసరిగా కనెక్షన్స్ తీసుకొనేట్లు చర్యలు తీసుకుంటారా ? 9-30 a.m.

*శ్రీ వి. నాగేశ్వరరావు :—ప్రత్యేక ప్రశ్న వేయండి.

శ్రీ ఎస్. ఆళ్వార్ దాసు (విశాఖపట్టణం-1) :—అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన స్కీము 20 ఏండ్ల క్రిందట పాత కొనుకోరకు పెట్టిన 15 లక్షల స్కీము. 1965 లో సమగ్రమైనటువంటి అండర్ గ్రౌండు డ్రయినేజీ మూడు కోట్ల రూపాయల స్కీము కౌన్సిల్ శాంక్షన్ చేసింది. మొదటి భాగంగా ఒకటిన్నర కోట్ల లోను ఎల్.ఐ.సి. కి అప్లయి చేయడం జరిగింది. అందుచేత అండర్ గ్రౌండు డ్రయినేజ్ స్కీము కాదు. పాతదానిలో కొంతభాగం యింకా కమీషను చేయ లేదు. ఇప్పుడు వున్నది 8 కోట్లు అవుతుంది. దానిగురించి పథకం వుంది. ఏమైనా చేస్తున్నారా ? అది ఎప్పుడు వస్తుంది ? అది రాకపోతే అక్కడ నుంచి శుభ్రం వుండదు.

శ్రీ వి. నాగేశ్వరరావు :- గౌరవనీయ సభ్యులు చెప్పిన మాట వాస్తవమే. 1956 లో సమగ్రమైనటువంటి మురుగు పారుదల పథకాన్ని తయారు చేశారు. అప్పట్లో 3 కోట్లు అవుతుందని అంచనా వేశారు, అప్పటి జనాభానుబట్టి. ఇప్పటికి విశాఖపట్టణం మున్సిపాలిటి ఆర్థిక పరిస్థితి బాగా లేనందున ఆ పథకము డ్రాప్ చేసుకుంటూ కొంత భాగమువరకు చేయాలనే ఉద్దేశముతో స్కీము తలపెట్టి దానిని అమలుపరచడానికి 17 లక్షలు శాంక్షన్ చేశారు. అది చాలావరకు పూర్తయింది. ఆ పని యింకా రెండు మాసాలలో పూర్తి కావడానికి అంచనా వేయబడింది. మొత్తం శాంక్షన్ చేయాలంటే కొన్ని వందల కోట్ల రూపాయలు అయ్యే పరిస్థితి వుంది యిప్పుడున్నటువంటి జనాభానుబట్టి. ఈ పరిస్థితులు ఆలోచించి మొత్తం విశాఖపట్టణానికి పథకాన్ని ఏ విధంగా తీసుకోవాలనేది ఆలోచన చేస్తారు.

మిస్టర్ స్పీకర్ :—మిగతా ప్రశ్నలకు అన్సర్సు టేబుల్ మీద పెట్టబడుతాయి.

శ్రీ పి. సుబ్బయ్య :—ఇంకా ఇంపార్టెంటు ప్రశ్నలున్నాయి. వాటిని తీసుకోవాలి, నిన్న మొన్న ఎట్లా చేశారు...

మిస్టర్ స్పీకర్ :—క్వశ్చన్ అవర్ ఈజ్ ఓవర్.

శ్రీ పి. సుబ్బయ్య :—మీ యిష్టం వచ్చినట్లు చేయడానికి లేదు. ఇదివరకు టైము ఎలా చేశారు.

మిస్టర్ స్పీకర్ :—ఇదివరకు యిచ్చినంత మాత్రాన. It is not to be followed. All the Answers may be placed on the Table of the House.

శ్రీ పి. సుబ్బయ్య :—ఇంపార్టెంటు క్వశ్చన్స్ వున్నాయి. ఇదివరకు ఫాలో అయినారు.

Mr. Speaker:—I do not want to follow hereafter. The question hour is over.

శ్రీ పి. సుబ్బయ్య :—నిన్న ఏమి చేశారు ? మొన్న ఏమి చేశారు ?

Mr. Speaker.—It is in my discretion. It is absolutely my discretion, whether to extend the time or not. Question hour is over.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) :—అధ్యక్షా, మొదట వచ్చిన ప్రశ్నలకే ఎక్కువ కాలం అయిపోతున్నది.

మిస్టరు స్పీకరు :—ఎవరు జవాబుదారి. ప్రశ్నలు వేయనివ్వండి మమ్మల్ని అను ప్రశ్నలు వేయనివ్వడం లేదంటారు. ప్రశ్నలు వేస్తే టైము అయిపోతుందంటున్నారు. టైము వుండాలి అంటారు. టైము ఎక్స్టెండు చేయాలంటే బిజినెస్ రూల్సును మార్చుకునే దానికి అమెండుమెంటు తీసుకువస్తే నాకు అభ్యంతరం లేదు.

శ్రీ పి. సుబ్బయ్య :—మీరు రెగ్యులేట్ చేయడం లేదు. It is the duty of the Speaker to regulate.

Mr. Speaker :—I am regulating.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—మన వుద్దేశము ఎక్కువ ప్రశ్నలకు సమాధానాలు రావాలనేది. ఈ సమస్యకు పరిష్కారమార్గం ఏమిటా అని యిది వరకు బి ఎ సి లో చర్చించాము. సాధ్యమైనంతవరకు సమయాన్ని రెగ్యులేట్ చేస్తూ అన్ని ప్రశ్నలకు సమాధానాలు రావాలనే ప్రయత్నం వుండాలి.

మిస్టరు స్పీకరు :—అదే ప్రయత్నములో వున్నాను.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :-ఇంకా మూడు నాలుగు ప్రశ్నలు వున్నవి. వాటికి అన్సర్సు చదివితే సరిపోతుంది. మూడు నిమిషాలు పడుతుందేమో.

మిస్టరు స్పీకరు :—ఇకమీదట స్ట్రిక్టుగా ఒన్ అవరుకు మాత్రమే పరిమితం చేయబోతున్నాను. ఆ తరువాత మిగిలిన ప్రశ్నలకు జవాబులు టేబులుమీద పెట్టడం జరుగుతుంది సభ్యులు కోఆపరేట్ చేస్తే ఎక్కువ ప్రశ్నలు తీసుకోడానికి వీలౌతుంది మీరు రెగ్యులేట్ చేయాలంటున్నారు. నేను రెగ్యులేట్ చేస్తున్నా కూడా అతిక్రమిస్తున్నారు. అందుకని యికమీదట ఆ పద్ధతి తప్ప వేరే మార్గం కనబడడం లేదు.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—అనుభవము లో మనకు కొన్ని అలవాట్లు న్నాయి. స్పీకరుగా సుబ్బారెడ్డిగారు వున్నప్పుడు చూశాము అఖరుకు వచ్చి నప్పుడు రెండు మూడు ముఖ్యమైన ప్రశ్నలున్నాయని స్పీకరుగారి దృష్టికి తెచ్చినప్పుడు, వాటిని చదివించి సప్లిమెంటరీస్ కు కూడ అవకాశం యిచ్చి మిగతా వాటికి సమాధానాలు చదివించేవారు. ఆ కోఆపరేషను మీకూ మాకూ మధ్యన వుంటే అవుతుంది.

మిస్టరు స్పీకరు :—మీరు కోఆపరేషను చేయకపోతే ఎట్లా ? 9-50 a. m.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—కోఆపరేషను చేయకుండా మేము చేయ గలిగింది ఏముంది ?

శ్రీ పి. సుబ్బయ్య :—ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పించండి.

Mr. Speaker :—Question hour is one hour, as far as the rules are concerned, cannot violate that rule.

Sri Gouthu Latchanna : It is not a violation we can adjust One అవర్ కు లిమిట్ చేసినా మిగిలిన ప్రశ్నలకు మెంబర్సు ఫలానావి యింపార్టెంటు అని స్పీకరుగారి దృష్టికి తెచ్చినప్పుడు వారు కన్సిడరు చేయడం సాంప్రదాయంగా వుంది.

మిస్టరు స్పీకరు :—ఎవరి ప్రశ్నను వారు యింపార్టెంటు అంటారు.

శ్రీ గౌతు లచ్చన్న :—తప్పనిసరిగా ఫ్లోర్ మీదకు వచ్చి వివరణ కోరవలసి వుంటే కోరడానికి అని పార్టు క్వశ్చన్సు ఏడాప్టు చేశాము. అందులో కొన్ని ప్రశ్నలను ఎవరైనా ఫలానావి ముఖ్యమైనవి అన్నప్పుడు స్పీకరుగారు ముఖ్య మైనవి అని అంగీకరించినప్పుడు వాటిని ముందు తీసుకోవడం ఆచారముగా ఉంది. లేకపోతే అన్ని కాగితాలమీదనే పడవేస్తాం అంటే యిప్పటికే సరైన సమాధా నాలు రావడం లేదు, రేపు బొత్తిగా రావు.

మిస్టరు స్పీకరు :—మనము ఒక ప్రొసీజరుకు రావాలి.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—బి. ఎ. సి. లో సంపూర్ణంగా చర్చించుకుందాము. ఇప్పుడైనా సమాధానాలు చెప్పించండి.

మిస్టరు స్పీకరు :—ఈ రోజు వరకు సమాధానాలు టేబులుమీద పెడుతారు. తరువాత చర్చించుకొని ఆలోచన చేద్దాము.

శ్రీ కె. గోవిందరావు :—అధ్యక్షా, క్వశ్చన్ అవరు అయిపోవడానికి 5 నిమిషాలు వుండగా ఆ రోజు మిగిలిపోయిన ప్రశ్నలకు ఆన్సర్సు చెప్పిస్తూ ప్రశ్న అడిగిన వారికి ఒక సప్లిమెంటరీ అడగడానికి అవకాశం యివ్వండి.

మిస్టరు స్పీకరు :—మీరు అట్లా ఒప్పుకుంటే అట్లాగే చేద్దాము. పది నిముషాల ముందే చెబుతాను. కాని మళ్ళీ సప్లిమెంటరీలు అడగడం వుండదు.

శ్రీ ఎం వెంకయ్యనాయుడు :—క్వశ్చన్సు సంఖ్య తగ్గించండి.

మిస్టరు స్పీకరు :—చాలా ప్రశ్నలు పంపిస్తున్నాము. రావడం లేదని మీరే అంటున్నారు. వచ్చే సెషను 45 రోజులు వుంటుంది, అందులో అన్ని ప్రశ్నలు వస్తాయి, యిబ్బంది ఏమీ లేదు.

## Ban on the Promotions of U,D.Cs. and L.D.Cs. in Electricity Board

54—

*38Q.—Sri Poola Subbaiah :—Will the Minister for Finance and Power be pleased to state :

(a) whether there is a ban on the promotion of U.D.Cs and L.D Cs in the Electricity Board (Vidyuth Soudha) ; and

(b) whether it is also a fact that the Boards standing order is not followed in Nellore circle regarding promotions?

The Minister for Finance (Sri G. Rajaram) :—(a). No, Sir.

(b) Does not arise.

## Comprehensive Plan for Cattle Development

55

*699Q—Sri E. Ayyapu Reddy:—Will the Minister for Animal Husbandry be pleased to state:—

(a) Whether the Government have prepared a comprehensive plan for cattle development:

(b) If so, the sailent features of the plan

(c) the annual expenditure contemplated; and

(d) the total expenditure incurred during the past three years

Sri B. Ram Dev:—(a) Yes

(b) The State had adopted Intensive Cattle Development Blocks the main plank for bringing about increase in milk production. The present coverage by these blocks (10) in Nos. is 14. 18 lakhs breedable cows and buffaloes forming 20% of the total breedable cows and buffaloes of the State. In addition to consolidating the work in the areas already identified for Intensive Cattle Development Block, it is proposed to gradually extend this work to institutions in other villages thereby increasing thecoverage of cows and buffaloes from 14 lakhs, in a phased manner. This will be done without any further extension in the base institutions but by improving other in puts like semen, fodder, and feeds etc. These institutions will be engaged in not only Clatle Development but also for the welfare of entire livestock in the area. It is also proposed to take advantage of the offer of certain service organisations in taking up this work in select areas. The Bhasatiya Agro-Industries Foundation, Uruli Kanchan, Maharastra have offered to take up 20 centres in the state each covering 2000 cows beonging to farmers of weaker section. The proposal is under active consideration.

The Cattle Development programme consists of:

(1) Controlled breeding by using artificial insemination technique with semen of exotic breeds like Jersey, Brown Swiss and Holstein and Murrah for Buffaloes.

(2) Introduction of cultivated fodder and premixed feed.

(3) Animal Health control.

(4) Extension.

In the next few years it ts proposed to improve the quality of Artificial Insemination programme by switching over to use of frozen semen, instead of chilled Liauid semen as at present. For this purpose 2 Frozen Semen Laboratories are under the process of completion at Vizag and Nandyal. In addition it is proposed to set up 4 Liauid Nitrogen plants at suitable places.

(c) Year 1978-79—Rs 382.53 lakhs.

| | | | |
|---|---|---|---|
| (d) 1975-76 | —Rs 1976·77 | 1977-78 | (Rs in lakhs) |
| Rs 235.74 | Rs 312.65 | Rs 381.84 | |

## Non-Examination Oriented Educational System

56

*669. Q.—Sri Bhattam Srirama Murthy:—Will the Minister for Education be pleased to state:

(a) Whether the question of evolving a non-examination oriented educational system was discussed at the meeting of the Vice Chancellers on 23rd April, 1978, and

(b) if so, with what result?

విద్యాశాఖ మంత్రి (శ్రీ బి. వెంకటరామరెడ్డి);—(ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

### Introduction of Uniform method of teaching and Text Books

10- 0 a.m. 57—

*803 Q.- Sri K. Govinda Rao:-Will the Minister for Education be pleased to state:

(a) whether the Government propose to introduce uniform method of teaching and also use of text books in all the Universities in our state.

(b) if so, the details there of, and

(c) the year from which the new method will be introduced?

శ్రీ బి. వెంకట్రామ్‌రెడ్డి :—ఎ. లేదండి బి. ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ కె. గోవిందరావు :—దీనిలో లేదండి అని సమాధానం చెప్పారు. ఇంతకు ముందు పత్రికలలో స్టేట్‌మెంట్సు వచ్చాయి అన్ని యూనివర్శిటీలలో ఒకే రకమైన సిలబస్ పెట్టాలని. కాబట్టి దయచేసి లేదు అనే సమాధానాన్ని కొంచెము రివైజు చేయాలని కోరుతున్నాను. అలాగ చెప్పడం సరైనటువంటిది కాదు. అది ఆలోచనలో ఉందనేది ప్రజలందరికి తెలుసు. కాబట్టి దీనిని క్లారిపై చేయమని కోరుతున్నాను.

శ్రీ బి. వెంకట్రామ్‌రెడ్డి :—ఇది యోచనలో ఉన్న మాట వాస్తవం. ఈ విషయాన్ని వైస్ ఛాన్సలర్సు కాన్ఫరెన్సులో ప్రస్తావించడం జరిగింది. ఉస్మానియా యూనివర్శిటి టీచర్సు ఎసోసియేషన్ ఫోరంలోను, ఆంధ్రా యూనివర్శిటీ టీచర్సు ఎసోసియేషన్ ఫోరం లోను, నాగార్జునా యూనివర్శిటీ టీచర్సు ముందు, విద్యాధికులముందు, ఎడ్యుకేషన్ ఆఫీసర్సు కాన్ఫరెన్సులోను ఈ విషయం ప్రస్తావించడం జరిగింది. ఒక కాన్‌సెన్ డెవలప్ చేసిన తరువాత దాని పాసిబిలిటీసు అన్నింటిని ఎగ్జామిన్ చేసి, రేపు ఒకటవ తేదిన జరగబోయే వైస్‌ఛాన్సలర్సు కాన్ఫరెన్సులో ఈ విషయాన్ని మరల పరిశీలించి సరైనటువంటి నిర్ణయం తీసుకొనడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. విద్యార్థులకు ఒక యూనివర్శిటినుంచి ఇంకొక యూనివర్శిటికి మొబిలిటి ఫెసిలిటీస్ చేయాలి అంటే ఈ రకమైన సిలబస్ ఉండడం మంచిదని ప్రభుత్వం యోచిస్తున్నటువంటి మాట వాస్తవం. దానికి ఇంకా తుది స్వరూపం రాలేదు కాబట్టి ఈ ప్రతిపాదన ప్రస్తుతం లేదని చెప్పడం జరిగింది కాని ఆ ఆలోచన మాత్రం తప్పకుండా ఉందని మనవిచేస్తున్నాను.

## Irregularities in Soil Conservation Works in Anantapur Dist.

58—

*290 Q.-Sri E. Subba Rao: —Will the Minister for Agriculture be pleased to state :

(a) whether the investigation in regard to irregularities noticed in the execution of soil conservation work in Anantapur district has been completed, and

(b) if so, the total amount of loss occurred and the action taken against persons responsible?

వ్యవసాయశాఖ మంత్రి (శ్రీ వై. వెంకటార్రావు) :—(ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ గౌతు లచ్చన్న :—అధ్యక్షా, ఇంతకుముందు ప్రశ్న మాదిరిగానే ఆలోచనలో ఉండి లేదన్నారా? అసలు ఆలోచనలోనే లేదంటారా?

శ్రీ వై. వెంకటార్రావు :—ఇది అనంతపురం జిల్లా భూసార సంరక్షణ విషయంలో జరిగిన అవకతవకల గురించి వచ్చిన ప్రశ్న. సెంట్రల్ గవర్నమెంట్ వారు 25 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది, ఆ అవకతవకల గురించి ముగ్గురు, నలుగురు విచారణాధికారులను వేయడం జరిగింది. అందులో 127 మంది అధికారులు కాని సబ్ అసిస్టెంట్స్ కాని బాధ్యులని నిర్ణయం చేయడం జరిగింది. దాని మీద 104 మందికి షో కాజ్ నోటీసులు ఇవ్వడం జరిగింది. ఇంకా విచారణ పూర్తి కాలేదు. తప్పు చేసిన అధికారుల మీద తగు చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

## Simplification of Procedure for Export of Rice

59—

*433 Q.-Sri Ch. Kasaiah:—Will the Minister for Civil Supplies be pleased to state :

(a) whether the rice traders have represented to the Government for simplification of procedures for export of rice.

(b) if so, the details of the representation, and

(c) the steps taken by the Government.

పౌరసరఫరాల శాఖ మంత్రి (శ్రీ ఎ. వీరప్ప) :—(ఎ) అవునండి.

(బి) పర్మిట్లతో ప్రమేయం లేకుండా రాష్ట్రం వెలుపలికి బియ్యాన్ని స్వేచ్ఛగా తరలించడానికి అనుమతించవలసిందని కోరుతూ, ఉస్మాన్ గంజ్‌లోని ఆంధ్ర ప్రదేశ్ ధాన్యము విత్తనాల వర్తకుల సంఘం అధ్యక్షులు శ్రీ సత్యనారాయణ గుప్త నుండి 21-3-1978 తేదీన ఒక వినతి పత్రం అందింది.

(సి) బియ్యాన్ని తరలించేందుకు పర్మిట్ విధానాన్ని పూర్తిగా రద్దుచేయడం సాధ్యపడదు. అయితే వర్తకులకు జాప్యాన్ని, బాధలను తగ్గించేందుకు ఈ కార్య విధానం చాలవరకు సులభ తరం చేయబడింది.

### Bea-hive Industry In Nallamallai Forests

60—

*40 Q.—Sri Poola Subbaiah:—Will the Minister for Forests be pleased to state:

(a) whether Bee-hive industry is going to be started in Nallamalla Forests for the Chenchus: and

(b) if so, the steps taken so far.

శ్రీ నిజాం వలీ :—(ఎ) లేదండి.

(బి) ఉత్పన్నం కాదు.

శ్రీ కె. వెంకటరామయ్య :—ఇప్పుడు దేశంలో మైసూర్ హనీ అని, కాశ్మీర్ హనీ అని — అనేక రకాల హనీని అమ్ముతున్నారు. ఇది చాలా ముఖ్యమైనటువంటి వ్యాపారం కూడా. కాబట్టి ఫారెస్టు డిపార్టుమెంటువారు ఈ తేనే పరిశ్రమలకు, పేద ప్రజలకు లాభకరంగా ఉంటుంది. ప్రజలకు మంచి తేనే దొరుకుతుంది. దీనివల్ల ఆరోగ్యం బాగు పడుతుంది. కాబట్టి ప్రభుత్వం యోచనచేసి ఈ పరిశ్రమను ప్రారంభిస్తుందా ?

శ్రీ నిజాం వలీ :—గౌరవ సభ్యులు చెప్పిన సలహాను ప్రభుత్వం పరిశీలిస్తుందని హామీ ఇస్తున్నాను.

## MATTER UNDER RULE 329 :

re ; Shortage of nationalised Text Books, Note Books and selling of application forms by some private Colleges at higher rates.

శ్రీ ఎమ్. ఓంకార్ :—అధ్యక్షా, ఆ ప్రశ్నలోనే ఉన్నది. ఇటీవల ప్రత్రికలలో కూడా నిత్యం చూస్తున్నాము. ప్రధానంగా ఎక్సెర్‌సైజు పుస్తకాల యొక్క ధరలు రెట్టింపు పెరిగాయి. చాలా తరగతుల టెక్ట్స్ బుక్స్, నాన్ డిటెయిల్డు బుక్స్ రాలేదు. కొన్ని క్లాసుల లెక్కల పుస్తకాలు రాలేదు. నాకు హైదరాబాదు నుంచి, వరంగల్ నుంచి నిన్న సాయంత్రం తాజా సమాచారం వచ్చింది. ఇప్పటివరకూ చాలా పుస్తకాలు రాలేదు పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. గవర్నమెంటు సప్లయి చేస్తున్నటువంటి పేపరు ఆగడంవల్ల ఈ ఎక్సెర సైజు పుస్తకాల ధరలు పెంచామని చెబుతున్నారు. కాబట్టి మంత్రిగారు ఈ విషయంలో సమగ్రంగా సమాధానం చెప్పాలి. గతసంవత్సరం ఇచ్చినట్లుగా కంట్రోలు రేటుకు ఎక్సెర సైజు పుస్తకాలు సప్లయి చేయాలని, అన్ని తరగతులకు పాఠ్య పుస్తకాలు వెంటనే అందేట్లు చూడాలని కోరుతున్నాను. ఇప్పుడు వాటికి బ్లాకు మార్కెటింగు ఎక్కువగా ఉన్నది. కాబట్టి బ్లాకు మార్కెటింగు జరుగకుండా వెంటనే తీవ్రమైన చర్యలు తీసుకొని అవి విద్యార్థులకు అందేట్లు చూడాలని, ఒక స్టేట్‌మెంట్ చేయాలని కోరుతున్నాను.

(1) Shortage of nationalised text books, note books and selling of application forms by private Colleges on higher rates.

شری سلطان صلاح الدین اویسی (چار مینار) :— شہر حیدرآباد اور خصوصاً پرانے شہر میں طلبا کیلئے کاپیاں اورکتابیں دستیاب نہیں هورهی هیں - اور جو ۹۰ پیسے میں ملتی تھیں اب دو ڈھائی روپیے میں مل رهے هیں - جس کی وجه سے غریب عوام پریشان هیں - کاپیوں اور کتابوں کیلئے هزاروں کی تعداد میں لڑکے قطار میں ٹھیرے رهتے هیں اور انکی فوٹوز روز اخبارات میں دیکھ رهے هیں اگر گورنمنٹ سوپر بازار کو کاغذ سپلائی کرکے کاپیاں دیار کروائے تو سهولت کا باعث هوگا -

Sri B. Venkataram Reddy : —Sir, a programme of printing 1.54 crores of Nationalised Text Book has been decided this year against the programme of 1.16 crores of last year and thus it has registered an increase of 38 lakhs. Against this programme 1.08 crores of Nationalised Text Books have been completed and the books have also been despatched to the 18 Regional Sales Depots at Hyderabad, Warangal, Karimnagar, Nizamabad. Nalgonda, Khammam, Srikakulam. Visakhapatnam, Rajamundry, Vijayawada, Tadepalligudem, Guntur. Ongole, Nellore, Tirupathi, Cuddapah, Kurnool and Anantapur. All the titles have been released for sale except the following 11 titles : —

| | | |
|---|---|---|
| 1. | V English Reader | |
| 2. | VIII Composite Mathematics, | Telugu Medium |
| 3. | VIII General Mathematics, | Telugu Medium |
| 4. | IX Physical Science | |
| 5. | IX General Mathematics, | Telugu Medium |
| 6. | IX Composite Mathematics. | Telugu Medium |
| 7. | X Composite Mathematics, | Telugu Medium |
| 8. | IV Hindi Reader | |
| 9. | VII Sanskrit | |
| 10. | VII Social Studies, | Telugu Medium |
| 11. | VII Social Studies, | Urdu Medium. |

Titles in items 1 to 7 above will be made available by the end of this month (i.e. 30-6-1978) in batches. The remaining four (4) item (S.Nos. 8 to 11 above), for which there is no immediate demand, will be made available by 10th July, 1978.

Distribution of books is done not only through agents appointed by the Director of School Education who draw books through the Regional Sales, but also through Headmaster, Co-operative Societies Super Bazar, etc. Headmasters are allowed to use special fee fund for purchase of the books and the commission of 12% derived will be utilised for improving students amenities.

In addition to this, Sales Counters manned by the departmental persons are opend at important places viz., Hyderabad, Secunderabad Vijayawada. Guntur, Kakinada and Kurnool to meet the individual requirements of students.

The department has realised Rs. 64.00 lakhs by way of sale of Nationalised Text Books. So far, 130 lakhs of books have been made available for sale including, the stocks at the depots, and 21.56 lakhs of books supplied to Social Welfare, Tribal Welfare and Backward Classes Departments against their budget provision, for free supply to Schedued Caste, Scheduled Tribe and Backward Class students.

Exercise Note Books:—The Government of India have been allocating paper for the manufacture of exercise books from 1974 onwards and it is being distributed by a State Level Committee.

The requirements of paper (from July to June) are being furnished to Govt. of India, and paper is allocated by them keeping in view the production requirements of the mills and the requirements of several States.

The allocation of paper by Govt. of India for manufacture of exercise note books during the previous quarter (April, 1976-June, 1978) was 2200 tonnes against an indent of 5000 tonnes. 3800 tonnes was allocated in the corresponding quarter of last yeer. On a requisition of 3000 tonnes for the ensuing quarter ending 30-9- 78, Govt. of India have allocated only 1560 tonnes.

In 1974, there was only one Association of exercise book manufacturers viz., A.P.Exercise Book Manufacturers' Association, Hyderabad but subsequently, several Associations have been formed. In August, 1977, Govt. of India have suggested that paper for exercise note books should be allotted from January,1978 only to Exercise note book Manufacturers who are registered as Small Scala Industry Units with the Industries Department and instructions have been given to all applicants. The Directorate of Industries has been requested to assess the requirements of all the Small Scale Industrial Units, and the State Level Committee, at its meeting held on 17-6-1978' has distributed the paper for the quarter ending 30-9-1978, (1550 tonnes) only to the permanent Small Scale Industrial Units assessessed by Industries Department. They have assessed the monthly capacity of a unit by power as 9 tonnes and hand-operated unit as 4 1/2 tonnes. On this basis, each power-unit was allotted 4 1/2 tonnes and hand-operated 2 tonnes for for the quarter ending 30-9-1978. Besides per

permanent Small Scale Industrial units. paper is allotted to Industrial Cooperatives, Cooperative Societies and other public institutions for manufacture of exercise note boooks. The paper allotted for the quarter July-September, 1978 has been allocated on 17-6-1978 by the State Level committee as noted below:—

| | | |
|---|---|---|
| Associations: 117 units @ 4 1/2 tonnes | 526.5 | |
| (Permanent SSI units @ 2 tonnes Units) | 204.0 | |
| | 730.5 | 730.5 |
| Iudividuals: 30 units @ 4 1/2 tonnes | 135.0 | |
| (Permanent SSI 37 units @ 2 tonnes | 74.0 | |
| | 209.0 | 209.0 |
| Left over SSI units | 160.5 | 160.5 |
| Self-employment Schemes (under the control of Director of Industries) | | |
| (65 x 4 1/2 and 22 x 2 ) | | 336 5 |
| Industrial Cooperatives, Cooperative Institutions and Other Institutions | | 113.0 |
| Total | | 1550.0 |

The prices of Exercise Note Books are fixed by Govt. and the rates of some books in this State are cheaper when compared to other States as noted below:—

| Prices of Exercise Note Books. | A.P. State | Other States |
|---|---|---|
| 96 pages bound | Rs. 0-60 | Rs. 0-65 |
| 192 pages bound | Rs. 1-00 | Rs. 1-15 |

At the meeting of the State Level Committee held on 17-6-1978 the General Manager, Self-Employment Schemes, has informed that there is regular inspection of the units under Self-Employment Schemes by their Inspectorate. He has been requested to consider the creation of an inspection cell in the Directorate of Industries to exercise vigilance on the utilisation of the paper allotted to the SSI units also.

Selling of application forms by some private colleges for admission at exorbitant rates:—

No restrictions have been imposed with regard to the amount to be collected from students towards the application form and

registration fee in private colleges. However, the amount collected by th aided colleges towards the cost of applications is being taken as receipt to Govt. for the purpose of assessing grant to the colleges. Th details of rates of amounts collected by the private college in the Stat towards the sale of application form and Registration fee is not readil available. In so far as Degree Colleges in Osmania University area i concerned, the University has prescribed Rs. 5/— as registration fe to be remitted to the University. In Andhra University and Sri Venka teswara Universities, the amount collected towards registratioon fee h aided colleges is being taken as receipts to Govt. for the puppose o assessing grant to the colleges. There is no specific infoimation abou the amounts collected for these purposes in Silam Sidda Reddy College Khammam and Andhra Loyola College, Vijayawada. Suitable instruc tions will be issued to the Managements of private colleges not to charge high rates for the sale of applications and towards, registration fee

అధ్యక్షా, ఇందులో కవర్ కాని పాయింట్సు చెబుతాను. ఇప్పుడు డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ పేపర్, నోట్ బుక్సుపైన ఏవిధంగా జరిగింది మనవి చేశాను. టెక్ట్సు బుక్సుకు సంబంధించి మొత్తం జాతీయం చేసిన 163 టెక్ట్సుబుక్సు ప్రింట్ కావలసి ఉన్న దానిలో 153 ప్రింటు అయ్యాయి. మిగతా 10 జూలై 1 వ తేదీ వరకు తయారై మార్కెటులోకి రాబోతున్నాయి. అందులో 60 నుంచి 70 శాతం టెక్ట్సుబుక్సు ఏవైతే ప్రింటు కావలస్యిఉన్నదో అవి జూలై 10కి మార్కెటులో ఉంటాయి. నేను అర్థం చేసుకున్నంతవరకు నాకు వచ్చిన రిపోర్టుబట్టి ఈ నోట్ బుక్సు విషయంలో గానీ టెక్ట్సు బుక్సు విషయంలోగాని డిస్ట్రిబూషన్ సిస్టంలో ఏదైనా లోపం ఉంటే చెకప్ చేయమని నేను ఆదేశాలు ఇచ్చాను. ఎవరైనా బ్లాకు మార్కెటు చేస్తున్నట్లు తెలిస్తే, రిపోర్టువస్తే వారిమీద ఏక్షన్ తీసుకోడానికి సిద్ధంగా ఉన్నాము. అంతేకాకుండా సర్ప్రయిజ్ చెక్ చేయించమని, ర్రేవ్ చేయించమని, తరువాత అరస్టు చేయమని కూడా నేను కోరడం జరిగింది. దానికి సంబంధించిన వివరాలు ఇచ్చినట్లయితే వెంటనే అరస్టు చేయడానికి గానీ, ఆ బుక్ సీజ్ చేయడానికి గానీ వారిమీద కఠినచర్యలు తీసుకోడానికి గానీ ప్రభుత్వం సిద్ధంగా ఉంది, ఈ విషయం ఐ.జి.పి తో చెప్పిన తరువాత వారు రేడియో మెసేజ్ అందరు పోలీసు ఆఫీసర్లకు పంపించారు విద్యాశాఖాధికారులు సహాయం కోరినట్లయితే వెంటనే చేయమని. ఈ విషయంలో ప్రజల సహకారం కూడా, విద్యార్థులు సహకారం కూడా, గౌరవసభ్యుల సహకారం కూడాకోరుతున్నాను. ఇది ఏదయినా స్ట్రీమ్‌లైన్ చేయవలసిన అవసరం ఉన్నట్లయితే కాంక్రీట్ సజెషన్ ఏమయినా మీ దగ్గర ఉన్నట్లయితే అవికూడా పరిశీలన చేసి ఇది రెగ్యులరైజు చేయడానికి ప్రయత్నము చేస్తామని మనవి చేస్తున్నాను అయితే కొంత లోపము ఉంది, అదేమిటంటే గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారు మనకు కోరినట్లు సరిపోయే పేపరు ఇవ్వక పోవడం జరిగింది. 1550 టన్నులు మాత్రమే ఇవ్వడం

వలన కొంత కొరత ఏర్పడింది. ఈ మాట వాస్తవమే.ఉన్న దానినే ప్రోపర్ గా డిస్ట్రిబ్యూట్ చేసి దానికి సరయిన చర్య తీసుకోవడం జరిగింది. ఏదయినా బ్లాక్ మార్కెటింగు జరిగినట్లుగా నిర్దిష్టమైన కేసు ఉన్నట్లయితే వారి మీద వెంటనే చర్యతీసుకుంటాము. అలాంటి వారిని ప్రభుత్వము క్షమించదనికూడా మనవి చేస్తున్నాను.

శ్రీ బి. శ్రీరామమూర్తి :—మంత్రిగారు జూలైలో 10 నాటికి మిగతా టెక్సుబుక్సు అన్నీ మార్కెట్ లో ఉంటాయి అన్నారు. సంతోషం. జరిగిన అలస్యం జరిగింది. కాని అలస్యం ఎందుకు జరిగింది, ఇకపైనఆలస్యం జరగకుండ ఉండేందుకు ఏమి చర్యలు తీసుకుంటున్నారో దయచేసి తెలియచేస్తారా ? ఇపుడు చాలా పెద్ద స్టేటుమెంటు ఇచ్చారు. స్టేటుమెంటు వ్రాతపూర్వకంగా ఉన్నపుడు టేబిల్ పైన పెట్టాలని ఒక ఆదేశము ఉన్నది. టేబిల్ మీద పెట్టకుండా ఉండడం సబబా ? యూనివర్సిటీ స్థాయిలో కూడా తెలుగులోనే బోధన జరగాలని చెపుతున్నటువంటి పెద్దలు వారు; అటువంటి పరిస్థితిలో ఇందులో ఏమి టెక్నికల్ మేటర్ గలదని ఇంగ్లీషులో చదవవలసి వచ్చింది ? తెలుగులో ఎందుకు చదవ లేదు ? ఈ విషయములో వారు నియమం ఉల్లంఘించలేదా ? ఇక నోటు బుక్సు విషయంలో కేంద్రప్రభుత్వం పేపరు తక్కువగా సప్లయి చేసినందువలన మేము పుస్తకాలు కూడా తక్కువగా సప్లయిచేయవలసి వచ్చింది అన్నారు. అయితే మీ రిక్వయిర్ మెంటు ఎంత ? అందులో ఎంతవచ్చింది 1500టన్నులు ఏదో చెప్పారు. టోటల్ రిక్వయిర్ మెంటు ఎంత ? ఇదివరకు ఏ మాత్రం ఉండేది. ఇప్పుడు ఏమయినా తగ్గిందా ? ఇప్పుడు అదనముగా మొత్తం రిక్వయిర్ మెంటు తెచ్చుకునేదానికి మీరు ఏమయినా ప్రయత్నం చేశారా ? చేస్తే దయచేసి అది కూడా చెపుతారా ? 

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—టోటల్ రిక్వయిర్ మెంటు 5 వేల టన్నులు మనము అడిగితే ఈ క్వార్టరుకి వారు 1550 టన్నులు ఇచ్చారు. స్టేటుమెంటుకు సంబంధించినంతవరకు ఇంగ్లీషులో చదవడం కాదని తెలిసినప్పటికీ కూడా నేను తప్పనిసరిగా చదవవలసి వచ్చిందని మనవి చేస్తున్నాను. ఎందుకంటే ఈ ప్రశ్న నిన్నకాక మొన్న సాయంకాలము మాత్రమే ఇవ్వడం జరిగింది. సత్వరంగా సమాచారము హవుసుకు ఇవ్వాలనే ఆదుర్దాతో ఈ స్టేట్ మెంటు తయారు చేయడం జరిగింది. వ్యవధి లేనందు వల్ల ఈ స్టేటుమెంటు కాపీలు కూడా తీయడానికి అవకాశం లేక ఇవ్వలేము. కావాలంటే ఈ స్టేటుమెంటు తెలుగులోకి తర్జుమా చేయించి ఈ నెల 30 వ తేదీ, లేక వచ్చే 1 వ తేదీ లోపుగా టేబిల్ మీద పెట్టమంటే పెట్టడానికి, సభ్యులకు అందరికి డిస్ట్రిబ్యూట్ చేయడానికి సిద్ధముగా ఉన్నాము. మీరు అడిగిన ప్రశ్నకు కావలసిన వివరాలు, ఈ విషయంలో ఏ ఒక్కటి దాచకుండా, సాకల్యంగా మీ పరిశీలనకు ఇవ్వదలచుకున్నాము కాబట్టి ఈ స్టేటుమెంటు పెద్దదిగా ఉంది, పొడుగు స్టేటుమెంటు ఇస్తే కోపం పొట్టిది ఇస్తే తప్పు అయితే ఏమి చేయాలి. అధ్యక్షా.

(1) Shortage of nationalised tent books, note books and selling of application forms by private Colleges on higher rates.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—టేబిల్ మీద పెట్టలేదు. అయిపోయింది, ఫరవాలేదు. ఇప్పుడు నాన్ నేషనలైజుడు టెక్స్టు బుక్సు విషయంలో ఈ డిఫికల్టీ వస్తోంది. అందుచేత తక్కిన బుక్సు కూడా నేషనలైజు చేయడానికి ప్రభుత్వం ఏమయినా నిర్ణయం తీసుకుంటుందా ? ఆ రూపములో ఇకపైన ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏమయినా చేస్తారా ?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—శ్రీరామమూర్తిగారికి అన్ని విషయాలు తెలుసు. జూలై 10 వ తేదీలోగా 163 నేషనలైజుడు టెక్స్టు మార్కెట్టుకు రావడం అనేటటువంటిది వాస్తవంగా చెప్పాలంటే ఇది ప్రప్రథమమని మనవి చేస్తున్నాను. ఇంతకు ముందు ఆగష్టు, సెప్టెంబరు ఇంకా అక్టోబరు నెలలలో కూడా పుస్తకాలు రానటువంటి సంఘటనలు ఉన్నాయి. 163 నేషనలైజుడు టెక్స్టు బుక్సులో 153 పుస్తకాలు మార్కెట్లోకి ఇవ్వడం జరిగింది. ఇంకా 10 మాత్రమే రావలసిఉంది. అది కూడా త్రైము బౌండుగా జూలై పదికి ఇస్తామని చెప్పినందుకు ఎప్రిషియేట్ చేస్తారని ఆశిస్తున్నాను. ఇది ఆలస్యంగా జరగలేదు, న్యాయంగా చెప్పాలంటే తొందరగా జరిగింది. వాస్తవంగా ఇప్పుడే కాలేజీలు, స్కూల్సు తెరిచారు. ప్రింటింగు ప్రెస్ కెపాసిటీని బట్టి నైట్ అండ్ డే వర్కు చేస్తున్నారు. ఉన్నటువంటి మెషనరిని మేగ్జిమమ్ ఎఫర్టుతో ఉపయోగించి పనిచేస్తున్నారు కాబట్టి దయచేసి ఎప్రిషియేట్ చేయమని గౌరవసభ్యులను కోరుతున్నాను.

శ్రీ బి. శ్రీరామమూర్తి :—జాతీయం చేయని పుస్తకాల విషయములో ఉన్న ఇబ్బందిని తొలగించడానికి వాటిని కూడా జాతీయం చేస్తారా?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి: —ఈ విషయంలో ఒక సరయిన పద్ధతిని ఏర్పాటు చేయాలి. అవి చాలా కొద్దిగా ఉన్నాయి. వీటి వ్యాపారమంతా గుత్త వ్యాపారస్తుల చేతిలో ఉన్నది. ఇందులో పెద్ద రాకెటింగు జరుగుతున్నది. వీరికి అందుబాటులో లేకుండా ఉండడం కోసం ఒక ఏర్పాటు చేసి సరయిన పథకాన్ని వేసి దాని ప్రకారం చేస్తున్నాము. అవి కూడా జూలై 15, 20 తేదీలలోగా మార్కెట్లోకి వచ్చేలా ప్రయత్నము చేస్తాము. ఈ విషయంలో జాప్యము అవుతోంది. చేయవలసిన ప్రయత్నములన్నీ నిర్దిష్టంగా చేస్తున్నామని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. ఓంకార్ :—జూన్ 13, 15 తేదీలలో స్కూల్సు, కాలేజీలు తెరిచారు. విద్యార్థులు స్కూల్సుకు, కాలేజీలకు హాజరయ్యేనాటికి పుస్తకాలు ఉండాలి. జాతీయం చేసిన టెక్స్టు పుస్తకాలు మార్కెట్లోకి రాలేదు గాని ప్రయివేటు సంస్థలు ప్రచురించిన గైడ్సు, నాన్‌డిటేల్డుతో సహా గైడ్సు మార్కెట్లోకి వచ్చాయి. మన నేషనలైజ్డు బుక్సు మాత్రము రావడం లేదు. వారు అక్కడ ప్రింటుచేసి ఉండవచ్చు. అవి డిస్పాచయి కూడా ఉండవచ్చు. కాని

మార్కెట్లోకి మాత్రము రావడం లేదు. ప్రయివేటు మేనేజిమెంటుకి, ఈ జాతీయం చేసిన పుస్తకాలు ప్రింటు చేసే వారికి మధ్య లోపాయికారిగా బేరము ఏమయినా ఉందా? ఈ రకంగా ఆలస్యమైతే విసుగు పుట్టి అసలు నేషనలైజేషను లేకుండా ఎత్తించడానికి ఏదయినా జరుగుతోందా; పుస్తకాలు గత సంవత్సరం మార్కెట్లోకి అక్టోబరు నెలలో వచ్చాయి. ఈ సంవత్సరం జూలైలోనే అందచేస్తున్నాము అన్నది సరయిన సమాధానము కాదు. అసలు కాలేజీలు, స్కూల్స్ తెరచిన నెలవరకు పుస్తకాలు రాకుండాఉంటే విద్యార్థులు ఎట్లా చదువుకోవాలి. మీరు వారికి మార్కులలో ఏమయినా కన్సెషను ఇస్తున్నారా? ఇంక ఎక్సర్సయిజ్ పుస్తకములు జాజప్తా ప్రింటు చేస్తున్నారు. గత సంవత్సరం ఒక రూపాయి అమ్మిన 200 పేజీల పుస్తకం ఈ సంవత్సరం రూ. 1-55, రూ. 1-75 పైసలని చెప్పి రూ. 2-00 లకు అమ్ముతున్నారు. విద్యాశాఖాధికారులు ఇటువంటివాటిని పట్టుకోడానికి పోలీసులు మద్దతుఇవ్వాలని వైర్లెస్ మెసేజ్ ఇచ్చామని చెప్పారు. అసలు పోలీసులు, అధికారులే ఆ ధరకు కొనుక్కుంటున్నారు. ఇందులో ఏదో కూడుపుఠాణి జరుగుతోంది. సిద్ధారెడ్డి కాలేజీ విషయంలో మేము స్పష్టముగా చెప్పాము. అక్కడ ఎడ్మిషను ఫీజు, దరఖాస్తు ఫారముల ఖరీదు చాలా విపరీతంగా ఉన్నది. లైలా కాలేజీలో కూడా అలాగే ఉన్నది. ఇప్పుడు వీటన్నిటి మీద విచారించి ఈ సమస్యలు పరిష్కారము చేస్తారా?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి:— గౌరవసభ్యులుచెప్పిన గూడుపుఠాణి విషయం నాకు స్వయముగా తెలియదు. గూడుపుఠాణి ఏమయినా ఉన్నట్లుగా వారు నాదృష్టికి తెస్తే దాని కారకులైన వారి మీద చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను నిజంగా నేషనలైజేషన్ చేసిన తరువాత ప్రయివేటు బిజినెస్ ఆ రకంగా ప్రయత్నము చేయడం మామూలుగా ఉండే విషయము ఇది. ఒక వేళ ఏమయినా ఇన్ఫర్మేషన్ తెలిసి ఉంటే అది నా దృష్టికి తెస్తే ఖచ్చితముగా కఠినమైన చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను. ఈ విషయములో ప్రయత్నం ప్రభుత్వమూచేయాలి. ప్రజలూ చేయాలి. తరువాత ఒకరికొకరు సహకరించుకోవాలని ఏమయినా స్పెసిఫిక్ ఇనిస్టెన్సెస్ ఉంటే మొత్తంగా ట్రాప్ చేయడానికి సహకరించాలని గౌరవసభ్యులను కోరుతున్నాను. ఇది ఏ ఒక్కరికి సంబంధించిన విషయం కాదు. అందరికీ సంబంధించిన విషయము కాబట్టి మీ సూచనలన్నిటినీ పరిగణన లోనికి తీసుకుంటామని, తగిన చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను. ప్రింటింగు ప్రెస్ దాని కెపాసిటీని బట్టి పని చేయాలి. అది మిషను. మేగ్జిమమ్ ఎఫర్ట్సు తోటి ఎక్కువ అవర్సు యుటిలైజు చేస్తున్నారు. ఇంకా ఎక్కువగా మెషినరీని తెచ్చుకొని వచ్చే సంవత్సరానికి స్కూల్సు, కాలేజీలు తెరిచేటప్పటికి ఖచ్చితముగా పుస్తకాలు మార్కెట్లో ఉండేటట్లు పూర్తిగా ప్రయత్నము చేస్తాము. గౌరవసభ్యులు చేసిన సమంజసమైన సూచనలన్నిటినీ పరిగణన లోనికి తీసుకుంటామని మనవి చేస్తున్నాను. 10-30 a.m.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :— అధ్యక్షా, 200 పేజీల పుస్తకం న్యాయంగా రూపాయికి అమ్మవలసింది రెండు రూపాయలకు అమ్ముతున్నారు. ఒకచోట, రెండు చోట్ల కాదు, పబ్లిక్‌గా—గుడివాడ, బెజవాడ, గుంటూరు యీ విధంగా చాలా చోట్ల అమ్ముతున్నారు, ఎక్కడనో ఒకచోట యీ విధంగా అమ్ముతుంటే మంత్రిగారు చెప్పింది అర్థం చేసుకోవచ్చు, కాని ప్రతిచోటా యీ విధంగా అమ్ముతున్నారు. విజిలెన్స్ సెల్ వుంది, యాంటి కరప్షన్ బ్యూరో వుంది, సి.ఐ.డి ఎంక్వయిరీ చేయించవచ్చు. ఎక్కడయినా ఒకటి రెండు చోట్ల యిలా జరిగితే అర్థం చేసుకోవచ్చు; నేను రశీదు తీసుకొచ్చి యిస్తాను. 200 పేజీల పుస్తకం రెండు రు.లకు అమ్ముతున్నారు.

శ్రీ బి. వెంకట్రామరెడ్డి:— గౌరవ సభ్యులు రశీదు యిస్తే వారిపై చర్య తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. దానిపై నేను ఓపెన్‌గా స్టేట్‌మెంట్ కూడా యిచ్చాను. ఈ విషయంలో ప్రజల సహకారం కూడా కావాలి. విద్యార్థుల సహకారం కూడా కావాలి. స్టూడెంట్స్ కోఆపరేటివ్ పెట్టుకుంటే వారికి యివ్వడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా వుంది. ప్రైవేట్ బిజినెస్‌ను ఎవాయిడ్ చేసి, యిటువంటి పరిస్థితి రాకుండా చేయడానికి మీ సహకారం పూర్తిగా కావాలని చెబుతున్నాను. మేము ట్రాప్ చెయ్యడానికి సిద్ధంగా వున్నాం. ఇందుకు యాంటి కరప్షన్, విజిలెన్స్ సెల్ వారు రెడీగా వున్నారని మనవిజేస్తున్నాను. మీరు ఇందులో యాక్టివ్‌గా ఇన్‌వాల్వ్ కావాలని కూడా నేను మనవిజేస్తున్నాను.

شری سلطان صلاح الدین اویسی :— میرا مشورہ یہ ہے کہ کاپیاں تیار کرنے کے لئے کاغذات کا کوٹہ پرائیویٹ انڈسٹریز کی بجائے کوآپریٹیو سوسائیٹیز ، سلف امپلائمنٹ اسکیم کے تحت کام کرنے والوں یا سوپر بازار کو دیا جائے تو کافی سہولت ہوگی۔ دوسری بات یہ ہے کہ ہر تعلیمی سال میں نصابی کتابیں بدلتی رہتی ہیں جس کی وجہ سے غریب طلبا کو مشکل و پریشانی درپیش آتی ہے۔ اگر ہر سال کے بجائے پانچ سال میں ایک مرتبہ بدلہ جائے تو مناسب ہوگا۔

Sri B. Venkatram Reddy:—He said that Government should not give to private persons. The Government will not give to private individuals, The Government will supply only to the student Cooperatives, Super Bazars as suggested by the Hon. Member.

Sri S. Jaipal Reddy:—Admittedly there is shortage of exercise note books. Now it is a question of distribution of note books. Would the Govt. consider taking over distribution of note books atleast to avoid blackmarketing. One way of it is to allot certain number of exercise books to various institutions in the State.

Sri B. Venkatram Reddy:—I have already submitted that all the necessary steps ill be taken to ensure proper distribution. If

there is any difficulty and if the Hon. Member gives a note giving his opinion, it will be taken into consideration to see that foolproof system of distribution is there. The Government will make all endeavour in this regard.

re: (2) Notice given by APSRTC Employees Union regarding strike from 29-6-78.

శ్రీ జి. వెంకటస్వామి:—అధ్యక్షా, ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్‌గారు హాస్పిటల్‌లో వున్నారు. అందుచేత వారి తరపున యీ సమాధానం నేను చదువుతున్నాను.

The A.P.S.R.T.C. Employees Union has given notice that their workers would go on strike on 29-6-78 for 24 hours if their demands relating to:

1) if additional D.A. instalment as given by the State Government from 1-4-78

2) payment of ex-gratia at 8.33% (as against 4% already paid).

3) grant of regular pay scales to work-charged employees

4) certain other issues raised by them during Wage Agreement dt. 31-3-1977 and their Memorandum of demands date 1-5 77 are not conceded. Conciliation proceedings held by the Jaint Commissioner of Labour did not result in an agreement. Talks are being continued between the Management and the Union. I am holding a Joint meeting today at 11 A. M. and I am hopeful of a happy settlement. Industrial relations in A. P. S. R. T. C. have been cordial for many yenrs and I am hopeful that all issues will be settled by mutual discussions without causing inconvenience to the travelling public.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, మంత్రిగారు చాలా చక్కగా స్టేట్ మెంటు యిచ్చారు; అందులో కమిట్‌మెంటు ఏమీ లేదు. చాలా బ్రాడ్ మైండెడ్‌గా పెద్ద యూనియన్ పద్ధతిలో చర్చించుకుని, పరిష్కరించుకోవడానికి సిద్ధంగావున్నామని అన్నారు. ఇది యీరోజు జరుగుతుందని కూడా చెప్పారు. ఆ మాత్రం విశ్వాసం ప్రకటించినందుకు సంతోషం, అసలు సమస్య పరిష్కారం శాసనసభలోనే ప్రకటిస్తే మంచిది. బాధ్యత వుంటుంది. సమస్య పరిష్కార మవుతుంది. అడిషనల్ డి.ఎ విషయం; ఆర్.టి.సి కార్మికులకు డి. ఎ. యివ్వడం విషయం యివన్నీ వున్నాయి. ప్రభుత్వోద్యోగులకు డి.ఎ, పెంచేటప్పుడే వీరికి గూడా డి. ఎ. పెంచే అవకాశం వుంది. యాజమాన్యం, కార్మికులు యీ విషయమై చర్చించుకుంటున్నారు; సంప్రదించుకుంటున్నారు. అంగీకారానికి వస్తున్నారు. ఇటువంటి పరిస్థితిలో ప్రభుత్వోద్యోగులతో బాటుగా ఆర్.టి.సి కార్మికులకు కూడా యిది యివ్వవలసి వుంది. తక్షణమే

అంగీకరించి, వారితోబాటుగా వీరికి కూడా యిస్తామని ప్రకటించడం న్యాయం, ధర్మం. ప్రభుత్వ వెంటనే దానిని ప్రకటించాలి. ఇంక, ఎక్స్-గ్రేషియో, బోనసు యిచ్చే సమస్య వుంది. 8.33 నుంచి 4 పర్సెంటు యిస్తున్నారు. మిగతా 4.33 వుంది. దీనిని కేంద్రప్రభుత్వం దేశవ్యాప్తంగా యిస్తామని జనరల్ పాలసీగా అంగీకరిస్తున్నారు. ఈ విషయంలో కూడా భేదాభిప్రాయంలేదు. కాబట్టి, కొంత సమయం పడితే పట్టవచ్చు కొన్ని లక్షలు ఖర్చు కావచ్చు, దీనిని కూడా ఇస్తామని ప్రకటిస్తే మంచిది. ఆర్.టి.సి బహుళ పరిశ్రమ. ఇవి ప్రాబ్లెమ్స్ ఆఫ్ ప్రొగ్రెస్, ప్రాబ్లెమ్స్ ఆఫ్ డెవలప్‌మెంటు కాబట్టి వీటిని పరిష్కరించడానికి అంతా సహకరించాలి. ఆర్.టి.సి కార్మికులు, ఉద్యోగులు భాగస్వాములు కావాలంటే చిత్తశుద్ధితో వారు పాల్గొనాలంటే వారి యీ కనీస సమస్యలు పరిష్కరించాలి. 8.33 ని వెంటనే ప్రకటించాలి, అలాగే, వర్క్‌చార్జిడ్ విషయంలో సాధ్యమైనంతత్వరగా మన రాష్ట్రిజాబితా నుండి దీనిని తొలగించాలి. వర్క్‌చార్జెడ్, ఎన్. ఎమ్. ఆర్. వున్నాయి. మూడు, నాలుగు మాసాలు కాదు అయిదారు సంవత్సరాలు, పది సంవత్సరాలబాటు వీరు యీ విధంగానే వుంటున్నారు. రెండు మూడు సంవత్సరాలుదాటితే వీరిని రెగ్యులరైజ్ చేసి, వారికి వేతనం, సెలవులు, బోనసు మొదలయిన సౌకర్యాలన్నీ కలగజేయవలసివుంది. ఈనాడు వీరి సంఖ్య రోజూ పెరుగుతున్నది. అలాగే మూడు మాసాలలైము తీసుకుని మిగతా సమస్యలన్నీ పరిష్కరించండి. ముఖ్యంగా, యీ డి.ఎ. ఎక్స్ గ్రేషియో 8.33 యిచ్చే విషయంలో ఏ మాత్రం ఆలస్యం చేయకుండా, తాత్సారం చేయకుండా, ఆలోచిద్దాం, చూద్దాం అనే సాంప్రదాయ పద్ధతికాకుండా, ఇది పెద్ద పరిశ్రమ కాబట్టి, బాగా నడుస్తున్న పరిశ్రమ కాబట్టి, వీరి విషయంలో దీనిని వెంటనే ప్రకటించవలసిందిగా కోరుతున్నాను. ఐతే దీనికి సంబంధించి అనేక విమర్శలు ఉన్నాయి. ఏ విమర్శలు చేసినప్పటికి దీనిని బాగా వృద్ధిచేయాలనే తప్ప మరేమీ కాదు. ప్రభుత్వం తమ బాధ్యతగా ఈ సమస్యను పరిష్కారం చేసి కార్మికుల సమ్మెను నివారించాలని ఒక్క రోజు సమ్మె చేసినప్పటికి కలిగే లక్షల నష్టాన్ని నివారించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

10-40 a.m. శ్రీ ఎమ్. ఓంకార్ :— అధ్యక్షా, రాజేశ్వరరావుగారు చెప్పిన విషయాల్లోనికి పోవడం లేదు. ప్రభుత్వం కార్మిక వర్గం కోసం నిర్ణయించిన వేతనాలు, డిఏలు ప్రవేటు యాజమానులు అమలు చేయాలని వత్తిడిచేస్తున్నప్పుడు ప్రభుత్వ యాజమాన్యం క్రింద ఉండే సంస్థలలోనేనె నా వాటిని అమలు చేయడం చాలా అవసరమే కాకుండా ఆదర్శంగా కూడా ఉంటుంది. ఈ సంస్థ లాభప్రదంగా నడుస్తున్నది. శుభం. ఇంకా లాభప్రదం కావాలని మా ఆశయం. వేస్టేజి మొదలైన లోటుపాట్లను తగ్గించుకుంటే ఇంకా లాభప్రదంగా ఉంటుంది దొంగతనాలు, అపహరణలు జరుగుతున్న సందర్భాలలో రిపోర్టులు ఇచ్చినప్పటికి చర్య తీసుకోడం జరుగడం లేదు. అటువంటి వాటిని ఆపితే లాభం పెరుగుతుంది. కార్మికుల కోర్కెలు తీర్చవచ్చును. ప్రభుత్వం తమ సంస్థలలో కార్మికులకు అమలు చేసిన

నాడు అది ఆదర్శంగా ఉండడమే కాకుండా ప్రవేటు వారిపై వత్తిడి చేసి ఆక్షేపణలు చేయగలుగుతారు.

శ్రీ జి. వెంకటస్వామి — ట్రాన్స్‌పోర్టు మంత్రిగారి తరపున సమాధానం చదివాను. కార్మికమంత్రిగా నోటీసు ఇవ్వగానే మీటింగు పెట్టడం జరిగింది. ఈ రోజు 11 గంటలకు మేనేజిమెంటు, ట్రేడు యూనియను ప్రతినిధులను పిలవడం జరిగింది. రాజేశ్వరరావుగారు చెప్పిన సమస్యలు చర్చ చేయడం జరుగుతుంది. ఇంతవరకు ఆర్‌టిసి మేనేజిమెంటు ఫెయిర్ మేనేజిమెంటుగా ఉంటూ కార్మికుల కోర్కెలు కన్సిడర్ చేసుకుంటూనే వచ్చారు ఈ సారి ఇట్లా చేసారేమి అని సవాలు చేస్తే మాకు నష్టం వచ్చినందువల్ల డిఏ చేయలేకపోయాం అన్నారు. ఈ రోజు 11 గంటలకు సమాధానం పూర్తి కాకపోతే రేపు మాట్లాడవచ్చును ఈ విషయం సంతృప్తికరంగా పరిష్కారం కాగలదని నాకు పూర్తి నమ్మకం ఉంది. ఇదే సమాధానంతో నేను ముగిస్తాను.

శ్రీ ఎమ్. చెన్నారెడ్డి :- అధ్యక్షా, తమ అనుమతితో శాసన సభా రూలు 337ను ఈ పూటకు సస్పెండ్ చేయడానికి సభవారు అంగీకరించాలని మోషను ప్రవేశపెడుతున్నాను. దీనివల్ల ఈ సాయంత్రం నాలుగున్నర గంటలకు మన రాష్ట్రపతి ఎసెంబ్లీ కౌన్సిలు సభ్యులను ఇక్కడ సమావేశపరచి ఎడ్రెస్ చేయడానికి వీలవుతుందని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :— సభవారు మోషన్ ఆమోదించారని ప్రకటిస్తున్నాను.

## Calling Attention to matters of urgent public importance- re - (1) Scarcity of Drinking water in Nellore District

పంచాయతిరాజ్ శాఖ మంత్రి శ్రీ ఎం. బాగారెడ్డి :- రాష్ట్రంలోని, ఇతర జిల్లాలలోవలె, నెల్లూరు జిల్లాలోని కొన్ని గ్రామాలలో మంచినీటి ఎద్దడి వున్నది

ఈ సమస్యను పరిష్కరించటం కోసం, అరు సూత్రాల పథకాల క్రింద, రక్షిత నీటి సరఫరా పథకాలు 1974-75లో ఏడు, 1975-76లో ఆరు. 1976-77లో మూడు- వీటన్నిటి కోసం రూ 18.3 లక్షలు స మకూర్చబడింది. ముంగమూరు, తురిమెర్ల, కోటగాట్ల. తిప్పగుంట పాలెం, ఏకసిరి మజరా లోనే పాటిమిట్ట, బంగారుపేట, మిట్టపాలెం సంతదాసుల పల్లె, చంబడిపాలెం, మెట్టు, చిల్లకూరు, కాపులూరు, గుణుపూడు, మోపూరు, బూర్ల వారిపాలెం, బసపాలెం, తిపుళ్ళపూడి,- ఈ 16 వూళ్ళ గురించి రక్షిత నీటి సరఫరా పథకాలు 16 మంజూరు అయ్యాయి. వీటిలో ఇంతవరకు మిట్టపాలెం పథకం మాత్రమే (ఈ నెలలో) పూర్తి అయింది, సంతదాసులపల్లి, చంబడిపాలెం గ్రామాలు మరియు తిప్పగుంట పాలెంలలో సింగిల్ పాయింటు పంపిణీ సౌకర్యంతోటి, మరో రెండు పథకాలు మరో పక్షం రోజులలో పూర్తి కాగలవని ఆశిస్తున్నాము. మిగతా పథకాలు 1979 మార్చి చివరకు పూర్తి అవుతాయి.

తిప్పగుంటు పాలెం మిట్టపాలెం, మెట్టు, తురిమర్ల- గ్రామ పంచాయతీలు తమ తమ వాటా విరాళాలు చెల్లించాయి. ఈపథకాల కోసం పంచాయతీలు

తమ తమ వాటా విరాళాలు ముందుగా చెల్లించాలని, ఈ పథకాలను మంజూరు చేసే ముందు షరతు విధించబడింది. ఆ షరతు ప్రకారంగా, మిగతా 12 గ్రామ పంచాయతీలు అవసరమైన విరాళాలను ఇంకా అందజేయలేదు. కాపులూరు, సంతదాసులపల్లి, చండిపాలెం, బూర్లవారిపాలెం, బుసపాలెం, తీపుల డి — ఈ గ్రామాల విషయంలో శాసనసభ్యులు శ్రీ ఎన్. శ్రీనివాసులు రెడ్డి చేసిన విన్నపాన్ని, జిల్లా కలెక్టరు పంచాయతీరాజ్ చీఫ్ ఇంజనీరు అందచేసిన ప్రతిపాదనను దృష్టిలో వుంచుకొని, ఆ పంచాయతీలు అందజేయవలసిన విరాళాన్ని పూర్తిగా గాని, కొంతగా గాని చెల్లించనవసరం లేకుండా ప్రభుత్వం 1977లో, మినహాయించింది.

ఆ తర్వాత ఈ పథకాలగురించి ఎన్నిసార్లు టెండర్లు పిలిచినప్పటికి ఎవరూ ముందుకు రాకపోవటంతో వీటిలో చాల పథకాల పని సాగకుండా వున్నది. కాపులూరుకు సంబంధించిన టెండర్లు ఈ నెలలో అందాయి. బంగారుపేట విషయంలో, జగంపల్లి చెరువును వనరుగా వినియోగించుకోటానికి ఆ వూరివారే అభ్యంతరం పెట్టారు, తర్వాత ఈ సమస్య పరిష్కారం అయింది. దీనికి టెండర్లు పంపుకోటానికి 29-6-78, కడపటి తేదీగా నిర్ణయించబడింది.

జిల్లాలో 15-6-78 తేదీనాటికి 1047 బోరింగు బావులు వున్నాయి. అందులో ప్రస్తుతం 891 బావులు పనిచేస్తున్నాయి. జిల్లాలో వున్న రెండ రిగ్గులతోటి, అవసరమైన వూళ్లలో ఇంకా 26 బావులు. 111 బోరింగు బావులు మంజూరు అయ్యాయి. 26-6-78 తేదీనాటికి 28 బోరింగు బావుల పని పూర్తి అయింది. మిగిలిన వాటి పని వేగిరం చేయబడింది. ఇదివరకే 972 బోరింగు బావులకు చేతి పంపులు అమర్చారు. మిగతా వాటికి చేతిపంపులు అమర్చే పని కొనసాగుతున్నది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— హాండ్ బోర్స్ చెడిపోయాయి. 75 శాతం రిపేర్సుకు కూడా వీలులేకుండా పోయాయి. అనేక గ్రామాలలో బావులు త్రవ్వవలసి ఉంది. టెండర్లు రాలేదు అన్నారు టెండర్లు రాకపోతే డిపార్టుమెంటు చేత ఎగ్జిక్యూట్ చేయిస్తారా? వెంటనే స్కీములు పూర్తి చేయించే ఏర్పాటు. చేస్తారా?

శ్రీ ఎమ్. బాగారెడ్డి :- బోర్ వెల్స్ పనిచేయడం లేదనే విషయం చాలా జిల్లాలకు సంబంధించి ప్రభుత్వ దృష్టికి వచ్చింది. ప్రతి పంచాయతీ సమితికి 50 బోర్ వెల్స్ ఉంటే ఒక మెకానిక్ చొప్పున 100 బోర్ వెల్స్ ఉంటే ఇద్దరు చొప్పున అప్పాయింట్ చేసాము కొన్ని చోట్ల హాండ్స్ లేనందున కలెక్టర్లు కొందరిని సెలక్ట్ చేసి ట్రైనింగ్ ఇప్పిస్తున్నారు. ఈ మెకానిక్స్ బిడివో కంట్రోలులో ఉంటారు. రిపేర్సుకు సంబంధించి శ్రీనివాసులు రెడ్డి గారు చెప్పింది కరెక్ట్. రిపేర్సు జరగడం లేదు. టెండర్లకు కంట్రాక్టర్లు రావటం లేదంటే వారి సహకారం కావాలి. కంట్రాక్టర్లు రాకపోయినప్పటికి ఏ తీరుగానైనా పని పూర్తి చేయాలని మా అభిప్రాయం.

శ్రీ జి. అచ్చన్న :— మెకానికల్ డివైసెస్‌కి కూడ లొంగని కొన్ని బోర్ వెల్స్ వున్నాయి. వాటిని రిప్లేస్ చేస్తారా ?

శ్రీ యం. బాగారెడ్డి :— బోర్‌వెల్స్ రెండు విధాలు. రిపేరబుల్, ఇర్రిపేరబుల్ ఇర్రిపేరబుల్‌గా వున్నవాటిని వదలి వేరే స్థలములో వేసుకోవలసి వస్తుంది. దాన్ని గురించి ఆలోచిస్తాము. 10-50 a. m.

re ; SCARCITY OF DRINKING WATER IN NELLORE TOWN

Sri M. Venkaiah Naidu :—Sir, I call the attention of the Minister for Municipal Administration regarding the scarcity of drinking water in Nellore Town.

మునిసిపలు పరిపాలనాశాఖ మంత్రి (శ్రీ వి. నాగేశ్వరరావు) :— నెల్లూరు మునిసిపాలిటిలో ఇప్పుడు రోజుకు 32 లక్షల గ్యాలన్ల మంచి నీరు సరఫరా అవుతున్నది. పట్టణ జనాభా 1,34,000 మందికి, రోజుకు తలసరి 24 గ్యాలన్ల చొప్పున నీరు సరఫరా అవుతున్నది. అనేక ఇతర మునిసిపాలిటీల కన్నా ఇక్కడ ఎక్కువగా నీరు సరఫరా అవుతున్నది.

ఇప్పటి నీటి సరఫరా పరిస్థితిని మెరుగు పరచటం కోసం. ఇంకా రోజుకు 20 లక్షల గ్యాలన్ల నీరు సరఫరా చేసే పథకం రూపొందించబడింది. దీనికి రు. 17.90 లక్షల ఖర్చు అవుతుందని అంచనా, ఈ పథకానికి దిగువ తెలిపిన విధంగా పైకం సమకూర్చు కోవాలని తల పెట్టబడింది.

| | |
|---|---|
| మునిసిపాలిటీ విరాళం | రు. 6.00 లక్షలు |
| జీవిత భీమా సంస్థ ఇచ్చే అప్పు | రు 1[illegible].90 ,, |
| | రు. 17.90 లక్షలు |

ప్రజారోగ్య శాఖ చీఫ్ ఇంజనీరు ఈ పథకాన్ని పరిపాలనా పరమైన మంజూరు కోసం, ప్రభుత్వానికి అందజేశారు మునిసి పాలిటీ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా, దానికి మంజూరు చేయబోయే ఋణాలను తిర్చే స్తోమత దానికి వున్నదా లేదో నివేదించవలసిందిగా మునిసిపలు పరిపాలనాశాఖ డైరెక్టరును కోరటం జరిగింది. డైరెక్టరు నివేదిక ప్రభుత్వానికి ఇటీవలే అందింది. మునిసిపాలిటీకి ఋణాలను తిరిగి చెల్లించే స్తోమత వున్నదని, ఈ పథకానికి పాలనా సంబంధమైన ఆమోదం ఇవ్వవచ్చునని సిఫార్సు చేస్తూ, ఆ డైరెక్టరు నివేదిక పంపారు. ప్రభుత్వం ఈ పథకానికి పరిపాలనా ఆమోదం యిచ్చేందుకు చర్య తీసుకొంటున్నది.

నెల్లూరు మునిసిపలిటీ నుండి మరో రు. 40 లక్షల అంచనా మంజూరుకు సంబంధించిన ప్రతిపాదన రావలసి వున్నది. ఈ ప్రదిపాదన ఇన్వెస్టిగేషనులో వుంది. ఈ పథకము సూపరింటెండింగ్ ఇంజనీరుచేత దర్యాప్తు చేయించి ఖర్చు భరించడానికి సిద్ధముగా వున్నట్లు ఒక తీర్మానము చేయాలని మునిసిపాలిటీని కోరారు. ఆ దర్యాప్తు ఖర్చుభరించడానికి తీర్మానము మునిసిపాలిటీ పంపించిన మునిసిపాలిటీ పంపించిన తరువాత 40 లక్షల పథకం తీసుకొంటాము. నెల్లూరు

పట్టణములోను, చుట్టుప్రక్కల వున్న స్లమ్ ఏరియాస్ లోను సరఫరా చేయడాని ఈ రెండు పథకాలను త్వరలో పూర్తి చేయడానికి చర్య తీసుకుంటాము.

శ్రీ యం. వెంకయ్యనాయుడు:— అధ్యక్షా, నెల్లూరు పట్టణ జనాభా దృష్ట్యా మిగతా మునిసిపాలిటీలకన్న నెల్లూరు పట్టణములో నీటి సరఫరా పరిస్థితి మెరుగుగా వుందని మంత్రిగారు చెబుతున్నారు. నేను అక్కడ వుండేవాణ్ణి కాబట్టి అక్కడి పరిస్థితి నాకు బాగా తెలుసు. అంటే మిగతా మునిసిపాలిటీలలో పరిస్థితి యింకా దుర్భరంగా వున్నట్లు అర్థమవుతున్నది. సుమారు 32 లక్షల గ్యాలన్ల నీరు సరఫరా చేస్తూంటే స్థానికముగా వున్న రాజకీయపార్టీలు ప్రదర్శనలు జరపడము, రిలే నిరాహార దీక్షలు కొనసాగించడము ఎందుకు వస్తున్నది ? మునిసిపాలిటీ 18 లక్షల రూపాయల పథకాన్ని ప్రభుత్వానికి పంపినది. 40 లక్షల రూపాయల పథకాన్ని ప్రభుత్వానికి పంపించి చాలా రోజులైనది. మునిసిపల్ వైద్యశాఖవారు విచారణ జరుపుతున్నట్లు, వారు రిపోర్టు యిచ్చిన తరువాత చర్య తీసుకుంటామని అన్నారు. ఆ రిపోర్టు ప్రభుత్వానికి అందినది. వాటికి ప్రభుత్వము ఆమోదము తెలుపకపోవుటవల్ల ఇప్పటికి గౌతమీనగర్, అంబేద్కర్ నగర్, ముస్లిమ్ ఏరియాలలోను బలహీనవర్గాలు నివశించే కాలనీలలోను సరియైన ట్యాప్ కనెక్షన్స్‌ని యివ్వడం లేదు. కమీషనరును కలిసి కొన్ని స్థలాలలో నీటి యిబ్బంది ఎక్కువగా వుందని కనెక్షన్స్ యివ్వాలంటే వున్న వారికే నీరు సప్లయి చేయలేకపోతున్నాము, కొత్త కనెక్షన్స్ ఎక్కడ యిస్తాము, యివ్వలేమని, కొత్త స్కీములు వస్తే తప్ప కొత్తగా యివ్వలేమని మునిసిపల్ కమీషనరు చెప్పడం జరిగింది. పెన్న నదిలో ఒక ప్రక్క మట్టి పేరుకుపోవుటవల్ల నీరు పైభాగానికి పోతున్నది. నోర్ చేన నీరు రావడం లేదు. ఆ మట్టిని తొలగించి నీరు తీసుకుపోయే పథకాలు పంపించారు 18 లక్షల ఖర్చుతో. 20 లక్షల గ్యాలన్ల నీరు సరఫరా చేస్తామన్నారు. మునిసిపాలిటీ పంపించిన స్కీముకు ప్రభుత్వము ఆమోదము తెల్పాలి. రెండు రోజులు వర్షాలు పడినాయి. ఇప్పుడు మరల ఎండలు కాస్తున్నాయి. ఆ ప్రాంతం నుంచి వచ్చిన వారిని అడిగితే ఇంకా మంచి నీటి కొరత అట్లాగే వుందని చెప్పారు. మార్క్సిస్ట్ పార్టీవారు, జనతా పార్టీ వారుమంచినీటి కోసము ఆందోళన చేస్తున్నారు. రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ లెవల్‌లో 18 లక్షల స్కీమును శాంక్షను చేస్తారు. టెండర్స్ పిలవాలి. పని ప్రారంభించాలి. అది అంతా పూర్తి అయ్యేనాటికి కొంతకాలము పడుతుంది. వచ్చే ఎండాకాలానికయినా నీటి కొరత లేకుండా చర్యలు వెంటనే తీసుకోవాలని, కొత్త కనెక్షన్స్ యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ కె. వెంకట సుబ్బారెడ్డి (నెల్లూరు):—అధ్యక్షా, వెంకయ్యనాయుడు గారు చెప్పినట్లు నెల్లూరు పట్టణములో మంచి నీటి కొరత ఈనాటిది కాదు. గత 5, 6 సం. ల నుంచి ఇదే మాట చెబుతూ ఇవే స్కీములు వల్లే వేస్తున్నారు కనీసము ఉన్న నీటిని సక్రమముగా ప్రజలకు అందుబాటులో వుంచే ఇంజనీరింగ్ స్కిల్‌లో లోపము వుంది. పాత పైపు లైన్ వుంది. కొత్త లైన్ వేశారు పాత పైప్ లైనులో నీరు వచ్చినపుడు పురుగులు వస్తున్నాయి. కొన్ని ప్రాంతాలలో

వీధికుళాయిలలో నీరు రావడం లేదు. వెంగళరావునగర్, బాలాజీనగర్‌లలో నీటి కొరత ఎక్కువగా వుంది. గత సం. రం. వెంగళరావునగర్‌లో మూడున్నర లక్షలు ఖర్చుపెట్టి పైపులైన్ వేశారు దానికి ఎదురుగా గాంధి నగర్ కాలనీ వుంది. ఈ కాలనీస్‌లో పేదవారు వుంటున్నారు. ఈ కాలనీలలో బావులైనా త్రవ్వాలని కలెక్టరును, కమీషనరును కోరడం జరిగింది 9 బావులు శాంక్షన్ చేశారు. 30 అడుగులు పోతే గాని నీరు వచ్చే అవకాశము లేదు. ఇప్పటివరకు అతీగతీ లేదు. ఉన్న టాప్స్ పైప్ తగిలించి పత్తితే చట్టుప్రక్కల వారికి త్రాగే నీరు కూడా రాదు. వచ్చే ఎండకాలము నాటికైనా 18 లక్షల రూ. ల స్కీమును పూర్తి చేస్తే బాగుంటుంది. ప్రతి ఎండాకాలములో ఏటిలో పాయలు తీయడానికి రూ.50,000 లు ఖర్చు పెడుతున్నారు. అయిదు సంవత్సరాలకు పూర్వం పది లక్షలతో సమగ్రమైన పథకం వేసి వుంటే నీటి కొరత వుండేది కాదు. ఇప్పటికైనా 18 లక్షల ఎస్టిమేటును మంజూరు చేసి పని ప్రారంభించి వచ్చే ఎండాకాలంలోపు పూర్తి చేసేట్లుగా వెంటనే అర్డర్ పాస్ చేయాలని కోరుతున్నాను

శ్రీ వి. నాగేశ్వరావు: — శ్రీ వెంకయ్యనాయుడు గారు రెండు పథ కాల గురించి చెప్పారు. మొదటిది 18 లక్షం పథకం ఎప్రూవ్ అయింది. కొద్ది రోజుల్లోనే మంజూరు చేసి అమలు చేయడానికి నెల్లూరు మునిసిపాలిటికి పంపటం జరుగుతుంది. రెండవ పథకం చేపట్టటం జరుగుతుంది. సుబ్బారెడ్డిగారు చెప్పినట్లు పైపులైన్స్‌లో లోపాలు వున్నాయి. వాటిని నివరించటానికి కూడా తొందరగా చర్యలు తీసుకుంటాము. వారు చేసిన సూచనలన్నిటిని దృష్టిలో పెట్టుకొని నీరు సరఫరా చేయటానికి వున్న అవకాశాలన్నీ పరిశీలించి ఎక్స్‌టెన్షన్ ఏరియాలకు కూడా సరఫరా చేయటానికి ప్రయత్నిస్తామని మనవిచేస్తున్నాను. 11-00a.m.

మిస్టర్ స్పీకర్:— తొమ్మిది బావులు శాంక్షన్ చేశారు కదా. ఇంత వరకూ ఏమీ త్రవ్వలేదా?

శ్రీ వి. నాగేశ్వరరావు:— త్రవ్వించటానికి చర్యలు తీసుకుంటాము.

శ్రీ యం. వెంకయ్యనాయుడు:— మునిసిపాలిటీలో కమీషనర్ పరిపాలన సాగుతున్నది. వెనుకబడిన వర్గాలు గల కాలనీలకు ముందు ప్రైయారిటీ ఇచ్చి చేయాలని కమీషనర్ గారికి అదేశాలు ఇస్తారా?

శ్రీ వి. నాగేశ్వరరావు:— ఆలాగే. ఆలోచిస్తాము.

## PAPERS LAID ON THE TABLE

### Notifications under sub-section (2) of Sec. 69 A.P.P.S. & Z.P. Act, 1959.

Sri M. Baga Reddy : —Sir, I beg to lay on the Table a copy in each of the follow ng notifications with which certain rules or amend ment to rules have been made as required under sub-section (2) of section 69 of the A.P. Panchayat Samithis and Zilla Parishads Act, 1959

| S. No, | Reference to the G.O. and date with which the Notification has been published in the A.P. Gazette. | Reference to the Gazette and date |
|---|---|---|
| 1. | G.O.Ms. No. 170, Panchayati Raj (Samithi-I) Department dated 10-2-1978. | Published at pages 102-106 of Supplement to Part-I of Andhra Pradesh Gazette (Issue No. 8) Dt. 9-3-1978. |
| 2. | G.O.Ms.No. 202, Panchayati Raj (Samithi-I) Department Dated 12-4-1978. | Published at pages 262-263 of Part-I of Andhra Pradesh Gazette (Issue No. II. dated 23-3-1978. |
| 3. | G.O.Ms.No. 483, Panchayati Raj (Samithi-I) Department, Dt. 2-5-1978 | Published at pages 1-3 of the Rules Supplement to Part-VII of the Andhra Pradesh Gazette (issue No. 9) dated 1-6-1978. |

Appropriation Account 1976-77

Sri G. Rajaram:—Sir, I beg to lay on the Table a copy in each of the Appropriation Accounts 1976-77, Finance Accounts 1976-77 and the Report of the Comptroller and Auditor General of India for the year 1976-77 (civil) and Revenue Receipts of the Government of Andhra Pradesh as required under Clause (2) of Article 151 of the Constitution of India,

Report of the Comptroller and Auditor General of Inida

(2) Sir, I beg to lay on the Table a copy of the Report of the Comptroller and Auditor General of India for the year 1976-77 (Commercial) of the Governmsnt of Andhra Pradesh under Clause (2) of Article 151 of the Constitution of India.

Annual accountes of A.P.S.E.B.

(3) Sir, I beg to lay on the Table a copy of the Annual Account of the Andhra Pradesh State Electricity Board together with the Audit Report thereon for the year 1976-77, as required under sub-section 5 (a) of Section 69 or the Electricity (Supply) Act, 1948.

Annual Administration Report of A.P.S.E.B.

(4) Sir, I beg to lay on the Table a copy of the Annual Administration Report of the Andhra Padesh State Electricity Board for the year 1976-77 as required under Sub-section (1) of Section 75 of the Electricity (Supply) Act, 1948.

Mr. Speaker:— Papers laid on the table.

Papers Placed On The Table.

Decisions of the Business Advisory Committee

Sri P. Ganga Reddy:—Sir, on behalf of the Chief Minister, I beg to place on the Table a copy of the Report of the decisions of the Business Advisory Committee at its meeting held on 27-6-1978.

Mr. Speaker:—Papers placed.

Government Motions.

(1) Approval of the draft amendment to Rules. under Cotton Transport Act, 1923.

Sri Y. Venkat Rao:—Sir, I beg to move:—

'That in pursuance of section 8 of the Cotton Transport Act, 1923 the following draft amendmen- to the Rules published as per the Food and Agriculture Department Notification dated 7th Decembert 1950 at pages 575-583 of the Rules supplement to part I of the Fort St. George Gazette dated the 26th December, 1950, which it is proposed to make in exercise of the powers conferred by section 7 of the Cotton Transport Act, 1923 (Central Act III of 19723) be approved,

Draft Amendment.

In the said rules:

In rule 3 (ii) for the words "Secretary, Indian Central Cotton Committee" the words "to the issuing authority'' shall be substituted".

Mr. Speaker:—Motion moqed The vuestion is:—

"That in pursuance of Section 8 of the Cotton Transport Act, 1923 the following draft amendment to the Rules published as per the Pood and Agriculture Department Notification dated 7th December, 1950 at pages 275-583 of the Rules Supplement to Part of the Fort St. George Gazette dated ihe 26th December' 1950, which it is proposed to make in exercise of the powers conferred by Section 7 of the Cotton Transport Act, 1923 (Central Act III of 1923) be approved."

Draft Amendment.

In the said rules;

In rule 3 (ii) for the words "Secretary, Indian Central Cotton Committee", the words "to the issuing authoriry" shall be substituted".

The motion was adopted.

(2) Approval of the State Legislature to empower the A.P. State Electricity Board to have on loan up to Rs. 250 crores.

The Minister for Finance (Sri G. Rajaram):—Sir I beg to move:

"Whereas the Andhra Pradesh State Electricity Board constituted under section 5 of the Electricity (Supply) Act, 1948 (Central Act 54 of 1948), is empowered under Section 65 of the Act to borrow any sum required for the purposes of the Act subject to a maximum for the purposes of the Act subjement with the approval of the State Legislative Assembly fixes a higher maximum amount;

And whereas the State Government with the approvalof the Andhra Pradesh Legislative Assembly have fixed under section 65 aforesaid, on different occasions, commencing from December 1962, different amounts, as maxima upto which the Electricity Board could borrow;

And whereas the State Government with the approval of the Andhra Pradesh State Legislative Assembly have last fixed in August, 1974 the said maximum amount at once hundred and seventy crores of rupees;

And whereas the State Government have considered it necessary that the borrowing limit of one hundred and seventy crores of rupees aforesaid should be raised further to two hundred and fifty crores of rupees;

And whereas it appears to this Assembly to be desirable that the State Government should fix a higher maximum amount of two hundered and fifty crores of rupees.

Now, therefore, in pursuance of sub-section (3) of section 65 of the Electricity (Supply) Act, 1948 (Central Act 54 of 1948), the Andhra Pradesh State Legislative Assembly hereby approves that the State Government shall fix two hundered and fifty crores of rupees as the maximum amount which the Andhra Pradesh State Electricity Board may at any time have on loan under sub-section (1) of that section."

Sri E. Ayyapu Reddy :— Sir, we just request the Hon'ble Minister to let us know why this maximum amount revision is called for.

11-20 a.m శ్రీ జి. రాజారాం — అధ్యక్షా, రాష్ట్ర విద్యుత్ సంస్థ నిర్మాణం చేయడములో గల వుద్దేశం తమకు తెలును. ప్రభుత్వ లోన్సు ఎవేలబుల్ గా వుండవు అని బయట రిసోర్సెస్ నుండి తీసుకోడానికి బారోయింగ్ లిమిట్ యిస్తూ వచ్చాము. ఎలక్ట్రిసిటి బోర్డు కార్యక్రమాలు నిర్వహించడానికి డబ్బు అవసరం. ఈ డబ్బును బ్యాంకింగ్ యినిస్టిట్యూషన్సు నుండి మిగతా వారి నుండి బారో చేస్తూ కార్యనిర్వాహణ చేస్తూ వస్తున్నాము. 1962లో మొదట 10 కోట్ల రూపాయలతో మొదలు అయింది. చిన్నగా చిన్నగా రాష్ట్ర శాసనసభ పెంచుతూ వచ్చింది. 64లో 170 కోట్ల వరకు పెంచాము. ఈనాడు అనేక కార్యక్రమాలు

వున్నవి. అందుకని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేసింది. రాష్ట్ర విద్యుత్ సంస్థ డిబెంచర్స్ ద్వారా లోన్స్ ద్వారా బారో చేయడానికి రిజర్వు బ్యాంకు వారు అనుమతించారు. అత్యవసరము ఎందుకు వచ్చిందంటే జూలై - అగస్టులోనే బారో యింగు చేయవలసి వస్తుంది. అందుకని యీ శాసనసభలోనే చేస్తే బాగుంటుంది. ఆఫ్టర్ ఆల్ పబ్లిక్ బారోయింగ్.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:— ఎవరి నుండి బారో చేస్తున్నారు?

శ్రీ జి. రాజారాం:— ప్రజల నుండి కాదు. బ్యాంకుల నుండి ఎల్. ఐ. సి. నుండి.

శ్రీ పి. సుబ్బయ్య:— అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైనటువంటి అమెండు మెంటు. 250 కోట్ల రూపాయల బారోయింగ్ అడిగారు. ఇవ్వవలసిందే. కాని యీ సందర్భములో కొన్ని ముఖ్యమైనటువంటి సమస్యల గురించి ప్రభుత్వాన్ని, ఎలక్ట్రిసిటీ బోర్డును, రెంటిని కలిపి అడుగ వలసిన సమయం వచ్చింది. బోర్డువారు, మాకు సర్వాధికారము వుందని ప్రభుత్వము ఏదైనా అడిగినప్పటికి కూడా చేయ నటువంటి ఘటనలు వున్నవి. అలాంటి సందర్భములో మినిస్టరుగారు సరైనటు వంటి చర్యలు తీసుకొని ప్రజలకు సంబంధించిన కార్యక్రమాలను అమలు జరపాలి కరువుతో బాధపడే ప్రాంతాలలో నోషనల్ డిస్కనక్షన్స్ పేరుతో లక్షల రూపా యల పెనాల్టీ విధించారు. పదేపదే మంత్రిగారి దృష్టికి తెచ్చాము. రాయలసీమ శాసన సభ్యులందరము కలసి ముఖ్యమంత్రిగారిని కలిశాము. పవరు మినిష్టరు గారిని కలశాము. ప్రజా సంఘాలు అన్ని కలసి నోషనల్ డిస్కనక్షన్సు తీసి వేయాలని చెబితే మంత్రి గారు బోర్డువారికి చెబితే బోర్డువారు క్రిందివారికి వుత్తర్వులు జారీ చేయరు. నోషనల్ డిస్కనక్షన్సుకు సంబంధించిన పెనాల్టీస్ రద్దు కావాలి. మంత్రిగారు సమాధానము చెప్పాలి. రెండవది, మీటర్సు గురించి. మీటర్సు బిగింపుకు సంబంధించి రైతులు బాధ్యులు ఎట్లా అవుతారు? ఆ బాధ్యతను తప్పనిసరిగా ఎలక్ట్రిసిటీ బోర్డు తీసుకోవాలి. ఎగుడుదిగుడుగా వుండి కరంటు వచ్చినప్పుడు అవి కాలిపోతే రైతులను బాధ్యులు చేయడం ఏమి న్యాయం? మీటర్సు బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలి. మా సంప్రదింపులలో వారు ఒప్పుకున్నారు. కాని అమలు జరగలేదు. పోతే రాయలసీయలో తెలంగా ణాలో ఎక్కడైతే నీటి ఎద్దడి వుందో అక్కడ డిఫిరెన్సియల్ రేట్సు అనులు పరచుమని చెప్పాము. ఆ ప్రాంతాలలో చాలా లోతుగా త్రవ్వితే గాని బావుల్లో నీరు రాదు. రెండు మూడు ఎకరాల పారుదల చేసుకోవడమే చాలా కష్టం. కరువు ప్రాంతాలవారికి, అందుకని డిఫరెంటు ట్రీటుమెంటు వుండడం సబబు, న్యాయం. కాని ప్రభుత్వమువారు ఆలోచన చేయడంలో బోర్డు వ్యతిరేకిస్తున్నది. ప్రభుత్వము దానికి అనుకూలంగా వున్నట్లు తోస్తున్నది. మెట్ట ప్రాంతాలకు సంబంధించినంత వరకు గ్రామాలలో కరంటు యివ్వాలంటే కరువు పరిస్థితులదృష్ట్యా 12.5 గిట్టుబాటు ధర అనేది వుండకూడదు. రాష్ట్రములో

కరువు ప్రాంతాలుగా డిక్లేరుచేయబడినచోట 12.5 గిట్టుబాటు ధర అనే నిమిత్తం లేకుండా యిచ్చి రైతాంగాన్ని ఆదుకోవలసిన అవసరం వుంది. ప్రభుత్వం యీ సమస్యలన్నింటిని సక్రమంగా ఆలోచన చేయాలి. పోతే కలక్షన్స్ విషయం, ఎలక్ట్రిసిటి బోర్డు సిబ్బంది హెచ్చుతగ్గులు వసూలు చేయడం గురించి అడిగినా సమాధానం రావడం లేదు. గిద్దలూరులో రైతుల నుండి వసూలు చేసినటువంటి మొత్తాలకు మళ్ళీ డిమాండు నోటీసులు జారీ చేసారు. అయిదారు సంవత్సరాల క్రిందటివాటికి నోటీసులు యిస్తూ 21 రోజుల గడవు యిస్తూ ఫ్యూజులు తీసి వేస్తున్నారు. అయిదారు సంవత్సరాల ఎరియర్సు ఎట్లా పెట్టారు అని అడిగి కలక్టరు, పై అధికారుల దృష్టికి తీసుకువస్తే ఆపు చేశారు. వసూలు విషయంలో సిబ్బంది చేస్తున్నటువంటిది యింతా అంతా కాదు. వారిని చెక్ చేయాలి. మంత్రి గారితో చర్చించినప్పుడు గ్రామసీమలలో వారికి అ. దుబాటులో వుండే విధముగా కలక్షన్ ఏజన్సీస్‌ను నెలకొల్పుతామన్నారు. ఇంతవరకు అమలు కాలేదు. అది ఏమైందో మంత్రిగారు సెలవు యివ్వాలి. అన్నింటికంటే ప్రధానమైన అంశం. మీకు బోర్డుపైన అజ్మాయిషీ వుందా? లేక కేవలం ఫండ్సు ట్రాన్స్‌ఫరు చేయడమేనా? చట్టాన్ని మీరు సవరిస్తారా లేదా అని అడుగుతున్నాను 1905 లో తయారు చేయబడిన చట్టం. ఆ చట్టాన్ని సవరించకుండా ఉన్నటువంటి ఉక్కు చట్టముతోనే రాష్ట్రములో కరువు ప్రాంతాలలో బాధపడ్డే రైతులను ఆదుకోలేరు అందుకని చట్టములో మార్పులు తీసుకురావాలి. అవి అన్ని చేస్తామంటే 250 కోట్లే గాదు అ తకంటే ఎక్కువ లిమిటు పెట్టినా తప్పకుండా అంగీకరిస్తాము. అలా చేయకపోతే మీరు దుబారా చేసినట్లుగా రైతులకు న్యాయం చేయనట్లుగా వారి సమస్యలు పరిష్కారం చేయనట్లుగా భావించబడుతుంది. అందుకని వారి సమస్యలను పరిష్కారం చేయడానికి ముందుకు రండి అని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

(Mr. Deputy Speaker in the Chair)

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—పబ్లిక్ నుండి లోన్సు అంటే కష్టం.

శ్రీ జి. రాజారాం: —పబ్లిక్ నుండి కాదు. ఫైనాన్సియల్ యినిస్టిట్యూషన్సు నుండి.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—ఫైనాన్సియల్ యినిస్టిట్యూషన్సు దగ్గర రేటు ఆఫ్ యింటరెస్ట్ 12 పర్సంటు కంటే తక్కువ వుండదు. దానికి బదులు I Want to make a suggestion. ఎక్కువ లాభాలు పొందే కంజ్యూమర్స్ క్లాస్ ఒకటి వుంది. Big industrialists are there. ఆ యిండస్ట్రీస్ స్టార్టు చేసినప్పుడు చెప్పలేము గాని Now they are made good. సినిమా థియేటర్సు ఓనర్సు, బిగ్ హోటలియర్సు, యిలాంటి కంజ్యూమర్స్ క్లాసు నుండి కంపల్సరీగా 6 నుండి 8 పర్సంటు యింటరెస్టు యిస్తూ తీసుకోవచ్చు. వ్యాపార సరళిలో ప్రతివాదు చేస్తున్నారు. The Board is also a statutory body.

పెద్ద కంపెనీలు కూడ ఏజంట్సునుండి 6 పర్సంటు చొప్పున డిపాజిట్సు తీసుకుంటున్నాయి. ఇలాంటి సవరణలు తీసుకువచ్చి రిచ్ అండ్ ప్రాస్పరస్ కంజ్యూమర్స్ వద్ద నుండి ఎందుకు చీపర్ రేటు యింటరెస్టు వేరింగ్ బిట్వీన్ 6 టు 9 పర్సంటు చొప్పున డిపాజిట్సు కలక్టు చేయరు ?

శ్రీ బి. నిరంజనరావు (మల్లేశ్వరం) :— అధ్యక్షా, మంత్రిగారు పెద్ద మొత్తాన్ని కోరుతున్నారు. ఇవ్వవలసిందే. మంత్రిగారి దృష్టికి తెచ్చాము. కృష్ణా జిల్లాలో 9.10 తాలూకాలు వుంటే 8 తాలూకాలలో 40 పర్సంటు కూడా కాలేదు. నా నియోజకవర్గములో 32 పర్సంటు మాత్రం అయింది. స్టేటు యావరేజ్ 50 పర్సంటు వుంది. ఉప్పెన ప్రాంతం దివి తాలూకాలో 18 లక్షలతో ఎలక్ట్రిఫికేషను స్కీము సాంక్షన్ చేసినట్లు తెలుస్తున్నది. అలాంటప్పుడు బందరు తాలూకాలో ఉప్పెన ప్రాంతం వున్నది రీజినల్ డిస్పారిటీ వుండకుండా చూడాలని కోరుతున్నాను. ఒక జిల్లాలో తాలూకాకు యింత వ్యత్యాసము వుంటే మీరు ప్రజల నుండి బ్యాంకుల నుండి డబ్బు కోరుతున్నప్పుడు ఒక్కొక్క శాసన సభ్యుడిని రెండు వూర్లకు వుత్తరాలు వ్రాయమని మంత్రిగారు చెప్పారు. ఏమని వ్రాసేది, కోపం వచ్చి నేను వ్రాయలేదు. అందుకని రీజినల్ యింబాలెన్సస్ లేకుండా చూడాలని కోరుతున్నాను,

* శ్రీ కొరటాల సత్యనారాయణ (రేపల్లె):—అధ్యక్షా, ఈ సంస్థ ప్రజలకు చాలా ముఖ్యమైనటువంటిది. ఈ సంస్థకు అదనంగా మంజూరు అడిగితే ఇవ్వవలసిందే. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న రైతాంగం ఏవిధంగా ఆందోళన పడుతున్నదీ ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తాను. రాష్ట్రంలో తుఫానులు వర్షాభావంవల్ల పంటలుపోయి రైతాంగం చాలా నష్టపడిన సంగతి ప్రభుత్వానికి తెలుసు. ఈ సందర్భంలో ఎలక్ట్రిసిటి బోర్డువారు రైతాంగాన్ని కెపాసిటర్సు బిగించమని—ఫలానా సమయంలో బిగించమని లేకపోతే జూన్ నెల నుంచి వచ్చే బిల్లులలో 5 శాతం సర్ ఛార్జి కట్టవలసి ఉంటుందని అంటున్నారు. మొత్తము రాష్ట్రంలో ఉన్న పంపుసెట్లకు, మీటర్సుకు కెపాసిటర్సు బిగించమని అన్నారు. ఈ నాడు కెపాసిటరు బిగించాలి అంటే ప్రతి మీటరుకు 400, 500 రూ.లు పెట్టుబడి పెట్టాలి. ఇప్పుడు రైతులకు పంటలు చేతికివచ్చే సమయం కాదు. ఇప్పుడు బిగించకపోతే మొదట 5 శాతం, జూన్ నెలలో బిల్లుకు 10 శాతం, ఆ తరువాత 15 శాతం అని ఈ రకంగా పర్సంటేజి పెంచుకుంటూ పోతున్నది ఎలక్ట్రిసిటీ బోర్డు. ఈ కెపాసిటర్సువల్ల రైతాంగానికి ఏమైనా ప్రయోజనం ఉందా అంటే ఏమీ లేదు. ప్రభుత్వం విద్యుత్ సరఫరాను రెగ్యులేట్ చేయడానికి అనుకుంటే ప్రభుత్వమే దానికి అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలి తప్ప రైతాంగంమీద తను మోయవలసిన భారం వేయడము న్యాయము కాదు. మంచిది కాదు. అయినా ఇప్పుడే పెనాల్టీలు విధించడానికి పూనుకొంటున్నది అది కూడా సరైనది కాదు. అందువల్ల మంత్రిగారు ఈ విషయంలో ఆలోచించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. కరెంటు బిల్లుల విషయంలో మంత్రివర్గం ఒక 11-20 a.m.

నిర్ణయం తీసుకున్నదని చెబుతున్నారు. పంటలు వచ్చినప్పుడే సంవత్సరానికి ఒక సారి కాని రెండు సార్లు కాని కరెంటు బిల్లులు వసూలు చేస్తారని అంటున్నారు. ఇప్పుడు నెలసరి వసూలు చేస్తున్నారు. కాబట్టి కనీసం ఇప్పుడు నవంబరు, డిశంబరువరకు ఈ బిల్లులను వాయిదా వేసి పంటలు వచ్చినప్పుడు రైతులు చెల్లించే అవకాశాన్ని కలుగచేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. బి. చెన్నమల్లప్ప (రాయదుర్గ్):—అధ్యక్షా, రాయలసీమలో అనంతపురం జిల్లా వెనుకబడినదని అందరికి తెలిసినదే. అనంతపురం జిల్లాలో పోయిన నెల 15 వ తేదీన విపరీతమైన గాలి వచ్చి కరెంటు స్థంభాలు పడిపోయాయి. సరసరి వేసే సమయంలో 15 రోజులు కరెంటు సరఫరా చేయలేదు. అచ్చటి స్టాఫ్ అశ్రద్ధవల్ల రైతులు దెబ్బతిన్నారు. హౌసు కనెక్షను అనుకోండి, అగ్రికల్చర్‌కు అనుకోండి, ఇండస్ట్రీస్‌కు అనుకోండి - దేనికైనా కరెంటు అడిగితే రెమ్యూనరేషన్ అనే పదం అడ్డు వస్తున్నది. కాబట్టి అనంతపురం జిల్లాకు ఈ రెమ్యూనరేషన్ అనేది లేకుండా చూడాలని కోరుతూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ సి. జంగారెడ్డి (ప్యాంపేట) :— నిన్ననే మేము ఎలక్ట్రిసిటీ బోర్డు చైర్మన్ గారితో ఒక రిప్రజెంటేషను ఇచ్చే సమయంలో మాట్లాడాను. ఒక్కొక్కప్పుడు ఎలక్ట్రిసిటీ బోర్డు కమర్షియల్ ఆర్గనైజేషన్ అంటారు. అది పబ్లిక్ సెక్టారులో ఉంది కనుక గవర్నమెంటుది అంటారు. దాని తీరుతెన్నులు చూస్తే అది కరెంటు అమ్మకు నేటటువంటిది. వారు వ్యాపారం చేసుకొనడానికి వచ్చినటువంటి వారు. వ్యాపారం చేసుకొనడానికి వచ్చినవారు వంకాయలు అమ్ముకొనడానికి తరాజు పెట్టుకొని రావాలి. కాని తరాజు మనలను తెచ్చుకోమని అంటారు. మన తరాజుతో మన ఇంటి దగ్గరకు వచ్చి అమ్ముతాము అంటారు. మీటర్సు మనం కొనుక్కోవాలి. తుఫానువచ్చి, గాలివచ్చి మీటర్సు పడిపోతే మనం మీటరు ఛార్జి క్రింద 120 రు.లు కడితే కాని కనెక్షను ఇవ్వము అంటారు. కొన్ని సందర్భాలలో మీటరు సీల్ పోతే 4,5 వేల రు.లు జరిమానా వేస్తారు. అద్దం పోతే జురుమానా అంటారు. ఈ విధంగా రైతును దొంగ, దొంగ అంటూ ఇంజనీర్లు, అసిస్టెంటు ఇంజనీర్లు దబాయిస్తున్నారు. సీళ్ళు దొంగతనాలు జరిగితే ప్రభుత్వ అధికారి, ఎలక్ట్రిసిటీ బోర్డు అధికారి తనిఖీ చేసినప్పుడు సీలు ఉండదా ? 6 నెలలు తరువాత మీరు దొంగతనం చేసారని 5 వేల రు.లు జురుమానా ఎట్లా వేస్తారు? యూనిట్స్ ప్రకారం లెక్కవేసి 50 రు.లు విస్‌డం ఫీజు అని, 25 రు.లు ఇంకొక ఫీజు అని రైతులను పీల్చి పిప్పి చేయడానికి ఉద్యోగస్థులు ప్రయత్నం చేస్తున్నారు. రీకనెక్షను అంటే 50 శాతం కట్టమంటారు. ఇక ఎలక్ట్రిసిటీ బోర్డువారు రైతులను ఏ విధంగా ఆదుకొంటున్నారో అర్థం కావడం లేదు. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా పంపుసెట్లకు 3,4 పైసలు తగ్గించి ఇస్తున్నారు. రైతులకు పండించిన ధాన్యానికి ఈనాడు గిట్టుబాటు ధర లభించుచున్నదా అంటే లభించడం లేదు. కాబట్టి కరెంటు విషయంలో ఉన్న సాధకబాధకాలను ప్రభుత్వం గమనించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ డి. చిన్నమల్లయ్య (ఇందుర్తి) :—అధ్యక్షా, రైతు ఒక బావికి కరెంటు మోటారు మంజూరు చేయించుకోవాలంటే ఎన్నో లంచాలు చెల్లించుకోవలసి ఉంటున్నది. డిపార్టుమెంటులో బిల్లు కలెక్టర్సు తగినంతమంది లేకపోవడం వల్ల బిల్సును ఒకేసారి వసూలు చేస్తున్నారు. డిపార్టుమెంటువారు బిల్లు కలెక్టర్సును సరిగా పెట్టరు. పెట్టినా వారి పరిమితికన్నా ఎక్కువ పని అప్పగించడంవల్ల బిల్సును కలెక్టు చేయలేక వదలిపెట్టినవి ఉన్నాయి. నా నియోజకవర్గంలో కరువు తాండవించింది. కాబట్టి అటువంటి ప్రాంతంలో రెమిషను ఇచ్చేట్లు చూడాలని కోరుతున్నాను. హుసనాబాద్ సెంటరులో నాలుగు మాసాల నుంచి జూనియర్ ఇంజనీరు లేడు. మేము వెళ్ళి అడిగితే అక్కడ గందరగోళం జరిగింది. అందుచేత అక్కడ ఎవరూ లేరని అంటున్నారు. ఇంతకుముందు ఉన్నటువంటి ఆయన రైతాంగం దగ్గరనుంచి డబ్బు తీసుకొని పని చేయకపోతే తిరగబడ్డారు. అప్పుడు ఆయన ట్రాన్స్‌ఫర్ చేయించుకొని వెళ్ళిపోయాడు. నేను రేవతిగారి దగ్గరకు వెళ్ళి రెండు సార్లు ఫోన్ చేయించి ఎవరినో వేయిస్తే అక్కడికి ఎవరూ రావడం లేదు. అది మంత్రిగారు గమనించాలని కోరుతున్నాను. నా నియోజక వర్గంలో దాదాపు 40 గ్రామాలకు కరెంటు లేదు. అది వెనుకబడిన ప్రాంతమని ఒక క్లస్టర్ స్కీము ఇచ్చారు. అది 3 సంవత్సరాలనుంచి ఢిల్లీకి హైదరాబాద్‌కు తిరుగుతున్నది. ఆ క్లస్టర్ స్కీము మాట ఎత్తడం లేదు. దానిలో ఎంతో జాప్యం జరుగుతున్నది. ఈ విధంగా జాప్యం జరుగకుండా ఉండుటకు చక్కని మార్గం ఏర్పాటు చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. ఎస్. ఎన్. రెడ్డి:— అధ్యక్షా, పురపాలక సంఘాలలో చాలా 11-30 a. m.
చోట్ల లైట్లు వెలిగించడానికి కొన్ని ఇబ్బందులు ఎదురౌతున్నాయి. మునిసిపాలిటి లన్నీ ఎలక్ట్రిసిటీ బోర్డువారికి అవుట్ రేట్ కాంట్రిబ్యూషన్ చెల్లించాలని ఎలక్ట్రిసిటీబోర్డువారు ఒత్తిడి చేస్తున్నారు. పురపాలక సంఘంవారు ఎలక్ట్రిసిటీ బోర్డు వారికి డబ్బు చెల్లిస్తూ ఉండేవారు. కాని ప్రభుత్వంవారు ఒక జీ.వో. పాస్ చేసారు. వారు వాలంటరీ లోస్ కాంట్రిబూషన్ కాని అవుట్ రేట్ కాంట్రిబ్యూషన్ కాని ఎలక్ట్రిసిటీ బోర్డుకు చెల్లించవలసిన అవసరం లేదని ఆ జీ. వో.లో ఉంది. కాని ఎలక్ట్రిసిటీ బోర్డు అధికారులు పి.ఎల్.సి. కట్టకపోతే, అవుట్ రేట్ కాంట్రిబ్యూషన్ కట్టకపోతే కరెంటుఇవ్వము అని చాలాస్పష్టంగా చెబుతున్నారు. అందుచేత పురపాలక సంఘాలలో అదనంగా లైట్స్ వేయడానికిగాని లైన్సు వేయడానికిగానీ అవకాశం లేకుండా పోయింది. ప్రభుత్వం పాస్‌చేసిన జీ.ఓ. ను ఎలక్ట్రిసిటి బోర్డువారు అమలు చేయకపోతే డిపార్టుమెంటువారుగాని మంత్రిగారు గానీ ఏమి చేస్తున్నారు. అర్థంకాదు. విశాఖపట్టణానికి పురపాలక శాఖా మంత్రిగారు వచ్చినప్పుడు ఆ జి. ఓ. చూపించి దానిలోని విషయాలు తెలియ జేశాము. పురపాలక సంఘాలు ఎంత అభివృద్ధికావాలో అంత అభివృద్ధికాలేదు. 5 సంవత్సరాల నుంచీ లైట్స్ వెలగడంలేదు. మరో 5 సంవత్సరాలకు కూడా

లైట్లు వెలిగే పరిస్థితి లేదు. మంత్రిగారు శ్రద్ధ తీసుకొని ప్రభుత్వం ఇచ్చిన జి. ఓ. ను ఎలక్ట్రిసిటీ బోర్డువారు అమలు పరిచేటట్లు చూడాలని కోరుతున్నాను. ఆ జి. ఓలో మరో విషయం ఉంది. ఎలక్ట్రిసిటీ ఫిక్సస్ బిగించినప్పుడు దాని ఎస్టిమేటెడ్ కాస్టు 5 సంవత్సరాలలో పూర్తి అయిపోతుంది. పూర్తి అయిన తరువాత మునిసిపాలిటీవారు తిరిగి డబ్బు చెల్లించవలసిన అవసరంలేదు. కానీ ఆ జి.ఓ. ను మన్నించకుండా ఎలక్ట్రిసిటీ బోర్డువారు ఆ డబ్బు తిరిగి చెల్లించమని కోరుతున్నాను. దానివల్ల మునిసిపాలిటీలకు చాలా నష్టం వస్తున్నది. మునిసిపాలిటీలలో లైటు వెలిగించడానికి ఎలాంటి అవకాశం లేకుండా పోతోంది. ఎక్కడైతే ఎక్స్టెండెడ్ ఏరియాస్‌తో 5, 6 సంవత్సరాలబట్టి కూడా లైట్స్ వెలిగించే పరిస్థితి లేకుండా పోయిందో అక్కడ లైట్సు వేయడానికి వీలు లేకుండా ఉన్నది. ప్రభుత్వంవారు ఇచ్చిన జి. ఓ ను ఎలక్ట్రిసిటీ బోర్డువారు మన్నించక పోతే తప్పు. దానిని అమలు చేయించాలని కోరుతున్నాను.

ఒక గౌరవ సభ్యుడు :— అధ్యక్షా, విద్యుచ్ఛక్తి బోర్డువారు అడిగిన ఈ బారోయింగ్ కెపాసిటీ ఇవ్వవలసిందే. దానితోబాటు విద్యుత్ బోర్డులో ప్రజలకు జరుగుతున్న కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఇక్కడ ఇచ్చిన రిపోర్టు ప్రకారం గ్రామాలలో దాదాపు 29 వేల గ్రామాలకు విద్యుచ్ఛక్తి ఇచ్చాము అన్నారు.

ఈ విద్యుచ్ఛక్తి ఇవ్వడం అంటే గ్రామం వరకు విద్యుచ్ఛక్తి తీసుకువచ్చి అక్కడ ట్రాన్స్‌ఫార్మర్ పెట్టి తరువాత మూడేళ్ళకు ఒరిజనల్ స్కీమ్‌లో సేంక్షన్ అయినవారికి ఇవ్వడం జరగడం లేదు. అది మాత్రం ఎలక్ట్రిఫైడ్ గ్రామం క్రింద ట్రీట్ చేస్తున్నారు. ఈ సంవత్సరం మంజూరైన ఎస్టిమేట్స్‌లో 20 బావులు మంజూరైతే వచ్చే సంవత్సరం వరకు ధర పెరిగిపోవడంబట్టి ఒరిజినల్ స్కీములో మంజూరైన వారికి కూడా ఇంతవరకు ఎవరికీ దొరకడంలేదు. ఏ సంవత్సరంలో మంజూరై వచ్చినవి ఆ సంవత్సరంలోనే పూర్తి చేయాలి. 3 సంవత్సరాలంటే రైతులకు ఇబ్బంది జరగడం, అధికార్లు వాళ్ళ మీద పెత్తనం చెలాయించే అవకాశం ఉంటుంది. మెటీరియల్ విషయంలో పోయిన సంవత్సరం మంజూరైన వాటిని మాత్రం ఈ సంవత్సరం మెటీరియల్ ఇవ్వడం జరుగుతున్నది. పోయిన సంవత్సరం మాజిల్లాకు 2 కోట్లు మంజూరు చేశారు. ఇప్పుడే మెటీరియల్ ఇవ్వడం జరుగుతున్నది. టెలిఫోన్ డిపార్టుమెంటులో లాగా ముందు మెటీరియల్ కొని తరువాత పని ప్రారంభిస్తే బాగుంటుంది. లంబాడీలకు, హరిజనులకు రు. 4,600 వరకు అవకాశము ఉంది. వారికి స్పెషల్ గ్యారంటీ యిస్తే యిస్తాము అంటున్నారు. అట్లా కాకుండా వారికి స్పెషల్ గ్యారంటీ లేకుండా యిచ్చేట్లు మంత్రిగారు హామీ ఇవ్వాలని కోరుతున్నాను. గ్రామ పంచాయితీలకు వీధి దీపాలు యివ్వడం జరిగింది. ప్రతి బల్బుకు రు. 2 లు మైంటినెన్సు చార్జెస్ వసూలు చేస్తున్నారు. మా ఇంట్లో నేను 20 బల్బులు పెట్టుకున్నాకూడా రు. 5 లే వేస్తారు మైంటినెన్స్ చార్జెస్.

వీధి దీపాలకు గ్రామ పంచాయితీలు 20 బల్బులు వేసుకుంటే నెలకు రు. 40 లు పడుతున్నది. గ్రామ పంచాయితీలమీద బరువు ఎక్కువ పడుతున్నది, ఈ విషయం కూడా మంత్రిగారు పరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ జి. వి. రత్తయ్య (మంగళగిరి) :—అధ్యక్షా, అప్పు తీసుకుంటాము 11-40 a.m. అన్నారు, సంతోషమే. అప్పు చాలా యిస్తారు చిన్న బ్యాంకు గ్రామంలో పెడితే 50 లక్షలు, కోటి రూ. లు డిపాజిట్ చేస్తున్నారు. కాస్త రీజనబుల్ రేటు ఇప్పించండి. ఇటీవలి కాలంలో డిపార్టుమెంటువారు రేటు చాలా పెంచారు. రెండు వంతులు, మూడు వంతులు పెంచారు. 15, 20 సంవత్సరాల నుంచి ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటువారు ఫ్యాక్టరీలదగ్గర గాని, వాలెంటరీగా గాని లోన్సు తీసుకున్న దానికి 6 శాతం యిస్తున్నారు. విద్యుచ్ఛక్తిమీద రేటు పెంచుతున్నారు. కనుక వడ్డీ రేటును పెంచాలని కోరుతున్నాను. కమర్షియల్ బ్యాంక్సు లోన్సు డ్రా చేయడానికి 8 శాతం 9 శాతం పెట్టినట్లు ఉదారంగా పెడితే ఎన్ని కోట్లు కావాలన్నా వస్తాయి. ఆ డబ్బు వస్తే చాలాచోట్ల లైన్సు వేయడానికి వీలుంటుంది. ఇప్పుడు లైన్సు పెరగడంలేదు. కనెక్షన్సు గత 10 సంవత్సరాలకన్నా 10 రెట్లు పెరిగాయి. బావులకు, బోర్ వెల్స్‌కు పెట్టిన మోటార్సు కాలిపోతున్నాయి. సమ్మర్‌లో అయితే రెండు దఫాలుకూడా కాలిపోతున్నాయి. సంవత్సరానికి ప్రతి రైతుకు 400, 500 అవుతున్నది. ట్రాన్స్‌ఫార్మర్స్ కెపాసిటీ పెంచడానికి వాటర్ రిసోర్సెస్ ఉన్నచోట్ల చూడాలని కోరుతున్నాను. చిన్న పంచాయితీలకు వీధి దీపాలు పెడితే వారికి వచ్చే ఆదాయంలో 70 శాతం ఈ బిల్సు క్రిందే పోతున్నది. అది తగ్గిస్తే బాగుంటుంది. ప్రజలదగ్గర తీసుకునే యీ లోన్సుకు 9 శాతం రేటు అన్నా యివ్వాలని కోరుతున్నాను

శ్రీ ఎస్. ఆళ్వారుదాసు :—అధ్యక్షా, ఎన్.ఎస్.ఆర్. రెడ్డిగారు రిఫర్ చేసిన జి.ఓ.ఎమ్.ఎస్. నెం. 964 తే. 30-12-1976 లో మునిసిపాలిటీలు వాలెంటరీ కంట్రిబ్యూషన్ యివ్వవలసిన అవసరం లేదని పోల్సు షిఫ్టు చేసినప్పుడు రు. 50 ల కన్నా ఎక్కువ యివ్వనక్కరలేదని, లైట్సుకు కట్టే రెంటు రికూప్ అయిపోతే యింక కట్టనక్కరలేదని ఉంది. ఈ మూడూకూడా విద్యుత్ బోర్డు అమలుపరచడం లేదు. క్రొత్త ప్రదేశాలలో వేయమని మేము అడుగుతాము, మునిసిపల్‌వారు కంట్రిబ్యూషన్ యిస్తే ఆడిట్ అబ్జక్షన్ వస్తుంది అంటారు. కంట్రిబ్యూషన్ లేకుండా వీరు యివ్వరు. అభివృద్ధి చెందుతున్న విశాఖపట్టణంలో అభివృద్ధి ఆగిపోయింది. దీనిని మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చారు. వారు చూస్తాము అన్నారు. త్వరగా చేయమని కోరుతున్నాను. కె.జి. ఆసుపత్రిలో లోడ్ ఎక్కువ అయిపోయింది. ట్రాన్స్‌ఫార్మర్స్ ఇంకా పెట్టాలి అంటున్నారు. నాలుగేళ్ళనుంచి ఈ పరిస్థితి ఉన్నది. క్రిందటి సంవత్సరంలో హాట్ వేవ్‌లో పేషెంట్సు ఎండదెబ్బ తగిలి బాధలు పడ్డారు. కార్డియాలజీ డిపార్టుమెంటులో ఉన్న మెషీన్సు ఎయిర్ కూలర్సు లేక పాడయిపోయాయి దాని విషయం వెంటనే చర్య తీసుకోవాలి. 250 కోట్ల రూ. లు లోన్ తీసుకోడానికి అధికారం కావాలని అన్నారు తప్పకుండా ఇవ్వాలి. ఎందుకంటే అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు కాబట్టి.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి:—అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు అప్పు అడుగుతున్నారు. చాలా సంతోషం. ఈ విద్యుచ్ఛక్తి డిపార్టుమెంటులో ఏ డిపార్టుమెంటులోనూ లేనటువంటి పక్షపాతము, దుర్వినియోగము, లంచగొండితనమూ ఉన్నాయి నేను ఉదాహరణకు చెపుతాను హరిజనవాడలకు, వెనుకబడిన తరగతులు, బలహీన వర్గాలు ఉన్న వాడలకు దీపాలు ఇస్తున్నామని చెపుతారు. కాని నిజముగా హరిజనవాడలకు పోయి చూచినట్లయితే దీపాలు ఉండవు. అక్కడ ఇవ్వరు. హరిజనవాడలకు ఇవ్వకుండా వేరే వారికి దీపాలు ఇస్తారు. దానిని ఎవాయిడ్ చేస్తారు. నేను కావాలంటే 20 హరిజనవాడలు చెపుతాను. చింతలచెరువనే గ్రామములో విద్యుచ్ఛక్తి ఇచ్చారు. 200 స్తంభాలు వేశారు. కాని విద్యుచ్ఛక్తి గ్రామానికి రాలేదు. హరిజనవాడకు రాలేదు. ఒక భూస్వామి ఇంటికి ఇచ్చారు. దీనిని మనము గమనించవలసి ఉన్నది. బలహీనవర్గాలు, హరిజనులు ఉండే వాడలకు ఒక్క దీపము కూడా లేదు. కాని ఒక భూస్వామి ఇంటికి దీపము ఉన్నది. అట్లానే చందాపురము గ్రామాంలో హరిజనవాడకు ఒక్క దీపము కూడా లేదు. అక్కడి సర్పంచి ఇంటికి 200 స్తంభాలు వేసి దీపము ఇచ్చారు. అట్లానే సికింద్రాపురములో జరిగింది. ఈ విషయం మనము అర్థము చేసుకోవలసిన అవసరం ఉన్నది ఈ డిపార్టుమెంటులో లంచగొండితనం విపరీతంగా పెరిగిపోయింది. గ్రామాలకు కరెంటు కావాలంటే ఒక స్తంభానికి వెయ్యిరూపాయలు ఇవ్వాలి. లేకపోతే రాదు. కాని మన ప్రభుత్వము వారు బలహీనవర్గాలు, హరిజనులు ఉండే వాడలకు విద్యుచ్ఛక్తి ఇస్తున్నామని చెపుతున్నారు. మంత్రిగారు కూడా చెపుతున్నారు. కాని గ్రామాలలోకి వెళ్ళి యథార్థముగా చూచినట్లయితే అది పక్షపాతముతోటి, లంచగొండితనము తోటి జరుగుతోంది. లంచగొండితనం పెరిగిపోయింది. దీని గురించి ప్రభుత్వము ఏమి ఆలోచిస్తున్నదీ గుర్తించవలసిన అవసరం ఉంది. గ్రామాలకు దీపాలు ఇచ్చేటప్పుడు ఎవరినీ విచారించకుండా పక్షపాతముతో జె. ఇ. చుట్టాలు ఉన్న గ్రామాలకు మాత్రమే విద్యుచ్ఛక్తి తీసుకుపోతున్నారు. ఆ గ్రామాలకే మొదట దొరుకుతుంది ఈ విషయం పరిశీలించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. మంత్రిగారు ఈ విషయము ఆలోచించాలి. ఈ పక్షపాతం, దుర్వినియోగము, లంచగొండితనం నిర్మూలించడానికి చర్యలు తీసుకొని మొట్టమొదట గ్రామాలలో హరిజనవాడలకు విద్యుచ్ఛక్తి ఇవ్వకుండా వేరే వారికి ఇవ్వకూడదనే నిర్ణయము తీసుకోవాలని మనవిచేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ సి. హెచ్. వెంకట శేషారెడ్డి (సర్వేపల్లి):— అధ్యక్షా, సామాన్యముగా గ్రామాలలో ఈ విద్యుచ్ఛక్తి సాంక్షను చేసేటప్పుడు ముఖ్యంగా హరిజనవాడలకు సంపూర్ణముగా ఇవ్వడం లేదు. నెల్లూరు జిల్లాకు సంబంధించినంతవరకు 800 గ్రామాలకు ఇచ్చారు కాని ప్రక్కనే ఉన్న హరిజన, గిరిజన వాడలకు మాత్రము ఈనాటికి ఇవ్వలేదు. పేద ప్రజల అభివృద్ధికి కట్టుబడిన ఈ ప్రభుత్వం హరిజనవాడలకు, గిరిజనవాడలకు, గ్రామాలకు ముందుగా ఇస్తామనేటటువంటి

ఆలోచన చేయమని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. అత్యంత కీలకమైన ఈ విద్యుచ్ఛక్తి శాఖలో పోస్టింగులు లేవు. పోస్టులు సాంక్షను కాలేదనే ఉద్దేశముతో నెలల తరబడి లైనుమేనుల పోస్టులు పూర్తిచేయకుండా ఖాళీగా ఉంచడం జరిగింది దీని వల్ల గ్రామాలలో చాలా అసౌకర్యం కలుగుతుంది. పోస్టులు శాంక్షను విషయంలో ఈ శాఖ సమగ్రమైన సాంక్షను చేయవలసినదిగా మంత్రిగారిని పార్థిస్తున్నాను. రైతులకు బావులకు కనక్షనులు కావాలంటే చాలా ఇబ్బంది పడవలసి వస్తోంది. కొంత మొత్తము చెల్లించనిదే పనులు కావడం లేదు. ఈ కనక్షనులు సులభతరం చేయడానికి ఆలోచనచేయవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. వెంకట్రావు (నూజివీడు):— ఈ మొత్తము జనరల్ పాయింట్స్ కాకుండా ఇప్పుడు మంత్రిగారు బారో చేయడానికి పర్మిషను అడిగినప్పుడు మేము కూడా కొన్ని కండిషనులు పెట్టడం మంచిదేమో. మనము పవర్ విషయంలో సర్‌ప్లెస్‌లో ఉన్నాము. అప్పుడే ఇది రియల్ సర్‌ప్లెస్ కాదు. పవర్ సప్లయి మనము మేగ్జిమమ్ ఉపయోగించుకుంటే కాని ఇది రియల్ సర్‌ప్లెస్ అనడానికి వీలులేదు. అనేక గ్రామాలకు పవర్ ఇవ్వవలసిన అవసరం ఉంది. ఇప్పుడు ఉన్న పొజిషన్ అయితే మొత్తము మనకు సరిపోతుంది. కాని భవిష్యత్తులో కూడా మన అవసరాలు చూచుకుంటే మనము రియల్ సర్‌ప్లెస్ ఉంటామనే ఫీలింగు మనకు ఉంది. అందుకని మంత్రిగారికి మనవి చేసేదేమంటే పూర్వం నుండి ఎవకి కయినా పంపుసెట్ కావాలంటే పన్నెండున్నర శాతం బేసిస్ మీద రెమ్యూన రేషన్ చూసేవారు. ఒక వెల్ దగ్గరకు లైనుఇవ్వడానికి ఈ స్కీము రెమ్యూన రేటివ్ అయితే పన్నెండున్నర శాతము చూసేవారు. ఇప్పుడు దానిని ఇరవై శాతానికి పెంచారు. అంటే ఎనిమిది శాతము మధ్యలో గేప్. దీని మూలంగా ఏ స్కీము కూడా రైతుకు రెమ్యూనరేటివ్‌గా ఉండే పరిస్థితి రాలేదు. దీనివల్ల ఏమి జరుగుతోంది అంటే ఎప్పుడయితే స్కీము రెమ్యూనరేటివ్ కాదో అటువంటి సందర్భాలలో రైతులు కొంత డబ్బు కట్టవలసి వస్తోంది. మంత్రిగారికి నేను మనవి చేసేది ఏమంటే మనము సర్‌ప్లస్ పొజిషనులో పడ్డాము కాబట్టి, మన డిపార్టుమెంటు బాగానే ఫంక్షను చేస్తోందనే మాట ఉంది మనకు లోనుకు రైతాంగము డబ్బు ఇస్తోంది కాబట్టి రెమ్యూనరేటివ్ బేసిస్ తీసేసి వ్యవసాయానికి లోడ్ కావాలంటే అది రెమ్యూనరేటివ్ అయినా కాకపోయినా సాంక్షను చేయాలని, అది న్యాయముగా ఉంటుందని నేను మనవి చేస్తున్నాను. పెద్ద పెద్ద రైతుల దగ్గర లోన్సు తీసుకోవడం జరుగుతోంది. ఈ వేళ ధరవరులన్నీ పడి పోయాయి. ఇప్పుడు ఈ అన్‌నేచురల్ సిట్యుయేషనులో రైతుల దగ్గరనుంచి లోను ఇవ్వడానికి డబ్బుకలక్టు చేసే పద్ధతి లేకుండా చూడాలని మనవి చేస్తున్నాను. ఈవేళ మనము సన్నకారు రైతులకు స్కీమ్సు ఏర్పాటు చేస్తున్నాము. ఈ పరిస్థితిలో మీరు కొన్ని రిలేక్సేషన్సు చేయకపోతే వారు ఏ రకమైన కనక్షన్సు తీసుకునే పరిస్థితి లేకుండా పోతుంది. మూడు, నాలుగు సంవత్సరములయినా కొన్ని స్కీమ్సు ఆగిపోతున్నాయి కాబట్టి మేము ఎలాగు బారోయింగుకి సాంక్షను

చేస్తున్నాము కాబట్టి ఈ అవకాశాలు రైతాంగానికి ఇవ్వాలని నేను కోరుతున్నాను.

శ్రీ జి. రాజారామ్:— అధ్యక్షా, నేను ప్రవేశ పెట్టిన తీర్మానమును గౌరవసభ్యులు సరిగా అర్థము చేసుకోవడంలో కొంత పొరపాటు చేస్తున్నారు. వారేమో నేను 250 కోట్ల బారోయింగుకి ఇప్పుడు అధికారం ఇవ్వమని అడుగుతున్నానని అనుకొంటున్నారు. అది కాదండి. బారోయింగు లిమిట్ ఇదివరకు 174 కోట్ల వరకు అప్పుడప్పుడు అనేక సందర్భాలలో సభ్యుల ఆమోదము పెంచాము. ఆ లిమిట్ అయిపోయింది. ఇప్పుడు విద్యుత్ సంస్థ ఎన్నో కార్యక్రమాలు అధికంగా చేపట్టే అవసరం ఉంది. మేము ప్రణాళికా సంఘములో వాగ్దానము చేశాము. వారు మమ్మల్ని మీరు అడిగిన వాటిని చేర్చడానికి, విద్యుత్ ఉత్పాదన పెంచాలన్నా, సిస్టమ్ మీటర్సు తీసుకోడానికి మీ రిసోర్సెస్ ఏమిటని అడిగారు. వారు మీ వనరులు ఏమిటి అని అడిగినప్పుడు మేము విద్యుత్ సంస్థకు నిధులు వచ్చేది రెండే రెండు విధాలు. ఒకటి కరెంటు అమ్మితే వచ్చే డబ్బు. రెండవది బారోయింగు. ఈ రెండు మార్గాలు తప్ప మరో మార్గము లేదు, అందు కొరకు ఈనాడు రాష్ట్ర విద్యుత్ సంస్థ ప్రణాళిక సంఘానికి దాదాపు 15 కోట్ల రూపాయలు ఈ సంవత్సరము అదనముగా డిబెంచర్ల ద్వారా బారో చేస్తామని మేము అన్నప్పుడు వారు మన పథకాలు, ప్రణాళికలు ఒప్పుకోవడం జరిగింది. కాబట్టి ఈ లోన్ లిమిట్‌ను 174 కోట్ల నుండి 250 కోట్ల వరకు పెంచడానికి ఆమోదించవలసినదిగా కోరుతున్నాను. కాని తప్పనిసరిగా ఈ 250 కోట్లు తీసుకుంటామని కాదు. ఈ సంవత్సరము 10 కోట్లు తీసుకోవచ్చు, వచ్చే సంవత్సరము 15 కోట్లు తీసుకోవచ్చు. ఇది బారోయింగు లిమిటు. ఈనాడు ఒకేసారి 100 కోట్లు తీసుకోవాలన్నా వీలుకాదు. రిజర్వు బ్యాంకు దానికి పర్మిట్ చేయాలి. వారు పర్మిట్ చేయరు. మొత్తము డబ్బు బ్యాంకులలో ఉన్నది. వారు ఈనాడు పర్మిషన్ ఇస్తే 100 కోట్లు బారో చేయడానికి నేను సిద్ధముగా ఉన్నాను. వారు ఇవ్వరు. ఈనాడు విద్యుచ్ఛక్తి ప్రధానమైనటువంటిది. అనేక మంది గౌరవ సభ్యులు చెప్పారు. ఏ రంగములో
11-50 a.m. అభివృద్ధి జరగాలన్నా విద్యుచ్ఛక్తి అనేటటువంటిది ప్రధానమైనది. అందువలన, గౌరవ సభ్యులు దీనిపైన విశేషంగా శ్రద్ధ తీసుకుని మాట్లాడుతున్నారు. కాని, రాబోయే జులై ఆగస్టులలో రెగ్యులర్ బడ్జెట్ సమావేశం జరగనున్నది. అప్పుడు రెండురోజులపాటు ఎలక్ట్రిసిటీ డిమాండ్సుపై చర్చ వుంటుంది. అప్పుడు గౌ. సభ్యులు తమ నియోజకవర్గానికి సంబంధించిగాని, లేక ప్రత్యేకమైన యిబ్బందులు వుంటే వాటిని గురించిగాని చెబితే నేను పూర్తిగా సమాధానం చెబుతాను. అందువలన యిప్పుడు దీనిపై సుదీర్ఘంగా నేను చెప్పడం లేదు. అయితే, ఒక విషయం ప్రత్యేకంగా చెప్పాలి. అందరికీ తెలుసు—1974 లో రాష్ట్రంలో 8 వేల గ్రామాలకు విద్యుద్దీకరణ జరిగింది. ఈ నాడు

రాష్ట్రంలో 16 వేల గ్రామాలకు మనం వెళ్లినాము. మొదటినుంచి 1974 వరకు లక్షా 25 వేలు పంప్ సెట్లు వుంటే యీనాడు మూడులక్షల 25వేల వరకు అది వెళ్లింది. దీనివలన మనం సాధించిన ప్రగతి ఏమిటో తెలుస్తుంది. అలాగే, అనేక సర్వీసెస్, పంప్ సెట్స్‌కు మొదట 3,200 రూ. లు ఖర్చు అయితేనే యివ్వమన్నాం, అది బాధాకరంగా వుంది. పేదవారికి వీలుగా దానిని రు. 4,500 వరకు పెంచడం జరిగింది. ఇప్పుడు గౌ. సభ్యులు చెబుతూ రైతు ఎక్కడ పెట్టినా, ఎక్కడ కోరినా ఆయన పంప్ సెట్‌కు కనెక్షన్ యివ్వాలన్నారు. నేను ఒకటే ప్రశ్న వేస్తాను. 80 పోల్సు అవతల ఒక రైతు పెట్టుకుని కనెక్షన్ యివ్వమంటే 80 పోల్సు వేసి ఆయనకు కనెక్షన్ యివ్వవలసి వస్తుంది, 80 పోల్సు వెయ్యాలంటే రెండు లక్షలకుపైగా ఖర్చు అవుతుంది. ఆయన నుంచి నెలకు 20, 30 రూ.లు వసూలు చెయ్యాలి. ఇది ఏ విధంగా రెమ్యూనరేటివ్ అవుతుందో దయచేసి ఆలోచించండి. తమకు తెలుసు. బోర్డుచేసే యీ ఖర్చులో, యిందులో వొచ్చే నష్టాన్ని ఎవరూ భరించరు, దీనికి సహాయం చేసే వారెవరూ లేరు. తమకు తెలుసు-కేంద్ర విద్యుత్ సంస్థవారు మొదట 20 పర్సెంట్ రెమ్యూనరేటివ్ గా వుండాలని అంటే నేను పోరాడి, ఇది కష్టమవుతుందని చెప్పి, పన్నెండున్నర పర్సెంట్ కంటే ఎక్కువ పెంచడానికి వీల్లేదన్నాను. ఈ నాడు 20 పర్సెంట్ ఎక్కడా లేదు. అది పన్నెండున్నర పర్సెంట్ చేయడం జరిగింది.

పూల సుబ్బయ్యగారు నోషనల్ డిస్‌కనెక్షన్స్ గురించి చెప్పారు. ఈ విషయమై అనేక సందర్భాలలో మాట్లాడినాము, జి. ఒ. తీశాము. నోషనల్ డిస్‌కనెక్షన్స్ ఎక్కడ వున్నాయో. డిస్‌ప్యూటెడ్‌వి ఎక్కడవున్నాయో చూసి ఎక్కడెక్కడ అయితే నోషనల్ డిస్‌కనెక్షన్స్ అయినవో, అవి రుజువయితే, రైతుపై ఆ బాధ్యత వెయ్యకూడదు. అది డిస్‌ప్యూటెడ్ అయితే ఎంక్వయిరీ జరగాలి అని చెప్పాము. రైతును బాధ పెట్టడం మా వుద్దేశంకాదు. దానివలన నాకు వచ్చేది ఏమి వుంది.

అట్లాగే యీనాటి పరిస్థితుల దృష్ట్యా వున్న యిబ్బందులను గౌరవసభ్యులు కూడా గమనించాలి. కెపాసిటేర్స్ విషయం చూడండి. 1974 లో మొదలయింది. కేంద్ర సంస్థవారు డబ్బు యివ్వడం కూడా మానివేశారు. కాని కెపాసిటేటర్స్ పెట్టకపోతే లోన్సు యివ్వము అన్నారు. వారు యిక పెడతాం, యిక పెడతాం అని చెబుతూ పోతున్నారు. వారికి ఆరుమాసాలు, ఆరు మాసాలు అని యిప్పటికి అయిదేళ్ళ వ్యవధి యిచ్చాము. 1974 నుంచి వ్యవధి యిచ్చాము. ప్రతిసారి ఆరు మాసాలు, ఆరుమాసాలు అని పెంచుతూ పోవడం జరుగుతున్నది. దీనికొక ఫైనల్ లిమిట్ అంటూ వుందోలేదో తెలియదు.

శ్రీ పూల సుబ్బయ్య :— కెపాసిటర్స్ విషయంలో-మేము విగించివంతులవారిగా రైతులవద్ద నుంచే వసూలు చేస్తామన్నారు ఒకప్పుడు. ఆ విషయం మంత్రిగారు చెప్పడంలేదు.

శ్రీ జి. రాజారాం :—బోర్డు తరపునుంచి మేము యీ బాధ్యత నెరవేరుస్తాం. అన్నాం. 24 యిన్‌స్టాల్‌మెంట్సు చొప్పున తీసుకుంటామన్నాం. అప్పుడు గౌరవ సభ్యులు, రైతులు మా యిష్టం వచ్చిన జాగా నుండి కెపాసిటేటర్స్ తెచ్చుకుంటాము పెట్టుకుంటాము, మీరు ఇన్‌సిస్ట్ చెయ్యడానికి వీల్లేదు అన్నారు మేము సరేనన్నాము. We have given peimission to the cultivator to puschase the capacitator from anywhere and get it installed. తరువాత, ఏమైంది? మోసపోయారు. బజారుకుపోయి చూస్తే రు. 76 వుంది. తీసుకువస్తే అందులో బొగ్గు, మట్టి వుంది. మోసపోయారు, మోసపోయాము, యిది మా వల్ల కాదు, మీరే చెయ్యాలి అన్నారు తరువాత సరే, మేమే చేస్తాం అన్నాం. అయితే ఇప్పుడు గవర్నమెంటాఫ్ ఇండియావారు ఇన్‌సిస్ట్ చేస్తున్నారు. అందువల్ల మేమనేది-కొత్తగా ఇన్‌స్టాల్ అయ్యే పంప్‌సెట్స్‌కు మేము ఇన్‌వెస్టు చేస్తున్నాం. పాతవాటికి మా తరపున పెట్టి 24 ఇన్‌స్టాల్‌మెంట్ ప్రకారం తీసుకోవాలని అనుకుంటున్నాం. (ఇంటరప్షన్) సర్‌చార్జ్ వేస్తున్నారు అంటున్నారువారు. ఎక్కడ వేస్తున్నాం ? ఒకటి, రెండు, మూడుసార్లు తరువాత వారే రైటింగ్‌లో యిచ్చారు-ఆరు మాసాలలో పెట్టుకుంటాము అని. వారు రైటింగ్‌లో యిచ్చిన తరువాత, అమల్లో పెట్టినప్పుడు వారు చేసిన వాగ్దానం వారే అమలుపెట్టకపోతే ఏమి చెయ్యాలి? అందువలన నేను మనవిచేసేదేమిటంటే - యీనాడు యిది ఎందుకు అడుగుతున్నామంటే జులై ఆగష్టులలో మనం లోన్ ఫ్లోట్ చేయవలసి వుంది, అందుకని. అయ్యపురెడ్డిగారు చెప్పారు—పెద్ద పరిశ్రమల విషయంలో కనెక్షన్స్ యిచ్చేప్పుడు మేము వి.ఎల్.సి. అడుగుతున్నామని. ఎందుకు అడగాలని అనేక విమర్శలు వచ్చాయి. అందుచేత దీనిని తీసివేశాము. పెద్ద పెద్ద హోటల్స్ విషయంలో - పర్సంటేజ్ ఆఫ్ ఇంటరెస్టు యిస్తున్నాము. హోటల్సుగాని, బ్యాంకులుగాని-సాధారణంగా బ్యాంకుల వారే యీ డిబెంచర్సు పర్‌ఛేజ్ చేస్తారు.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— రేట్ ఆఫ్ ఇంటరెస్ట్ విల్ బి హయ్యర్.

శ్రీ జి. రాజారాం :—దానిని మేము భరిస్తున్నాం.

శ్రీ పూల సుబ్బయ్య :—కెపాసిటేటర్సు విషయంలో-రైతు గడువులోగా బిగించలేదు కాబట్టి మేము సర్‌చార్జి విధిస్తున్నాం అంటున్నారు, అది వారే బిగించి 24 ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో వసూలు చెయ్యాలి, ఇప్పుడు 5 పర్సెంట్ సర్‌చార్జ్ రైతుల వద్ద నుంచి వసూలు చేస్తున్నారు. దానిని అవుదలచేసి, వారే బిగించి ఇన్‌స్టాల్‌మెంట్సు ప్రకారంగా తీసుకుంటారా? అని అడుగుతున్నాను. ఇది న్యాయమైన కోరిక, వారు అంగీకరించాలి. వెంటనే ఉత్తర్వులు జారీ చెయ్యాలి.

శ్రీ జి. రాజారాం :— నేను 78 మే ఎండ్ వరకు ఎక్స్‌టెన్షన్ యిచ్చాను. మే ఎండ్ అయిపోయింది, జూన్‌లో వారు కొంత రైతులను ఫోర్స్ చేస్తున్నట్లుగా

కనబడుతున్నది. అది నేను విచారిస్తాను. దీనికి తిరిగి గడువు పొడిగించాలా, లేక వేరే విధంగా అమలుపరచాలా? అనేది చూస్తాం. దానిలో పెద్ద బాధ పడ వలసిన అవసరం లేదని మనవి జేస్తున్నాము.

Mr. Deputy Speaker:—The question is:

"Where as the Andhra Pradesh State Electricity Board constituted under Section 5 of the Electricity (supply) Act, 1948 (Central Act 54 of 1948), is empowered under Section 65 of the Act to borrow any sum required for the purposes of Act subject to a maximum for the purposes of the Act subject to a maximum of rupees ten crores, unless ths State Government with the approval of the State Legisiative Assembly fixes a higher maximum amount;

And whereas the State Government with the approval of the Andhra Pradesh Legislative Assembly have fixed under Section 65 aforesaid, on different occasions, commencing from December' 1962, different amounts, as maxima upto which the Electricity Board could borrow;

And whereas the State Government with the approval of the Andhra Pradesh State Legislative Assembly have last fixed in August 1974 the said maximum amount at one hundred and seventy crores of rupees; 12-00Noon

And whereas the State Government have considered it necessary that the borrowings limit of one hundred and sevenry crores of rupees aforesaid should be raised further to two hundred and fifty crores of rupees;

And whereas it appears to this Assembly to be desirable that the StateGovernment should fix a higher maximum amoun of two hundred and fifty crores of rupees.

Now, therefore, in pursuance of Sub-section (3) of section 65 of the Electricity (Supply) Act, 1948 (Central Act 54 of 1948), the Andhra Prahesh State Legislative Assembly hereby approves that the State Government shall fix two hundred and fifty crores of rupees as the maximum amount which the Andhra Pradesh State Electricity Board may at any time have on loan under Sub-section (1) of that section."

The Motion was adopted.

Government Bills

The Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 1978.

Sri M.V.S. Prasad Rao:—Sir, I beg to move;

"That leave be granted to introduce the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 1978."

**Mr. Dy. Speaker:**—Motion moved.

The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh (Agricultural Produce and Livestok) Markets (Amendment) Bill, 1978."

The Motion was adopted and the Bill was introduced.

The Andhra Pradesh Gram Panchayats (Second Amendment) Bill, 1978.

Sri A. Veerappa:—Sir, with your permission, on behalf of the Minister for Panchayati Raj, I beg to move that the Andhra Pradesh Gram Pancheyats (Second Amenment) Bill, 1978 be taken into consideration.

**Mr. Deputy Speaker;**—Motion moved.

శ్రీ ఎ. వీరప్ప:— అధ్యక్షా, బిల్లు అబ్జక్ట్స్ అండ్ రీజన్స్ లో వివరంగానే చెప్పబడింది. ఇదివరలో మూడు సంవత్సరాల కాలానికి ఎక్స్టెండ్ చేయడం జరిగింది. తరువాత ఎక్స్టెండ్ చేయడానికి సభ ముందు ఉంచడం ఇప్పుడు జరుగుతోంది ఇది ఎందుకు అవసరం అవుతున్నదంటే—వోటింగ్ వయస్సును 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకి తగ్గిస్తూ మనం పాస్ చేయడం జరిగింది. అందుకు అనుగుణంగా వోటర్ల లిస్టులను తిరిగి తయారుచేయవలసి ఉంటుంది. అందుకు వ్యవధి అవసరం కనుక ఈ ఎక్స్టెన్షన్ అడుగుతున్నాం. మంచి ఉద్దేశంతో వోటింగు హక్కు పొందిన యువకులందరూ పార్టిసిపేట్ చేయాలనే ఉద్దేశంతో ఈ సవరణ తెస్తున్నాం. దీనిని ఏకగ్రీవంగా పాస్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ బి. నిరంజనరావు:— అధ్యక్షా, యుద్ధకాలంలో పది సంవత్సరాలు లోకల్ బాడీస్ కు ఎన్నికలు లేకుండా చేయడం జరిగింది. మన ప్రభుత్వం కూడ 1970 లో ఎన్నికలు జరిగిన తరువాత తిరిగి 1979 వరకు ఎన్నికలు జరిపే పరిస్థితి లేకుండా ఉంది. ఈ సవరణ ద్వారా పంచాయతీ అధ్యక్షుల కాలాన్ని పొడిగిస్తున్నారు. ఇది కాదనడానికి కాని అవును అనడానికి కాని వీలులేని పరిస్థితిలో ఉన్నాం. పంచాయతీలు, పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులు అని త్రీ-టయర్ సిస్టం మనం పెట్టుకున్నాం. జిల్లా పరిషత్తులను పంచాయతీ సమితులను ప్రభుత్వం తొలగించి స్పెషల్ ఆఫీసర్లను వేసింది. పంచాయతీల కాలాన్ని మాత్రం పొడిగించారు. ఒక విచిత్రమైన పరిస్థితిని ప్రభుత్వం సృష్టించింది. ఎప్పుడో ఎన్నికైన సర్పంచ్ లు ఉత్సాహాన్ని పూర్తిగా కోల్పోయారు. వారికి ఏ పనులు కావాలన్నా పంచాయతీ సమితులలోను జిల్లా పరిషత్తులలోను స్పెషల్ ఆఫీసర్లు రావడంవల్ల వారు ఆఫీసర్ల చుట్టూ తిరగవలసి వస్తున్నది.

ఇతర శాఖలలోని ఆఫీసర్లను అక్కడ స్పెషల్ ఆఫీర్లగా చేయడంవల్ల వారికి పంచాయతీ రాజ్ ఎడ్మినిస్ట్రేషను మీద శ్రద్ధ లేకుండా ఉంది. పంచాయతీ అధ్యక్షులు పంచాయతీ సమితి ఆఫీసుకు వెడితే సమాధానం చెప్పేవారు లేరు. పంచాయతీ సమితి సమావేశాలలో స్థానిక శాసన సభ్యుడు అధ్యక్షత వహించాలని ప్రభుత్వం జీవో ఇచ్చింది ఇటీవల. దీనివల్ల ఒక సంకట పరిస్థితి ఏర్పడింది. అక్కడకు వచ్చిన సర్పంచ్‌లు మాకు ఈ పని కావాలి, ఆ పని కావాలని అధ్యక్షత వహించిన వానిని అడగడం, నాకు ఈ మీటింగుకు అధ్యక్షత వహించడం తప్ప ఎడ్మినిస్ట్రేషను ఏ విధంగా జరుగుతున్నదో సంబంధం లేదని చెప్పడం జరుగుతోంది నేను ఒకటి సూచిస్తున్నాను. పంచాయతీ సర్పంచ్‌ల కాలం ఎట్లాగు పొడిగిస్తున్నారు కనుక రూలింగు పార్టీకి మెజారీ ఎట్లాగు ఉంది కనుక పంచాయతీ సమితి మీటింగుకు అధ్యక్షత వహించే శాసన సభ్యునికి స్పెషల్ ఆఫీసర్ల పవర్స్ ఇవ్వాలని సూచిస్తున్నాను. ఎక్కువ పంచాయతీ సమితులు ప్రభుత్వం పక్షం చేతులలోనే ఉంటాయి. మరల ఎన్నికలు జరిగే వరకు ఈ విధంగా చేయాలని సూచిస్తున్నాను.

శ్రీ సి. జంగారెడ్డి:— అధ్యక్షా, వయస్సు పరిమితిని 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించడంవల్ల ఈ సవరణ అవసరమైనది అంటున్నారు. జనతా పార్టీ మానిఫెస్టోలో చెప్పబడిన ఈ అంశాన్ని అంగీకరిస్తూ ముఖ్య మంత్రి గారు, బాగారెడ్డిగారు వోటింగు వయస్సు తగ్గించినందుకు హర్షిస్తున్నాము. ఐతే పంచాయతీ సంస్థలకు తిరిగి ఎన్నికలు జరుగుతాయనే నమ్మకం ప్రజలకు లేదు. 1971 కి పూర్వం జరిగిన ఎన్నికలు. ఇంతవరకు మరల లేవు. సాధారణ ఎన్నికల తరువాత ఈ ఎన్నికలు కూడా వస్తాయని అనుకున్నాము. కాని ఎన్నికలు వస్తే ప్రతిపక్షం వారు వస్తారనే భయంతో ఈ పేరు పెట్టుకొని మరొక సంవత్సరానికి వాయిదా వేసే ప్రయత్నం చేస్తున్నారు. ఈ విధంగా వాయిదా వేసే సందర్భంలో వారి పార్టీలోనే కోట్లాట ప్రారంభమైనది. పంచాయతీ అధ్యక్షుల ఎన్నికకు డైరెక్టు ఎలక్షను పెట్టాలా ఏమిచేయాలనే మీమాంస ప్రారంభమైనది. ఇది కేబినెటు ర్యాంకు నుంచి క్రింద వరకు ఈ చర్చ నడుస్తున్నది. వెనుకటి వెంగళరావు గారి ప్రభుత్వ సర్పంచుల ఎన్నిక వరకు ప్రత్యక్ష ఎన్నిక పెట్టాలని అన్నారు. తరువాత ఉపసంహారాన్ని వేసుకుని ఆలోచిస్తున్నారు. సబ్ కమిటీలోని ఒకరిద్దరు మిత్రులు డైరెక్టు ఎలక్షను మేము తట్టుకోలేము చెయ్యి గుర్తు ఉండదు. సర్పంచులను ఐతే ఎట్లాగో మేనేజి చేసుకుంటామని అన్నారు. తమ అధికారం కోసం ఒక సంవత్సరం కాలం పొడిగిస్తున్నారు తప్ప ప్రజల శ్రేయస్సు కొరకు కాదని మనవి చేస్తున్నాను. డైరెక్ట్ ఎలక్షన్ జరిపితే నో కాన్ఫిడెన్స్ కాని, ఏమీ కాని జరగదు బాగారెడ్డిగారు మంత్రిగా వచ్చిన తరువాత సమితి సమావేశాలను ప్రిసైడ్ చేసే అవకాశము యమ్. యల్. ఎ. లకు కల్గించారు. అక్కడ బి. డి ఓ. వుండడు. ఏ సమితికి పోయినా స్టాఫ్ వుండరు. వారి దగ్గర పైసా లేదు. లోన్సు యివ్వడానికి డబ్బు లేదు. అసెంబ్లీ నియోజకవర్గము ఎక్కువ భాగము ఎక్కడ వుంటే ఆ సమితిలో ప్రిసైడ్ చేయాలన్నారు. నా నియోజకవర్గము

హనుమకొండలోను, పరకాలలోను వచ్చింది అప్షన్ యిచ్చుకొంటాను. మంత్రులు లేనిచోట స్పెషల్ ఆఫీసర్ చేత నామినేట్ చేయబడ్డ సర్పంచ్ ప్రిసైడ్ చేయాలని అన్నారు. "నేనే ప్రిసైడ్ చేస్తాను అని మంత్రిగారు వ్రాసిన ఉదంతము వుంది. అంటే మంత్రులు ఎటువంటి అధికార కాంక్షతో వున్నారో తెలుస్తున్నది. నామినేషన్ పద్ధతి కన్న సర్పంచులు ఎన్నుకొనే పద్ధతి వుంటే వారికి యిష్టము వచ్చినవారిని పెట్టుకొంటారు. అందువల్ల ఆ జి. ఓ. ని మార్చాలని కోరుతున్నాను.

12-10 p.m. *శ్రీ కొరటాల సత్యనారాయణ :—గడువు పొడిగింపును ప్రభుత్వము కోరుతూ ఉండడం, శాసన సభ ఆమోదిస్తూ వుండడం జరుగుతున్నది, ఇదీ ఆఖరి పొడగింపుగా వుండాలని మనవిచేస్తున్నాను. పంచాయతీ ఎన్నికలు పొడిగించుటవల్ల చాల ఇర్రెగ్యులారిటీస్, మాల్ ప్రాక్టీసెస్ జరుగుతాయి. సరియైన చర్య తీసుకొనకుండా వున్న పంచాయతీలు చాలా వున్నాయి. ఒక పంచాయితీ ఏ స్థితికి వెళ్లింది అంటే పంచాయితిరాజ్ వ్యవస్థను అపహాస్యము చేసే స్థితికి వెళ్ళింది. 8 మంది వున్న పంచాయతీలలో 5 మంది రెండవ పార్టీగా వుంటే వారిని మీటింగ్ కి పిలువకుండా, నోటీసులు పంపించనవసరం లేదని తీర్మానం చేశారు పై అధికారుల దృష్టికి తీసుకువచ్చినా చర్య తీసుకొనలేదు. జరుగుతున్న అవకతవకలను సరిచేయాలి. శాసన సభ్యులు సమితి సమావేశాలు ప్రిసైడ్ చేసే అవకాశం కల్పించారు. అది చాల అపహాస్యముగా వున్నది. పంచాయతీల గడువు పొడగిస్తున్నప్పుడు వారిచేత ఎన్నుకోబడినవారే సమితి అధ్యక్షులుగా వుండడం మంచిది కాని ప్రభుత్వము చేత నామినేట్ చేయబడినవారు అధ్యక్షులుగా వుండే అవసరం లేదు. సర్పంచులచేత ఎన్నుకోబడినవారే మిగతా కాలము పరిపాలను కొనసాగించే అవకాశము యివ్వాలి. ఏ అధికారము లేకుండా నామమాత్రముగా శాసనసభ్యులను ప్రిసైడ్ చేయమనడం ఏమాత్రము మంచిది కాదు.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :—అధ్యక్షా, ఈ సవరణను ప్రభుత్వము చిత్త శుద్ధితో ప్రవేశపెట్టినదని మేము విశ్వసించలేకపోతున్నాము. మన రాష్ట్రములోనే కాదు, దాదాపు అన్ని రాష్ట్రాలలో కూడా ఇందిరా కాంగ్రెసు పరిపాలనలోవున్న పశ్చిమబెంగాలులోకూడ గత 15 సం.లుగా ఎన్నికలు పంచాయతీలకు జరపలేదు. వెంగళరావుగారి ప్రభుత్వం ఆఖరున మార్చినాము. ఇదిగో ఎన్నికలు పెడుతున్నామని చెప్పారు. ఈ ప్రభుత్వము రాగానే పంచాయతీలకు, సహకార సంస్థలకు ఎన్నికలు పెడుతున్నామని చెప్పడం జరిగింది. పంచాయతీల గడువుమ 1979 మార్చి వరకు పొడిగింపు అడుగుతున్నారు. ఇంకా అన్ని ఫార్మాలిటీస్ పూర్తి అవలేదు అంటున్నారు. అసలు పంచాయతీ ఎన్నికలు జరుగుతాయా అనే నమ్మకం లేకుండా పోయింది. దాని కోసము సం. రం. కాలము తీసుకొన వలసిన అవసరం లేదు. ఎన్యూమరేషన్ వెంటనే పూర్తి చేసి 6 నెలల్లో ఎన్నికలు

పెట్టవచ్చును. మార్చి వరకు ఎందుకు పొడిగిస్తున్నారో అర్థము కాకుండా వుంది. దీనిని ఆమోదించలేకపోతున్నాము. నిరంజనరావుగారు చెప్పినట్లు చేస్తే సమితులలో పనులు జరుగుతుతాయి లేకపోతే కదలిక లేకుండా వుండిపోతున్నది.

శ్రీ పి. సుబ్బయ్య:— అధ్యక్షా, ప్రజాస్వామ్య యుగంలో వుంటూ ప్రజా సంస్థలకు ఎన్నికలు జరపకుండా వుండడము, ప్రజలకు పరిపాలనలో అవకాశం కల్పించకపోవడం జరుగుతున్నది. 1970లో ఎన్నికలు జరిగాయి. మరల ఇంత వరకు ఎన్నికలు జరగలేదు. ప్రభుత్వ వైఖరి వల్ల ప్రజాస్వామ్యము యెడల ప్రజలకు విశ్వాసము సన్నగిల్లుతుందనేది గమనించాలని మనవి చేస్తున్నాను. వీలైనంత త్వరలో ఎన్నికలు జరపాలి. పంచాయతీ సమితుల మీటింగులను యమ్. ఎల్. ఏలు ప్రిసైడ్ చేయవచ్చును అన్నారు. అది చాల అపహాస్యముగా వుంది, అధికారాలు వారికి యిస్తే తప్ప అది సాధ్యపడదు. లేకపోతే అను కొన్న కర్తవ్యము నెరవేర్చదు కనుక దీనిని ఆలోచించాలని కోరుతున్నాను.

Sri Ch. Parasurama Naidu:—Sir, I would like to have an assurance from this Government as to whether they will really conduc the election in about November, or December this year. No doubt statutory power is sought to be obtained, so that the elections will be held before March. I think that asking for this power itself smells foul of the intentions of the Government. When in last March a decision was taken that the elections would not be held before June this year i.e. before the end of this month. I may my own apprehensions that the Panchayatiraj democracy would be murdered definitely, and that it will be laid prostrate on the bed and that it will be buried also. My apprehensions have come true. I opposed both inside and outside the House that this sort of evasion of responsibility will not be there. You asked for enfranchisement of persons who are also aged 18 years. What would have been lost if you have held elections in the 21st years of enfranchisement? What is the great thing achieved? When the Assembly elections have taken place throughtout India and in Andhra Pradesh, you occupied power on that basis of 21st year of enfrancement of Panchayatraj. I am really taken by surprise that these gentle men have gone to Poona and took blessings from Vinoba Bhave for the great programmes and schemes that they are going to implement for the benefit of the society. Then the very gentlemen have murdered panchayatraj It is the greatest Principle that Mahatma Gandhi advocated, the sacred principle of 'Vikendrikarana', 'Prajaswamya' Vikendrikarana'. It is the Gandhian Principle which we have accepted. We can leave that very party politics i. e Siddantam which we are professing. What is it that you are going to do 18 years franchise? There is already franchise upto 2I years Supplementary franchise can be got down in no time, within a month or 15 days. You finish that. Give your time to that. You have already laid down that certain Panchayats shall have reservations

for Harijans and for Backward classes. That can be done in a week. These sort of reservations can be formulated in no time and then you can say certain percentage for panchayat presidentship shall be reserved for Harijans and Girijans. Does it take so much time. You are really confessing your inefficiency, utmost inefficiency of which I am thorouhly aware. I request that the Government may come forward with an assurance that the elections of panchayat raj and local bodies will be held before November after rains are over and after transplantation season is over.

12.20 p.m. శ్రీ సి. వెంకట శేషారెడ్డి :—అధ్యక్షా, 21 సంవత్సరాలనుండి 18 సంవత్సరాల వరకు తగ్గించడం బలపర్చవలసింది యువతీ యువకులకు ప్రవేశం కలిగించాలనే సదుద్దేశం మంచిదే. ఈ ఎక్సుటెన్షన్‌ను ఆక్షేపించడం మంచిది కాదు. ఈ ఎక్స్‌టెన్షన్ గురించి ప్రతిపక్షనాయకులతో సంప్రదించిన తరువాతనే మా నాయకులు ఈ నిర్ణయం తీసుకున్నారు. గత ప్రభుత్వం చేసినట్లుగా కంటిన్యూయస్‌గా ఎక్స్‌టెండ్ చేసుకుంటూపోవడం ఈ ప్రభుత్వ ఉద్దేశం కాదు. ఇప్పుడున్న స్పెషల్ ఆఫీసర్స్‌కు పవర్స్ ఇస్తే పంచాయితీలు ప్రజాస్వామ్యం వైపు వెళ్ళటానికి, ప్రజల కష్ట సుఖాలు తెలుసుకొని పని చేయటానికి ఆస్కారం తక్కువగా వుంటుంది. ఆయనకు ఇంకా అనేక డ్యూటీలు కూడా వుంటాయి కనుక ఆయన సక్రమంగా తన డ్యూటీని నిర్వహించలేక పోతున్నాడు. ఒక శాసనసభ్యునికి ఆ అధికారం దత్తత చేస్తే ప్రజాస్వామికంగా పురోగమించినట్లు వుంటుంది కనుక ఈ సంవత్సరం వరకూ అలా చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎ. వీరప్ప :—అధ్యక్షా, నేను ఇదివరకే చెప్పాను. ఇది ఎక్స్‌టెన్షన్ వరకే పరిమితమైనదని. డైరెక్టు ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధంగా లేదని, వెనకాడుతున్నదనే భావం సరైనది కాదు. 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు తగ్గిస్తూవుండటంవల్ల ఆ సరంజామా అంతా చూసుకోవలసి వుంది కనుక ఈ గడువును కోరుతున్నాము. దీనిని ఆఖరు గడువుగా తీసుకుంటున్నామని కూడా మనవిచేస్తున్నాను. అంతేగాని ఈ ఎక్స్‌టెన్షన్ ఏటి ప్రజాస్వామ్యాన్ని కించపరచాలని తీసుకురావడం లేదు. కనుక ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

Mr. Deputy Speaker:—The question is:

That the Andhra Pradesh Gram Panchayts (Second Amendment Bill, 1978 be taken into consideration.

The motion was adopted and the Bill was considered.

Mr. Deputy Speaker:—Now I shall put the Clauses to vote. The question is:

That Clause 2 do stand part of the Bill.

The motion was adopted and Clause 2 was added to the Bill.

Mr. Deputy Speaker:—The question is:

Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

The motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri A. Veerappa:—Sir I beg to move:

That the Andhra Pradesh Gram Panchayats (Second Amendment) Bill, 1978 be passed.

Mr. Deputy Speaker:—Motion moved. The question is:

That the Andhra Pradesh Gram Panchayats (Second Amendment) Bill, 1978 be passed.

The motion was adopted and the Bill was passed.

## The Andhra Pradesh (Andhra Area) Estates (Abolition and Conversion into Ryotwari) Amendment Bill, 1978.

Sri N. Janardhan Reddy:—Sir, I beg to move:

That the Andhra Pradesh (Andhra Area) Estates (Abolition and Conversion into Ryotwari) Amendment Bill, 1978 be taken into consideration.

Mr. Deputy Speaker :—Motion moved.

శ్రీ కె. గోవిందరావు :—ఒక క్లారిఫికేషను కావాలి. ఇంతకుముందు వున్న ఇనాం ఎస్టేట్స్ రద్దు అయ్యాయి. కాని నెల్లూరు జిల్లా ప్రాంతంలో ప్రత్యేకంగా కేటగిరీలు కండిగ్రికలు, హేమ్‌లెట్స్ అని వున్నాయి. అవి రైత్వారీ గ్రామాలలో వున్నాయి. దానికి సంబంధించిన ఎమెండ్‌మెంట్ దీనిలో లేదు. కేవలం హైకోర్టు ఇచ్చిన నిర్ణయాన్ని ఓవర్‌కమ్ చేయుటానికి టెక్నికల్ ఎమెండ్‌మెంట్ రూపంలో దీనిని తీసుకువస్తున్నట్లుగా కన్పిస్తున్నది. రైత్వారీ గ్రామాలలో వున్న కండ్రికాన్ అండ్ హేమ్‌లెట్స్‌ను దృష్టిలో వుంచుకొని రూపొందించినట్లుగా కనబడటం కాబట్టి వాటి గురించి మంత్రిగారి అభిప్రాయం తెలపాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—మొత్తం సభ్యులందరూ మాట్లాడిన తరువాత నా సమాధానంలో దీనికి సమాధానం ఇస్తాను.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—అధ్యక్షా, ఈ బిల్లులోని ఉద్దేశాలు మంచివి అయినప్పటికీ దీనివల్ల ఎక్కువ ఉపయోగం లభించదేమోనని సందేహం వెలిబుచ్చుతున్నాను. ఈనాం రైతులకు సహాయం చేయాలని అనుకున్నారు. కాని ఈనాం రైతులు ఎగ్జిస్టెన్స్‌లో లేరు. 1947 లో ఎస్టేట్స్ ఎబాలిషన్ యాక్టు వచ్చింది, 1956 లో ఇనామ్స్ ఎబాలిషన్ యాక్టు వచ్చింది, ఈనాం

12.30 p.m. ఎబాలిషన్ యాక్టు కొరకు యీనాం విలేజెస్ ఎబాలిషను గురించి పెద్ద ఎత్తున రాజకీయ సత్యాగ్రహాలు, ఉద్యమాలు జరిగినవి. 1956 లో కళా వెంకటరావు. కస్తూరి చంద్రమౌళిగారు అప్పుడున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వములో ఎస్టేటు ఎబాలిషను యాక్టుకు ఒక అమెండుమెంటును తీసుకువచ్చారు. ఆంధ్ర మైనరు యీనామ్సు ఎబాలిషను చేసి యిక మీదట యీనాం అనేది వుండదన్నారు. 56 లో అమెండుమెంటు వచ్చింది. ఆ అమెండుమెంటు వుద్దేశాలు పూర్తిగా నెరవేరనందువల్ల సెక్షను (ఎ) తీసుకొని వచ్చాము అంటున్నారు.

"(1—A) Notwithstanding any decision of the Settlement or the Tribunal to the effect that an inam village is not an inam estate by virtue of the fact that the provisions of the Andhra Pradesh (Andhra Area) Estates Land (Amendment) Act, 1956, were not taken into consideration or merely on the ground that the title deeds did not disclose the character of the village as an estate. as defined in Clause (d) of sub-section (2) of section 3 of the Andhra Pradesh (Andhra Area) Estates Land Act, 1908,prior to its amendment by the Andhra Pradesh (Andhra Area) Estates Land (Amendment) Act. 1956 or that a Hissa-shrotriem village is not an estate village.. అని చెపుతూ ఇప్పుడు The Settlement Office may Suo Motu and shall shall, on application made, inquire DE NOVO and determine whether any such village in this jurisdiction is an inam estate or not". అన్నారు. డినోవా యిప్పుడు యీనాం స్టేటు ఔనా కాదా అనేది నిర్ణయం చేయాలి. దానివల్ల చాలా చిక్కులు వస్తాయి. ఎందుకంటే చాలా మంది యీనాందారులు వారి పేర పట్టాలు యిచ్చారు. నెల్లూరు ప్రాంతములో యివ్వలేదని చెబుతున్నారు. అది తెలియదు. పట్టాలు యివ్వకపోయిన కొన్ని సందర్భాలలో యీనాందారులు వారి భూములకు అన్యాక్రాంతంచేశారు. వారు ఇచ్చినటువంటి పేరాలలో నే చాలా విచిత్రంగావుంది.Rights of innocent third parties have keptin· వారు ఈరోజు పొసెషనులో వున్నారు. వారిని బేదఖలుచేసి భూమిని గుంజుకోవడం న్యాయమా? రాజ్యాంగపరంగా చేస్తున్నారా? ఇన్నోసెంటు థర్డ్ పార్టీ హైకోర్టు నుండి డిసిషను వచ్చిన తరువాత It is not estate; so and so is fully entiled to Kudivaram and Melvaram అని డిసిషను వచ్చిన తరువాత కొని వుంటాడు. దాని మీద సెటిల్ మెంటు ఆఫీసరు యిప్పుడు డి నోవా చేయాలంటే యిన్నోసెంటు పార్టీ రైట్సును సేఫ్ గార్డ్ చేయడానికి ప్రొవిజను లేదు. అలాంటివారు చాలా మంది వున్నారు. ఈనాముదారులు ఎప్పుడో గుర్తించారు యీవేళ గాకపోయినా రేపు అయినా ప్రమాదం వుంటుందని. అందుకని కైటిల్సు హైకోర్టులో రుజువు అయిన తరువాత అన్యాక్రాంతం చేశారు. పట్టణాలు చేరుకున్నారు. పల్లెటూళ్లలో ఆ భూములను అనుభవిస్తున్నవారు. నాకు తెలిసినంతవరకు థర్డ్ పార్టీ ఉదాహరణకు, కరివెల సత్యాగ్రహములో 1956 లో యీనాం ఎ బా లి ష న్

జరిగింది. కరివెల ఎస్టేటు క్రింద ప్రూఫ్ చేస్తే చెల్లలేదు. చాలా కుటుంబాలు వున్నవి. థర్డ్ పార్టీకి అమ్మారు. ఇప్పుడు వాళ్లు వుద్యోగాలలో వున్నారు. ఇప్పుడు సెటిలమెంటు ఆఫీసరు యాక్టునుబట్టి యిన్నోసెంట్లు థర్డ్ పార్టీని చేస్పి బాధ పెట్టవలసిన అవసరముంటుంది. నేను చెప్పినట్లుగా This amendment is coming a decade later.

The A.P. High Court in its judgment in Writ Petition No. 406 of 1066, dated 13th June, 1968 has held that the Settlement Officer haviug delegated the powers vested in him under section 67 of the 1948 Act to the Assistant Settlement Officer has no power to revise the orders passed by the Assistant Settlement Officer. It has also observed that a new forum of revision crested in rules is not contemplated in the Act. number of orders were passed by the Settlement Officer exercising the revision powers and those orders have also become final in many cases. It is, therefore, proposed to validate all the orders passed by the Settlement Officers in their revisionary capacity by amending the Act suitably. 68 లో హైకోర్టు యిచ్చిన తీర్పును యీ రోజు By legislative process we want to overrule.

ఒక డికేడు అయిపోయింది. యూజవల్‌గా ఆర్డినరీ ప్రిన్సిపుల్ ఏమంటే, హైకోర్టు జడ్జిమెంటు యిస్తే If it is in consonance with the policy the Government the Govt will immediately come to Legislalative Forum and will try to correct it. అది బేసిక్ రూల్. ఒక రూలుగాని ప్రిన్సిపుల్ గాని సెటిల్ అయిన తరువాత పది సంవత్సరాల తరువాత దానిని అన్‌సెటిల్ చేయడానికి పోతే దానివల్ల దుష్పరిణామాలు వస్తాయి. వెంటనే తీసుకొని వచ్చి వుంటే థర్డ్ పార్టీ రైట్సు ఎఫెక్టు అయి వుండేది కావు. 68 నుండి 78 వరకు పది సంవత్సరాలు రెవిన్యూ డిపార్టుమెంటు ఏమి చేసిందో తెలియదు. రెవిన్యూ మినిష్టరు గౌరవనీయ జనార్ధనరెడ్డిగారు స్వంతంగా ఆలోచన చేసి తెచ్చారేమో అనుకున్నాను. కాదు. డిపార్టుమెంటువారే తీసుకొని వచ్చినట్లుగా వుంది. వారే ప్రిపేరు చేసినట్లుగా వుంది. మరి ఆలాంటప్పుడు పది సంవత్సరాలు ఎందుకు వూరుకున్నారు? పేరా 5 చూస్తే రిట్ పిటిషనులో 73 లో డిసిషను యివ్వడం జరిగింది. 5 సంవత్సరాలలో మంత్రులు మారిపోయారు. ముఖ్యమంత్రులు మారిపోయారు. చరిత్రే మారిపోయింది. దీనిని అన్‌సెటిల్ చేసేదానికి బిల్లు తీసుకుని వస్తున్నామంటున్నారు. దానివల్ల ఏ బీద రైతుకు లాభము వచ్చినా సంతోష పడేవాళ్ళలో నేను మొదటివాడిని. వారికి లాభం వస్తుందో లేదో గాని వారిని కోర్టుకు, ట్రిబ్యునల్‌కు సెటిల్‌మెంటు ఆఫీసరు త్రిప్పి త్రిప్పి హైకోర్టుకు ఉరికించి యిది డిఫెక్టివ్ ప్రొవిజను చెల్లదనో, థర్డ్ పార్టీ రైటు యింటర్‌ఫీర్ అయినవనో, కాన్‌స్టిట్యూషనల్ వ్యాలిడిటీ లేదనో యిలాంటి కష్టనిష్టూరాలు ఏర్పడుతాయి. నాకు తెలిసినంతవరకు చాలా మంది యీనాముదారులు వాటిని ల్యాండు సీలింగు యాక్టు క్రింద చూపించారు. వాటికి రికగ్నిషన్ యిచ్చారు. సరండరు చేశారు.

డిస్ట్రిబ్యూషను కూడా చేశారు నెల్లూరుజిల్లా పరిస్థితి తెలియదు. కర్నూలు జిల్లాకు సంబంధించి చాలా మంది డిక్లేరు చేశారు. సరండరు చేశారు. డిస్ట్రిబ్యూట్ కూడ అయిపోయినవి. సెటిల్ మెంటు ఆఫీసరు వీటి అన్నింటిని తిరుగ తోడడ, డీనోవా చేయడం కష్టం. ఇది కాంప్లికేటెడ్ పీస్ ఆఫ్ లెజిస్లేషను. ఇప్పుడు తొందర లేదు. పది ఏండ్లు కాచుకొని వున్నారు. వెంటనే జరుగ బోయేది ఏమీ లేదు. ఆగస్టు సెషనులో తీసుకురండి. ఎడ్వకేటు జనరల్‌ను, గవర్నమెంటు ప్లీడర్లును, పొలిటికల్ లీడర్లును, ఎఫెక్టెడ్ పార్టీస్‌ను కన్సల్ట్ చేయండి. అట్లా జరుగకుండా చేస్తే ప్రమాదమని చెబుతూ విరమిస్తున్నాను.

శ్రీ కె. గోవిందరావు:—అధ్యక్షా, దీనికి చాలా పెద్ద చరిత్ర వుంది. ఎస్టేటు ల్యాండు యాక్టు సెక్షన్ 3(2) డి మీద అనేక సవరణలు రావడము, ఎన్నో ఆందోళనలు జరగడం ఆంధ్ర దేశము మొత్తం మీద అందరికి తెలిసిన విషయమే. అయితే అనేకరకాల యీనాములు 1956 యీనాం ఎబాలిషన్ చట్టం మూలంగా రద్దు అయినప్పటికి మిగతా యీనాములు—దురదృష్టవశాత్తు ఆంధ్ర దేశములో ఒక భాగములో మాత్రము ముఖ్యంగా నెల్లూరు జిల్లాలో ఎక్కువగా హ్యామ్లెట్స్, కండిషన్స్, రైత్వారీ విలేజెస్‌గా వున్నటువంటివి మిగిలిపోయినవి. ఆ మిగిలిపోయినటువంటి వాటిని రద్దు చేయాలని, ఇవి నేము విలేజెస్ అని, ఇవి రైత్వారీ విలేజీగా ఉన్నప్పటికి మొత్తం మెయిన్ విలేజి అని, శివారులో కండిగాలు కూడా తప్పనిసరిగా నేము విలేజెస్ అని, వాటిని ఇనామ్సుగా ట్రీట్ చేసి అందులో ఉన్నటువంటి రైతులకు పట్టాలు ఇవ్వాలని చాలాకాలం నుంచి ఆందోళన జరుగుతున్నది. నేను అసెంబ్లీలోకి మెంబరుగా రావడం ఇది నాల్గవసారి. అప్పటినుంచీ ఇప్పటివరకు ఈ సమస్యపైన ఆందోళన జరుగుతూనే ఉంది. వారు తీసుకొని వచ్చినటువంటి అమెండుమెంటు జాగ్రత్తగా చూస్తే అందులో వీటిని కవర్ చేసే విధంగా లేదని మనవిచేస్తున్నాను. దీనిలో హైకోర్టు జడ్జిమెంటు వచ్చింది కాబట్టి దానిని ఓవర్ కం చేయడానికి, ఇనామ్ ఎస్టేట్సుగా డిక్లేర్ అయినటువంటివి, న్యాయంగా కావలసినటువంటివి ఈ కోర్టు తీర్పు రద్దు కావడంవల్ల వాటికి అధికారం కలిగిస్తున్నటువంటి అమెండుమెంటును తీసుకొనివస్తున్నాము అంటున్నారు. దానికి సెటిల్ మెంటు ఆఫీసరుకు అధికారం ఇచ్చి సెటిల్ మెంటు ఆఫీసరు ఇచ్చినటువంటి ఆర్డరును వాలిడేట్ చేసే పద్ధతిలో హైకోర్టు జడ్జిమెంటును ఓవర్ కం చేయడానికి పెట్టిన టెక్నికల్ అమెండుమెంటుగా కనిపిస్తున్నది. ఈ ప్రధానమైన సమస్య ఎన్నో సంవత్సరాల నుంచి ఉన్నది. శ్రీ అయ్యపురెడ్డిగారు మాట్లాడుతూ ఇంకా అటువంటివారు ఉన్నారా అన్నారు. ఇన్ని సంవత్సరాలు అయినా ఆ రైతులు ఇనామ్ విలేజెస్‌లో భూమిని దున్నుకొంటున్నారు. వారు విడిచిపెట్ట లేదు, థర్డ్ పార్టీ చేతులలోకి పోలేదు. అటువంటి గ్రామాల గురించి ఆలోచించాలని మనవిచేస్తున్నాను. ఇది చాలా అవసరమైనటువంటిది. అయితే ఆ పెట్టినటువంటి అమెండుమెంటు టెక్నికల్‌గా ఉంది. దానివల్ల వచ్చేది ఏమీలేదు. వీటిని రీఓపెన్ చేసి ఇనామ్ ఎస్టేట్సుగా పరిగణించవచ్చా, లేదా అని చూడడం న్యాయం. కాని మిగిలిపోయిన రైత్వారీ విలేజెస్‌లో ఉన్నటువంటి ఈ ఇనామ్

ఎస్టేట్సుగా పరిగణించవలసినటువంటి ఈ కండ్రిగాస్ హామ్‌లెట్సుకు ఈ అమెండు మెంటు కవర్ చేస్తుందా అంటే, ఇది పనికి వస్తుందా అంటే పనికి రాదు. అందుచేత ఏమి చేయాలి? సెక్షన్ 3/2/డి/ ఫ్/ డెఫినిషన్ మార్చాలి. దీని చట్టం చేసిన తరువాత సెటిల్‌మెంటు ఆఫీసరుకు వెళుతుంది. అప్పుడు ఇది ఇనామ్ ఎస్టేట్ అవుతుంది కదా అని తిరగవేసి చూస్తాడు. సెక్షను 3/2/డి/కి వెళతాడు. వెళ్ళి ఇది ఎస్టేట్ కాదు అంటాడు. అప్పుడు మీరు ఏమి చేస్తారు? అప్పుడు మళ్ళీ ఒక అమెండు మెంటు తీసుకొని వద్దామా? అందుచేత జాగ్రత్తగా ఆలోచనచేసి 3/2/డి/కి అవసరమైన సవరణ తీసుకొని గ్రామాలలో ఉన్నటువంటి ఇనాములు, శివార్లు–వీటిని కూడా రద్దు చేసే విధంగా సమగ్రమైన పద్ధతిలో అమెండుమెంటు తీసుకొని రావడం మంచిది. టెక్నికల్ అమెండుమెంటు తీసుకొనివచ్చి చేయకూడదని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. వెంకట్రావు:— అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశ పెట్టిన బిల్లును చూస్తే నాకు నూటికి నూరు పాళ్ళు అర్ధం కాలేదు. అది చూస్తే నాకు భయం వేసింది. శ్రీ అయ్యపురెడ్డిగారు మాట్లాడుతూ తర్దుపార్టీ భూములు ఆక్రమించుకున్నారా అన్నారు. వారు కూడా సెటిల్‌మెంటు ఆఫీసర్సుద్వారా సాధించుకున్నారు. మళ్ళీ సెటిల్‌మెంటు ఆఫీసర్సుకు ఈ తగాదాలు అన్ని అప్పగిస్తారు అన్నప్పుడు నాకు అనుమానం వచ్చింది. ఇవి ఒక్క నెల్లూరు జిల్లాలో ఉన్న సమస్యలే కావు. మా కృష్ణా జిల్లాలో కూడా ఉన్నాయి. దాదాపు కొన్ని వేలమంది జమీందార్లు, మొకాసాదార్లు మా జిల్లాలో ఉన్నారు. మనకు వ్యతిరేకంగా కోర్టు ఏదైతే డెసిషను ఇచ్చిందో దానిని ఓవర్ కమ్ చేయడానికి సెటిల్ మెంటు ఆఫీసరు ఒక్కడేనా మార్గం అని అడుగుతున్నాను. ఐ ఎ ఎస్ ఆఫీసర్సుకు అధికారాలుఇచ్చి వీటిని పరిష్కారం చేసుకోవడానికి ఎందుకు ఆస్కారం లేదో నాకు అర్ధం కావడం లేదు సెటిల్‌మెంటు ఆఫీసర్సుకు జుడిషియల్ పవర్స్ ఇచ్చి వారిని కూర్చో పెట్టినందువల్ల జరిగిన 2, 3 పరిణామాలు గురించి చెబుతాను. మాజివీడు తాలూకాలో ఒక గ్రామం ఉంది. ఆ గ్రామం పేరు ఇప్పుడు అక్కరలేదనుకోండి. అక్కడ కమ్యునల్ లాండ్సు ఉన్నాయి. వాటిని కాపాడవలసిన బాధ్యత రెవిన్యూ డిపార్టుమెంటుది. అది ఈనాడు ఎకరం 20 వేల ఖరీదు చేస్తుంది. దానిని రెవిన్యూ డిపార్టుమెంటు కాపాడకపోతే ఒక అధికారి సెటిల్‌మెంటు ఆఫీసరు దగ్గరకు వెళ్ళి లంచం ఇచ్చి 50 వేల ఎకరాల భూమిని అతని బిడ్డల పేర కాజేస్తే ఈ రోజున దానిని సాధించుకొనడానికి ఎంతో బాధ పడుతున్నాము. ఈ రోజున ప్రభుత్వం మేల్కొని ఆ భూమి మాది అని దక్కించుకుంటే అతను హైకోర్టుకు వెళ్ళి తీసుకొని వచ్చినటువంటి పరిస్థితి ఉంది. అదే సెటిల్‌మెంటు ఆఫీసరు మైలవరం నియోజక వర్గంలోని రెండు వేల ఎకరాల భూమిని ఎవరికో దత్తం చేయడానికి ప్రయత్నిస్తుంటే గత గవర్నమెంటు అతనిని సస్పెండు చేయడం కూడా జరిగింది. నెల్లూరు సెటిల్‌మెంటు ఆఫీసరు సంగతి మీకు చెబుతున్నాను 800 ఎకరాలను పేదలు ఆక్రమించుకున్న భూమిని వారికి స్వాధీనం చేయడానికి 5 వేల రు. లు లంచం అడిగితే నేను అతనిని పట్టించలేక పోయాను. జూన్ 30వ తేదీన అతను 12-40 p m

రిటైర్ అవుతున్నాడు. జూన్ 29న 5 వేల రు. లు ఇస్తే ఈ భూమి మీకు దక్కుతుంది లేకపోతే జమీందార్లకు వెళుతుంది లేకపోతే ప్రభుత్వానికి వెళుతుందని బెదిరించిన సంఘటన ఉంది. శ్రీ నరసారెడ్డి గారిని మా తాలూకాకు తీసుకోని వెళ్ళి వాటికి పరిష్కార మార్గం కోరాను. నెల్లూరు సెటిల్‌మెంటు ఆఫీసులో పరిష్కారం కావలసిన భూములు నూజివీడు తాలూకాలో మైలవరం నియోజకవర్గంలో ఉన్నాయి. ఇక్కడనుంచి ఈ భూములలోని జనం అంతా అక్కడికి వెళితే లంచం పెట్టిలేదన్నచో ఎందుచేతనో ఒక్కొక్క కేసు 10, 15 సంవత్సరాలు నుంచి నెల్లూరు సెటిల్‌మెంటు ఆఫీసరు త్రిప్పుతున్నాడో లేదో ఆ రికార్డ్సు చూడండి. అటువంటి సెటిల్‌మెంటు ఆఫీసర్సును ఈ రోజున ఈ బిల్లుద్వారా తీసుకోనివస్తే పరిస్థితి ఎలాగుంటుందో ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. ఒక గ్రామంలో 800 ఎకరాలు భూమిని ఒక రాణిగారు అమ్ముకున్నారు. ఆ భూమి ఎక్కడ ఉందో అమ్మిన రాణీగారికి తెలియదు, కొనుకున్నవారికి తెలియదు. అందులో 30 సంవత్సరాలనుంచి ఉన్న పేదలు దానికి పట్టాలు ఇమ్మని అడుగుతూ ఉంటే రెవిన్యూ సెటిల్‌మెంటు ఆఫీసరు కాని ఎస్టేట్‌లో ఉన్నటువంటి సెటిల్‌మెంటు ఆఫీసరు కాని ఈ రోజున పట్టాలు ఇచ్చే దిక్కులేదని మనవిచేస్తున్నాను. శ్రీ వీరమాచనేని వెంకటనారాయణగారు ఒక స్టేట్‌మెంటు ఇచ్చారు. ఎస్టేట్ ఎబాలిషన్ అయిన తరువాత ఒక దేవాలయం భూమిని మూడు వేల ఎకరాలు అమ్మకుంటే అయ్యపురెడ్డిగారు చెప్పిన సమస్య అటువంటిచోట్ల వస్తున్నది. 8 మంది రైతులు దానిమీద మారారు. అమ్మే హక్కు ఆ రాణిగారికి లేదు. కోనే హక్కు అ రైతుకూ లేదు, కోనే హక్కు ఆ రైతుకూ లేదు. 8 మంది రైతుల చేతులు మారింది ఆభూమి. ఇప్పుడు ఈ యాక్టు ద్వారా ఎవరిమీదకు వెళతాము. నిన్న కూడా సెటిల్‌మెంటు ఆఫీసరు దగ్గరకు 800 ఎకరాలకు సంబంధించి వెళితే ఈ భూమి నాది అని ఎవరూ అడగడం లేదు. ఒక సర్వే నెంబరులో ఉన్న 1800 ఎకరాలు భూమికి పట్టాలు ఇచ్చారు. మిగిలినదానికి పట్టాలు ఇమ్మంటే ఈ ఆఫీసర్సు మాకు తెలియదు అంటున్నారు. ఇటువంటి సమస్య వస్తున్నది. 1950లో ఏ రెవిన్యూ డిపార్టుమెంటు అయితే ఫలానా భూమి అమ్ముకోవడానికి వీలులేదని చెప్పిందో ఆ భూమిని 1969లో ఏ రెవిన్యూ మంత్రిగారు 240 ఎకరాలకు పట్టాలు ఇచ్చారని మనవి చేస్తున్నాను. ఇప్పటికీ అటువంటివి అనేక గ్రామాలు ఉన్నాయి. వందలు ఎకరాలు పెద్దలు కొనుక్కున్నారు. టేకెన్ ఓవర్ విలేజస్ అన్నారు: నాన్ టేకెన్ ఓవర్ విలేజస్ అన్నారు. ఈ అగమ్యగోచరంలో మాకు ఏమీ అర్థంకాని పరిస్థితిగా ఉన్నది. మీరు అధికారులను కూడా దగ్గిర పెట్టుకుని వేల ఎకరాలు పేదలకు పంచిపెట్టడానికోసమని. లేకపోతే పేద రైతు 5 ఎకరాలు, 10 ఎకరాలు కొనుక్కొని సాగుచేసుకుంటుంటే దానిని పరిశీలన చేయడానికి సన్నద్ధపడితే ఈ ఏక్టును తీసుకురండి, దీనిని కూడా బలపరచడానికి మాకు అభ్యంతరం లేదు. కానీ ఇది మాత్రం అర్థం అయ్యే పరిస్థితిలో

లేదని మనవిచేస్తున్నాను. మా అనుమానాలు తీర్చవలసిన బాధ్యత మీకు ఉంది. రెవిన్యూ డిపార్టుమెంటు కనక ఈ విధంగా నడిచేటట్లుంటే వెనకాల అనేకమంది పేదల ప్రాణాలు మునిగిపోతున్నాయి. ఈ అర్థం కాని కాగితాల మధ్య అని మనవిచేస్తున్నాను.

శ్రీ పూల సుబ్బయ్య:—1948 ఎస్టేట్ ఎబాలిషన్ ఏక్టు క్రింద ఎస్టేట్సు ఎబాలిష్ కాబడ్డాయి. కానీ ఖండ్రికలు, హిస్సాశ్రోత్రియాలు, శివార్లు ఈ రకాలు మాత్రమే 3—2 డి క్రిందకు రాలేదు. వాటిని గురించి ఏమి చేయాలి అనే విషయం ఉన్నది. నా దగ్గిర ఇన్‌ఫర్‌మేషన్ ఉన్నది. నేను రాజంపల్లి, కోడూరు పోయినప్పుడు కోడూరులో 7 గ్రామాల రైతులు ఒక మెమోరాండం ద్వారా అందించారు. అక్కడ శ్రోత్రియందారు నాకు హక్కు లేదని వదులుకున్నాడు. కానీ అక్కడ క్లైము అయిపోయిందని చెప్పి సెటిల్‌మెంట్ ఆఫీసరు అది మీకు పట్టాలు ఇవ్వడానికి వీలులేదు అని చెబుతున్నాడు. ఇప్పుడు దీనిక్రింద అటువంటి గ్రామాలు వచ్చి ఎంక్వయిరీ చేసి అక్కడ ఉన్న రైతాంగానికి పట్టాలు దక్కాలి. రాజంపేట తాలూకా శ్రోత్రియాలు నేతివారిపల్లి, మంగంపేట, నరిసింగరాజుపురం, కోట వెంకట్రాజుపురం, తుమ్మికొండ అగ్రహారం, తిమ్మాయపాలెం వగైరా 7 గ్రామాలలో అక్కడివారు చెప్పారు ఈ ఎమెండ్‌మెంట్ వారికి చక్కగా అన్వయించబడుతుంది. ఇటువంటివి రాష్ట్రంలో ఇంకా 30, 40 గ్రామాలు ఉండవచ్చు. వాటివిషయం ఇది వచ్చిందని నేను అనుకుంటున్నాను. శ్రోత్రియాలు 1956 లో నాన్ ఇనామ్ ఏస్టేట్సు క్రింద వచ్చాయి. వాటిలో రైతాంగానికి రెండు భాగాలు, శ్రోత్రియందారుకు ఒక భాగం అని — ఉన్నది. ఈ ఒక్క భాగమనేది ఎక్కడ ఇవ్వాలి అనేది వచ్చింది. రైతులు శ్రోత్రియందారులు తగాదాపడి కోర్టులకు పోతున్నారు. ఇక్కడ ఒకటి చేయాలి. ఆ 1/3 వ భాగం కూడా తీసుకొని రైతుకు నష్టపరిహారం చెల్లించే పద్ధతిలో ఎమెండ్‌మెంట్ కూడా చేస్తే బాగుంటుంది. ఆ విధంగా దీనిని నాన్ ఇనామ్ ఎస్టేట్సుకు కూడా అన్వయింపచేసి త్రీ — టు, డి యొక్క వినియోగాన్ని మీరు ఉపయోగించుకొని ఆ విధంగా రైతాంగానికి మేలు చేయండి. అయ్యపరెడ్డిగారు చెప్పినట్లుగా చేతులు మారాయి. చాలా ఏలియనేషన్సు జరిగాయి. అతి జాగ్రత్తతోటి వారికి పట్టాలు ఇచ్చేది కూడా చేయాలి. లేకపోతే కోర్టుకు వెళ్ళి అసలు చట్టాన్నే మరల తిరగతోడే పరిస్థితి వస్తుంది. అట్లాంటి విషయాలలో కూడా మీరు సరైన చర్య తీసుకోవాలి. ఆ విధముగా ఈ ఎమెండ్‌మెంట్ మీరు ఉపయోగించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:—అధ్యక్షా, ఇప్పటివరకు ఈ ఎస్టేట్సు ఎబాలిషన్ ఎక్టులో ఉన్నటువంటి సాధకబాధకాలను, కోర్టు జడ్జిమెంట్సును పరిశీలించిన తరువాత కాస్త అలస్యం అయినా ప్రభుత్వం ఈ అమెండ్‌మెంట్ తీసుకువచ్చి ఇనాం ఎస్టేట్సు క్రింద డిక్లేర్ కాని గ్రామాలను లేక కోర్టుల ద్వారా ఇబ్బంది అయిన గ్రామాలను ఇనాం ఎస్టేట్సు క్రింద డిక్లేర్ చేసి రైతులకు పట్టాలు ఇవ్వాలనే

సదుద్దేశ్యంతో దీనిని తీసుకు వచ్చాము. అయ్యపురెడ్డిగారు ఈనాం రైతులకోసం పోరాడిన వ్యక్తి. ఈరోజు ఈ బిల్లు వస్తే వారు దీనికి స్వాగతం చెబుతూ లోపాలు ఉంటే సవరించండని చెబుతారని నేను ఆశించాను. కాని వారు ఇప్పుడు ఇది ఉపయోగమే లేదు అన్నారు.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:— స్వాగతం చెబుతూనే ఉన్నాను. కానీ వారికి మంచి చేసే బదులు కీడు చేస్తుందేమోనని అన్నాను. ఏక్టు పాసు అవుతూనే డైరక్టుగా ఎడ్వకేట్ను దగ్గరకు ఉరకాలి వాళ్ళు. అల్టిమేట్‌గా వారికి భూమి వస్తుందో రాదో గాని ఇప్పుడు ఉండేవి తువరం అవుతుంది.

12-50 p.m. శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:— ఉపయోగపడదనే అన్నారు ఆయన. నాకు తెలిసినంతవరకు ఈ ఏక్టు తీసుకు వచ్చి నాముందు పెట్టినప్పుడు నేను అడిగాను దీని వల్ల ఎంత ప్రయోజనం ఉంటుంది. ఇంకా ఇలాంటి ఎన్ని గ్రామాలు ఉన్నాయి ఆంధ్రదేశంలో ఎన్ని గ్రామాలలో ఉన్న రైతులకు ఇది ఉపయోగపడుతుంది అని. అంటే సుమారు 30 గ్రామాలు ఉన్నాయి. పూల సుబ్బయ్యగారు చెబుతున్నారు 30 కాదు ఆయన ప్రాంతంలో ఇంకా చాలా గ్రామాలు ఉన్నాయని. ఒక డికేడ్ తరువాత ఇప్పుడు ఎమేండ్‌మెంట్ తీసుకురావడం అంటే నిజంగా ప్రభుత్వ జాప్యమే. ఇప్పటికైనా తీసుకు రాగలిగామని సంతోషిస్తున్నాను. ఒక భయం వారు వ్యక్తం చేశారు. చేతులు మారాయి, భూములు థర్డు పార్టీలు ఇన్నోసెంటుగా కొన్నారు అని. కొని అక్యుపేషన్‌లో ఉంటే అక్యుపేషన్ రైట్ ఉంటుంది కాబట్టి దాని విషయంలో ప్రభుత్వం ఎప్పుడూ రక్షణ ఇస్తుంది.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:— ఆక్యుపేషన్ రైట్ ఉండదు ఒరిజనల్ రైట్ ఉండి ఆ భూమిని సేద్యం చేసుకొని ఈనాందారుతో వ్యాజ్యం చేసి ఓడిపోయి ఇవిక్టు కాబడ్డాడో ఇవిక్టు అయినతరువాత ఈనాందారు వేరే ఎవరికో అమ్మేసుకొని

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:— అట్లాంటివి ఉండవు అన్నారు మీరు

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:— ఇప్పుడు ఒక్కొక్కరి దృక్పథం ఒక్కొక్క పద్ధతిలో ఉంటుంది. ఆంధ్రదేశంలో ఉన్న 21 జిల్లాకు ఈ ఎమెండ్‌మెంట్ వర్తిస్తుంది. 30, 40 గ్రామాలలో ఉండవచ్చును. ఈ సెక్షన్ ప్రకారం చాలా ఇనాం గ్రామాలు కనీసం 400, 500 కేసులు ట్రిబ్యునల్సులో ఫైల్ అయిన కేసుల లిస్టు తెప్పించండి తెలుస్తుంది. 400,500 కేసులలో మళ్ళీ తిరగతోడవలసిన పనిపడుతుంది. Again you have to start de novo enquiry. నేను వప్పుకుంటున్నాను. కొన్ని మార్కాపురం తాలుకాలో, కడపజిల్లాలో, నెల్లూరు జిల్లాలో ఇప్పటికి ఉన్నాయి. చాలా గ్రామాలలో పోరాటం ముగిసి పోయింది. అన్నిటిలో థర్డు పార్టీలు ఉన్నాయి. సీలింగ్ ఏక్టు క్రింద కూడా సరెండరు చేశారు.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:— ఉన్నదానితో సర్దుకున్నారంటే బహుశా ప్రభుత్వం చర్య తీసుకున్న దానివల్ల అలా జరిగియుండవచ్చు. ఈరోజు మేము చర్య తీసుకుంటున్నాము. అందువల్లే వారికి న్యాయం చేకూరాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని

బలపరచమని కోరుతున్నాను. గోవిందరావుగారు గర్భఖండ్రికులు దీని క్రింది రావు అన్నారు. దీంట్లో సవరణలు లేవని కేబినేట్ పూర్వం దీనిని పరిశీలించినట్లు కన్పిస్తున్నది. అలాంటి సవరణ తీసుకురావడానికి ప్రభుత్వం తిరిగి ఆలోచిస్తున్నది. ఈ చట్టం ద్వారా తప్పినవి ఏమన్నా ఉంటే మళ్ళీ తీసుకు వస్తామని హామీ ఇస్తున్నాను. తిరిగి సవరణ తీసుకురావడానికి కూడా వెనుకాడము. వారు పోరాడిన వారి కోసమే తిరిగి ప్రభుత్వమే ఈనాడు పోరాడుతుంది. కాబట్టి సవరణలు ఎప్పుడైనా సరే తీసుకోవచ్చు తప్పకుండా ప్రజలకు న్యాయం చేకూరుస్తాము. ఈ బిల్లును బలపరచమని కోరుతున్నాను.

శ్రీ కె. గోవిందరావు:— దానిని కూడా కలిపి క్రాంప్రహెన్సివ్ గా ఒక బిల్లు తీసుకువస్తే తృప్తికరంగా ఉంటుంది. ఎందుకంటే మంత్రిగారి జిల్లాలోనే అటువంటివి చాలా ఉన్నాయి.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:— అవన్నీ కవర్ అవుతాయి అంటున్నారు మా ఆఫీసర్లు. ఆ చిన్న ఎమెండ్‌మెంట్ తేవడం పెద్ద పని కాదు. దానికోసం ఈ పెద్ద బిల్లు ఆపవలసిన పని లేదు. అందుకే అలాంటివి నేను తప్పకుండా పరిశీలిస్తాను. పాలడుగు వెంకటరావుగారు సెటిల్‌మెంట్ ఆఫీసర్ల పెద్ద రియాక్షన్ ఉందన్నారు. నిజమే. ఆ సమస్య అటువంటిది కాబట్టి. ఒక పర్టిక్యులర్ ఆఫీసర్ గురించి వారు కొన్ని విషయాలు చెప్పారు. అవి ముందుగా ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చి వుంటే బాగుండేది. నేను రెవిన్యూ మంత్రిగా పదవి స్వీకరించినప్పుడు అధికారులను పిలిచి ఈ సెటిల్‌మెంట్ అనేది మన రెవిన్యూ డిపార్టుమెంట్‌కు ఒక కేన్సరుగా ఉన్నది. దీనిని ఎలా చేయాలి అని అడిగాను. నేను అయ్యపురెడ్డిగారితో కూడా మాట్లాడుతున్నాను. వీటి అన్నిటి గురించి నేను వీటిని కొంత అర్థం చేసుకొనడానికి కొంచెం సమయం ఇవ్వాలని కోరుతున్నాను. వీటి అన్నింటిని ఫైనల్‌గా రెవ్యూ చేసే అధికారం ప్రభుత్వానికి ఉంది. ఇదివరకు డైరక్టరు వరకే ఉంది. ఇప్పుడు ప్రభుత్వంవరకు అధికారం ఉండేట్లుగా తీసుకుంటున్నాము. అందువల్ల కొంతవరకైనా దీనిని బాగుచేయడానికి సాధ్యపడుతుందనే నమ్మకం ఉంది. దీనిని ఈ రోజు వచ్చిన సవరణలతో ఏకగ్రీవంగా ఆమోదించండి. తిరిగి మీతో సహకరించడానికి, రైతుల సమస్యలు పరిష్కరించడానికి ఈ ప్రభుత్వము ఎప్పుడూ సిద్ధముగా ఉంటుందని దీనిని సమర్థించమని ప్రార్థిస్తున్నాను.

శ్రీ బి. శ్రీరామమూర్తి :—ఇందులో మంత్రిగారు ఒక మాట చెప్పారు. పెద్ద మొత్తము కాంపెన్‌సేషన్ క్రింద చెల్లించవలసింది ఎక్ప్యామ్‌లేటు అయిపోయింది, క్లెయిమెంట్సు ఎవరూ లేరు దానిని ఫర్‌ఫిట్ చేయవలసి ఉంటుందని అన్నారు. అంటే కాంపెన్‌సేషన్ మొత్తము ఎంత ఉంది? ఎంత కాలము నుంచి ఉండిపోయింది? డబ్బు ముట్టవలసిన వారు పుచ్చుకోకుండా ఎందుకు ఉన్నారు? కనీసం క్లెయిము చేయకుండా ఎందుకు ఉన్నారు? అసలు అటువంటి పరిస్థితి ఎందుకు వచ్చింది? కంటెస్టు చేసే వారు ఉంటే ఉండవచ్చు

కాని దానికి రైట్‌ఫుల్ క్లైయిమెంటు ఉంటాడు. అసలు క్లయిమెంటు లేని పరిస్థితి ఎట్లా ఉంటుంది ? దానిని రెమిడీ చేసే బదులు ఆ డబ్బును మీరు కాజేసే దానికి ప్రయత్నము చేయడము అన్నది ఏమయినా బాగుందా ? ఎందుకు మీరు ఈ ప్రయత్నము చేస్తున్నారు ? ఈ విషయాలు మీరు దయచేసి చెబుతారా ?

శ్రీ యన్. జనార్ధనరెడ్డి :—ఎంత మొత్తము ఎక్యూములేటయిందని నేను డిపార్టుమెంటు వారిని అడిగితే సుమారు 48 లక్షల వరకు ఉంటుందని చెప్పారు. క్లైయిమ్ చేసే వారు లేకపోవడం వల్ల ఇది ఒక సమస్యగా ఉంది, చాలా మంది క్లైయిమ్ చేయడం లేదు. బహుశా కోర్టులకు వెళ్ళనందువల్ల చేయడం లేదేమో ? ఇంత పెద్ద మొత్తము కోర్టులో లాకప్ అవడం మంచిది కాదనే ఉద్దేశముతో దీనికి ఒక టైము లిమిట్ పెట్టి ఆరు నెలల్లో క్లైయిమ్ చేయకపోతే ఫరఫిట్ చేయడానికి ప్రయత్నము చేస్తాము.

1-00 p. m. శ్రీ బి. శ్రీరామమూర్తి :—ఎవరూ క్లైయిమ్ చేయకపోవడానికి ఏవో డిఫికల్టీస్ ఉండి ఉంటాయి. ఒకటి రెండు కేసులు మీరు స్టడీ చేసి చూస్తే ఆ ఇబ్బంది ఏమిటో తెలుస్తుంది తప్ప ఇక్కడ కూర్చుని చెప్పడం కష్టము, అటువంటి స్టడీ చేయకుండా రైట్‌ఫుల్‌గా చెందవలసిన వారికి చెందనివ్వకుండా మీరు తీసుకోవడానికి ప్రయత్నించడం ఏమయినా బాగుందా ? మీరు టైము ఇస్తాము అన్నారు. బాగుంది, ఇది వరకు ఇచ్చారు, పొడగించడానికి అవకాశం ఉంది. ఇప్పుడు పొడిగించే అవకాశం తీసేసారు. ఆల్ రైటు. తీసేయండి. మీరు ఇప్పుడు ఏమి చేయబోతున్నారు ? వారు క్లైయిమ్ చేయలేదని గవర్నమెంటు క్లైయిమ్ చేసి తీసుకోబోతోంది. దీని వల్ల ఇచ్చిన కాంపెన్‌సేషను తక్కువ. అటువంటి పరిస్థితిలో దీనిని కూడా కాజేయడము ప్రభుత్వానికి బాగుండదు. ధర్మము కాదు. ఎవరు రైట్‌ఫుల్ క్లైయిమెంట్సు అని గవర్నమెంటు అనుకుంటుందో అటువంటి వారికి నోటీసులు ఇవ్వండి. ఫలానా వారు రైట్‌ఫుల్ క్లైయిమెంట్సు వారికి ఇస్తున్నాము, ఎవరికయినా అబ్జక్షన్సు ఉంటే చెప్పమని మీరు నోటిఫై చేయండి. ఎవరూ ఆబ్జెక్టు చేయకపోతే మీ దృష్టిలో ఎవరయితే రైట్‌ఫుల్ క్లైయిమెంట్సో వారికి ఇవ్వండి. ఎందుకంటే మీరు తీసుకొనే పద్ధతి బాగుండదని నేను మనవి చేస్తున్నాను. ఆ రకంగా చేయండి. అసలే వారి బ్రతుకులు పోయాయి. వారి డబ్బు పుచ్చుకొని ప్రభుత్వము ముందుకు రావడం కష్టము. ఈ ఆలోచన మంత్రిగారు చేయడం మంచిది కాదు. దీనిని తిరిగి పునరాలోచన చేయండి. మీరు ఒక నిర్ణయం చేయండి. ఎవరు రైట్‌ఫుల్ క్లైయిమెంట్సో ఆలోచించి చేయండి. వారికి ఇస్తామని డిక్లేర్ చేయండి. ఎవరికైనా అబ్జెక్షనులు ఉంటే వాటిని మీరు విని డిస్పోజు చేయండి కాని తీసుకోడానికి మాత్రము ప్రయత్నం చేయవద్దని నేను ఇంకొకసారి మనవి చేస్తున్నాను.

శ్రీ యస్. జనార్ధనరెడ్డి :—అసలు క్లెయిమ్ చేసే వ్యక్తులే లేనప్పుడు మేము ఏమి చేయాలి ? ఎవరూ క్లెయిమ్ చేయడానికి ముందుకు రావడం లేదు. రైట్‌ఫుల్ క్లెయిమెంటు ఉంటే ఆరునెలల లోపల ఎవరయినా రావచ్చు. మేము నోటీసు ఇచ్చాము. గెజిట్లో నోటిఫికేషను ఇచ్చాము. అయినా క్లెయిమ్ చేసేవారు లేకపోతే మేము ఏమి చేయాలి. ఏమయినా ఉపాయం ఉంటే ఖాట్టం శ్రీరామమూర్తిగారు చెప్పాలి.

శ్రీ బి. శ్రీరామమూర్తి :—భూకామందు, ఈనామ్‌దారు ఎవరయితే ఉన్నారో వారు ఎందుకు ముందుకు రారు ? నాకు ఆశ్చర్యముగా ఉంది. వారు రావడం లేదు అంటే ఎడ్మినిస్ట్రేటివ్ మెషినరీలో ఏదో డిఫెక్టు ఉంది. మన ప్రొసీజరులో ఏదో పొరపాటు ఉంది. ఒకసారి దానిని పరిశీలన చేయడం మంచిది. కాని ఆ డబ్బు కాజేయడానికి ప్రయత్నం చేయడం అన్నది మంచిది కాదు. నేను విజ్ఞప్తి చేస్తున్నాను. నేను ఖచ్చితముగా ఎటువంటి లోపము, పొరపాటు ఉందని చెప్పలేదు. చెప్పడానికి నాదగ్గర ఆధారాలు లేవు. నేను ఊహించలేను కూడా. భూకామందు ఉన్నాడు, ఈనామ్ దారు ఉన్నాడు. అతని భూమి తీసుకుంటే ఎందుకు క్లెయిమ్ చేయడు ? భూమి పోయి డబ్బు కూడా పోవాలా ? కనీసం మిమ్మలని అడగనే అడగడా ? ఎలాగ ఉహించమన్నారో చెప్పండి. నాకయితే అర్థము కావడంలేదు.

శ్రీ యస్. జనార్ధనరెడ్డి:— శ్రీరామమూర్తిగారికి అర్థము కాలేదు, నాకూ అర్థముకాలేదు. ఇప్పుడు మేము చట్టరీత్యా నోటీసు ఇస్తాము. మీ క్లెయిమ్ ఇదిగో, మీరు తీసుకోండని చెపుతున్నాము తరువాత గెజిట్‌లో నోటిపై చేస్తున్నాము. ఇవి అన్ని అయిన తరువాత కూడా ఎవరూ రాకుండా ఉంటే ఏమి చేయమంటారు ? ఆ నిధులు అలాగ లాకవ్ అయినందువల్ల ప్రయోజనం ఏమిటి ? దానిని ఎవరికి చెందకుండా చేయాలన్నది మా ఉద్దేశము కాదు. దాని గురించి టైము లిమిట్ పెట్టి, ఎక్స్‌టెన్సన్ ఇవ్వకుండా పోతే క్లెయిమెంట్సు ఎవరయినా వచ్చి తీసుకుంటారనే ఉద్దేశముతోనే టైము లిమిట్ పెట్టవలసి వచ్చింది. ఆది ఆ ఉద్దేశముతోనే చేశాము.

శ్రీ బి. శ్రీరామమూర్తి :— మరల విజ్ఞప్తి చేస్తున్నాను. తరువాత మీ ఇష్టం. ఫైనల్‌గా మీ ఇష్టం వచ్చిన నిర్ణయం తీసుకోండి. ఎందుకంటే ఇది వారికి చెందవలసిన డబ్బు. మీరు ఇవ్వకుండా ఉన్నారు. అది డబ్బు అనుకుంటున్నారేమో కాదు నిప్పులు. అది మీరు పట్టుకుంటే అంటుకుంటుంది. ఇది న్యాయమూ, ధర్మమూ కాదు. తిరిగి దీనిని ఆలోచన చేయండి. ఈవేళ కాకపోతే రేపు తీసుకురండి. 5,10 కేసులు స్టడీ చేయకుండా దీనిని ఈవేళ ప్రవేశపెడితే ఎట్లాగ ?

I appeal to the Minister once again to take time to Ponder over the matter, to analyse the reasons and ultimately do them justice. నేను వారిని కోరుతున్నాను, తరువాత వారి ఇష్టము.

శ్రీ పి. శ్రీరామమూర్తి:-- గౌరవ ప్రతిపక్ష సభ్యులు శ్రీరామమూర్తి గారు కూడా చెప్పారు. అసలు ఏక్చువల్‌గా ఈ ఆక్టు వచ్చి కోర్టుల పరిష్కారము జరిగేటప్పటికి అప్పటి జనరేషన్ అంతా పోయింది. వారి తాలూకు తరువాత సంతతి వచ్చి కోర్టులలో సర్టిఫికేట్లు పెట్టుకొని డబ్బు సెక్యూర్ చేసుకొనే దానికి వారికి ఆ పరిస్థితి తెలియకుండా ఉంది. ఇప్పుడు మినిష్టరుగారు స్పెషిఫిక్ టైంలిమిట్ పెట్టారు. వారు పేపరు పబ్లికేషన్ ఇచ్చి, అప్పటికి ఎవరు రాకపోతే ఈ మొత్తాలు వేస్టు కాకుండా రికవ్ చేసుకోవడం మంచిది. కాని వారి డబ్బు వారికి అందడానికి పరిస్థితి ఏర్పాటు చేయడానికి కొన్ని అవకాశాలు ఇమ్మని నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—ఇది చాలా కాంప్లికేటెడ్ పీస్ ఆఫ్ లెజిస్లేషను. ఎందుకంటే దీనికి చాలా పెద్ద హిస్టరీ ఉంది. చాలామంది మేధావులు, న్యాయవాదులు దీనిని తలక్రిందులు చేసే అవస్థ పెట్టారు. అందుకోసం మంత్రిగారికి ఇది త్వరగా అవగాహన—జనార్ధనరెడ్డిగారికే కాదు ఎవరికైనా సరే—అనేటప్పటికి కావడానికి ఇది చాలా కాంప్లికేటెడ్ సబ్జక్టు. దీనికి పెద్ద హిస్టరీఉంది. అందుకోసం తొందరపడి చేయవలసిన అగత్యము కాదు. ఫస్టు రీడింగు అయింది, సెకండు రీడింగు కన్సిడరేషనని పోస్టుపోను చేయండి. ఈలోగా మరొకసారి పునరాలోచన చేయండి. ఎందుకంటే ఇప్పుడు 1.ఎ తీసుకువచ్చారు. ఇక్కడ orders of the Settlement Officer and the Government must be deemed to be final from the very beginning 10 years——— రెట్రాస్పెక్టివ్‌తో 1.ఎ ఇస్తున్నారు. ఇప్పుడు పాటడుగు వెంకట్రావుగారు సరిగా చెప్పారు. రేపు లిటిగేషను మొదట సెటిల్‌మెంటు ఆఫీసరు దగ్గర మొదలవుతుంది. సెటిల్‌మెంటు ఆఫీసరు డెసిషన్ మీద ఈనామ్ ఎబాలిషన్ ట్రిబ్యునలుకు పోతాడు. అక్కడ నుండి హైకోర్టుకు వస్తుంది. ఇది సాల్వు కాదు. వారిని లిటిగేషనుకు పొమ్మని మీరే తోలేస్తున్నారు. వారికి వచ్చిన కొత్త హక్కులను రక్షించుకోడానికి లిటిగేషనుకు పొమ్మంటున్నారు. ఇలా వారిని పంపించడము కాకుండా అది రైటు ఆర్ రాంగు అన్నది క్విక్‌గా, స్పీడుగా తేల్చే ప్రొవిజను ఉండాలి. దాని గురించి సాంగోపాంగముగా ఆలోచించడానికి తరువాత సెషను వరకు వాయిదా వేసుకోండి. ఫస్టు రీడింగు పెట్టారు కదా, సెకండు రీడింగు చేయకుండా వదిలిపెడతాము. దాని గురించి గోవిందరావుగారు, సుబ్బయ్యగారు చెప్పారు. ఇంకా దీనిని ఇంప్రూవ్ చేసే దానికి స్కోపు ఉంటుందేమో? జాయింటు సెలక్టు కమిటీకి పంపించే దానికి మీకు ఓపిక లేకుంటే అడ్వకేట్-జనరలును గాని లేకపోతే గవర్నమెంటు ప్లీడరునుగాని లేకపోతే దీనికి సంబంధించిన న్యాయవాదులనుగాని ఒకసారి మీరు కన్సల్టు చేయండి. అగస్టు సెషనులో తీసుకురండి.

Mr. Deputy Speaker :—I think, the Minister will agree to it.

Sri N. Janardhana Reddy :—I have no objection to postpone it.

Sri Battam Sriramamurthy :—We congratulate the Minister.

శ్రీ కె. గోవిందరావు:—అధ్యక్షా, దీనిని జాయింట్ సెలెక్టు కమిటీకి రిఫర్ చేయాలని నేనొక ఎమెండ్‌మెంట్ యిచ్చాను. మనం చాలా సంవత్సరాలు ఆగాము. దీనిని కాంప్రెహెన్సివ్‌గా చేస్తే మంచిది. కాబట్టి యీ అమెండుమెంటు గురించి పునరాలోచన చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. శ్రీరామమూర్తి:—ఇంతవరకూ ఏ మంత్రిగారు కూడా పోస్టుపోన్ చెయ్యలేదు. అట్లాగే దీనిని జాయింట్ సెలెక్టు కమిటీకి కూడా పంపించాలని కోరుతున్నాను. వారిని కంగ్రాట్యులేట్ చేస్తున్నాను.

Sri N. Janardhana Reddy:—Let us postpone it now and discuss it later and then decide.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:—అధ్యక్షా, సవరణ విత్‌డ్రా చేసుకోవడానికో, పోస్టుపోన్ చెయ్యడానికో హౌస్ పర్మిషన్ తీసుకోవడం అవసరం.

Mr. Deputy Speaker:—Automatically it gets postponed along with the entire thing. I don't think, it requires any consent of the House.

## The Andhra Pradesh Municipalities (Fourth Amendment) Bill, 1978

Sri Vadde Nageswara Rao:—Sir, I beg to move: 1-10 p. m

"The Andhra Pradesh Municipalities (Fourth Amendment) Bill, 1978 be taken into consideration"

Mr. Deputy Speaker:—Motion moved.

*శ్రీ యం. జగన్నాథం:—అధ్యక్షా, పురపాలక సంఘాల ఎన్నికలు వాయిదా వేయడం కొరకు యీసారి 18 సం. లకు వోటు హక్కు కలిగించడమనే అవకాశాన్ని తీసుకుంటున్నారు. గతంలో కూడా యీ కాంగ్రెసు ప్రభుత్వాలు-ముఖ్యంగా గత 10 సంవత్సరాలనుంచి పంచాయతీ ఎన్నికలతోబాటు యీ పురపాలక సంఘాల ఎన్నికలు కూడా ఏదో కారణం చెబుతూ వాయిదా వేస్తున్నారు. తద్వారా అటు పల్లెవాసులకూ, యిటు పట్టణవాసులకూ కూడా యీ ప్రజాస్వామ్యంపై నమ్మకంలేని స్థితికి యీనాడు తీసుకొచ్చారు. ఇక పరిపాలనా సంబంధంగా చూస్తే— యీ స్పెషల్ ఆఫీసర్స్, ఇతర సిబ్బంది, లే అవుట్ సంబంధించిన సాంకేతిక చట్టాలు ఎంతో అవినీతితో కూడి వున్నాయి. మా వరంగల్లులో ఇటీవల లే అవుట్‌కు అధికారికి సంబంధించిన ఒక అవినీతి నిరోధక శాఖ వారు పట్టుకున్నారు. పట్టుకున్న తరువాత—అతను సస్పెండ్ అయినారను కొండి—మిగతా సిబ్బంది గాని, ఆఫీసర్స్‌గాని కొత్త పద్ధతులలో లంచం ఎట్లా పట్టుకోవాలనే విధంగా వారు ఆలోచిస్తున్నారేగాని. అవినీతి మాత్రం తగ్గలేదు. ఈ అవినీతిని తగ్గించాలనే ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకోవాలో ఏమాత్రం ఆలోచించడం లేదు. ప్రజా ప్రతినిధులు ఆఫీసర్స్‌వద్దకు పోయి మాట్లాడే అవకాశం కూడా లేదని నేను మనవిజేస్తున్నాను.

రెండవది — ఈ అంశాలలో చైర్మన్‌ను నేరుగా ఎన్నుకోవడం ఒకటి, మాకు అభ్యంతరం లేదు. మీరు ఏవిధంగా ఎన్నికలు జరిపినా, ఆ ఎన్నికలు త్వరగా జరపమని. ప్రత్యక్ష ఎన్నికలు జరిపిన దానిని కూడా మేము స్వాగతిస్తామని చెబుతున్నాను. అధికార పార్టీ ప్రతిరోజూ బలహీనవర్గాలు, వెనుకబడిన వర్గాలు అని ప్రతిరోజు స్తోత్రం చేస్తున్నారు. ఇందులో యీ అంశం కూడా వుంది కాబట్టి బలహీనవర్గాలకు, హరిజనులకు, గిరిజనులకు ఎక్కువశాతం రిజర్వేషన్లు కేటాయించినట్లయితే కూడా దానిని మా పార్టీ తప్పక బలపరుస్తుందని చెబుతూ ఎన్నికల కార్యక్రమాన్ని త్వరగా చేపట్టవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ యస్. అళ్వార్ దాస్ :— అధ్యక్షా, మన దేశంలో ప్రజాస్వామ్యం నిలబడగలగాలంటే నిజమైన అధికారాలు యీ పురపాలక సంఘాలకు, పంచాయతీలకు అప్పగించవలసిన అవసరం వుంది. ఎందుకంటే ప్రజలయొక్క దైనందిన కార్యక్రమాలతో వీటి కార్యకలాపాలు ముడిపడి వుంటాయి. ఇవి చాలా దగ్గరగా వుంటాయి. ప్రజలకే అధికారాలు యిచ్చిననాడు వారి యొక్క కార్యకలాపాలు వారే చేసుకునే అవకాశం చేకూరుతుంది. అప్పుడే మంచివారు, అనెస్టీవున్నవారు, చదువుకున్నవారు, పెద్దవారు యీ కార్యకలాపాలలో కలగజేసుకుంటారు. కేంద్రం యొక్క అధికారులు, రాష్ట్రం యొక్క అధికారులు ఎట్లానయితే రాజ్యాంగములో పొందుపరచారో ఆదేవిధంగా వీటికి కూడా విస్తృతమైన అధికారాలు యిచ్చి అందులో పొందపరచవలసిన అవసరం వుంది. అయితే, యీ పురపాలక సంఘాలకు ఎన్నికలు జరపకుండా ఆఫీసర్స్ చేతుల్లో పెట్టి మన ప్రజాస్వామ్యానికి పూర్వపు ప్రభుత్వాలు గొడ్డలిపెట్టు పెట్టాయని మనవిచేస్తున్నాను. అయితే మా ప్రభుత్వం వచ్చిన తరువాత, ముఖ్యమంత్రిగారు గాని, కన్‌సర్న్‌డ్ మినిస్టర్ గారు గాని వెంటనే ఎన్నికలు జరపాలని చాల ఆదుర్దాతో వున్నారు. అయితే, ఎట్లానో యింతకాలం ఆలస్యం అయింది. యిప్పుడు డైరెక్టు ఎలక్షన్స్ జరపాలని, యంగర్ జెనరేషన్‌కు వోటింగు హక్కు యిస్తే బాగుంటుందని ఆలోచన రావడం వల్ల యీనాడు యీ అమెండుమెంటు తీసుకురావడం, యీ ఆరు నెలలు పొడగించడం జరుగుతున్నది. అయితే యీ ఆరు నెలల తరువాత మరల పోస్టుపోన్ చేయకుండా ఎన్నికలు జరిపించాలి. అట్లానే యికముందు ఏ ప్రభుత్వం కూడా యిట్లా సూపర్‌సీడ్ చేసి ఆఫీసర్స్ చేతికి పురపాలక సంఘాలు అప్పగించకుండా సూపర్‌సీడ్ చేసిన వెంటనే ఎలక్షన్స్ జరిపించాలని, అంతవరకు ఆ చైర్మన్‌గాని; కౌన్సిల్‌గాని కేర్‌టేకర్ గవర్నమెంట్‌గా వుండాలని పెట్టాలి, అట్లా పెట్టినప్పుడే యీ ఆఫీసర్స్ బెడద, నిరంకుశత్వం పోతాయని, యిది తప్పకుండా తీసుకురావాలని మనవిజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ వి. నాగేశ్వరరావు :— అధ్యక్షా, గౌరవసభ్యులు జగన్నాథంగారు, అళ్వార్ దాస్ గారు చెప్పిన విషయాలను గమనించే ప్రభుత్వం అతి త్వరలోనే ఎలక్షన్స్ జరపాలనే నిర్ణయం తీసుకుంది. ప్రతిపక్షంవారు చేసిన సూచినలను కూడా ఆలోచించిన తరువాత, దీనికి కొంత కాలం పడుతుంది కాబట్టి, యీ ఆరు మాసాల కాలపరిమితిని కోరడం జరిగింది. అంతేగాని, ఎలక్షను

పోస్టుపోన్ చెయ్యాలనిగాని, కమీషనర్సుకు అధికారాలు యిచ్చి వారి ద్వారా పరిపాలన చేయించాలనే వుద్దేశం ప్రభుత్వానికి లేది. అతి త్వరలోనే ఎలక్షన్సు జరిపిస్తాము. ప్రజాప్రతినిధుల పరిపాలన తీసుకువస్తాము అని మీద్వారా మనవిజేస్తున్నాను. అందువలన దీనిని పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

Mr. Deputy Speaker:—The question is:

"That the Andhra Pradesh Municipalities (Fourth Amendment) Bill, 1978 be taken into consideration."

The Motion was adopted and the Bill was considered,

Mr. Deputy Speaker:—The question is:

"That clauses 2 and 3 do stand part of the Bill".

The Motion was adopted and clauses 2 and 3 were added to the Bill.

Sri Vadde Nageswara Rao :—Sir. I beg to move:

"For "the Andhra Pradesh Municipalities (Fourth Amendment) Act, 1978, substitute "the Andhra Pradesh Municipalities(Third Amendment Act, 1978 ".

Mr. Deputy Speaker :—Amendme it moved.

The question is:

"For "the Andhra Pradesh Municipalities (Fourth Amendment) Act, 1978, substitute " the Andhra Pradesh Municipalities (Third Amendment) Act, 1978 ".

The amendment was adopted.

MR. Deputy Speaker:—The question is:

"That Clause 1, as amended, do stand part of the Bill".

The Motion was adopted and Clause 1, as amended, was added to the Bill.

Mr. Deputy Speaker :—The question is:

"That the Fnacting Eormula and Long Title do stand part of the Bill.

The Motion was adopted and Enacting Formula and the Long Title were added to the Bill.

Sri Vadde Nageswara Rao :—Sir, I beg to move:

"The Andhra Pradesh Municipalities (Fourth Amendment) Bill 1978 be passed."

Mr. Deputy Speaker:—Motion moved.

(Pause)

The question is:

"The Andhra Pradesh Municipalities (Fourth Amendment) Bill 1978 be passed."

The Motion was adopted and the Bill was Passed.

The Hyderabad Municipal Corporation (Amendment) Amending Bill, 1978.

Sri Vadde Nageswara Rao :—Sir, I beg to move:

"The Hyderabad Municipal Corporations (Amendment) Amending Bill, 1978 be taken into consideration."

Mr. Deputy Speaker :—Motion moved.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (హిమాయత్‌నగర్) :— అధ్యక్షా, స్పెషల్ ఆఫీసర్లకు ఎక్స్‌టెన్షన్ ఇవ్వటం కోసం ఈ సవరణ తీసుకురావడం జరుగుతోందని 1-20 p.m. స్టేట్‌మెంట్ ఆఫ్ ఆబ్జెక్ట్స్ అండ్ రీజన్స్‌లో చెప్పబడి ఉంది. వోటింగ్ వయస్సును 18 సంవత్సరాలకు తగ్గించినందువల్ల ఈ పొడిగింపు కావలసి వచ్చిందని కారణం చెబుతున్నారు. జనతాపార్టీ తన ఎలక్షన్ మానిఫెస్టోలో వోటింగు వయస్సును 18 సంవత్సరాలకు తగ్గిస్తామని చెప్పడం జరిగింది ఎన్నికలు జరిగిన తరువాత మేము ఒక పార్టీ సమావేశంలో 18 సంవత్సరాలకు వోటింగు వయస్సును తగ్గించాలని తీర్మానంచేసి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ విషయంలో ప్రతిపక్షాల విజ్ఞప్తిని మన్నించినందుకు నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు జరిగి క్రొత్త ప్రభుత్వం ఏర్పడి 3-4 మాసాలు కావస్తున్నది. స్పెషల్ ఆఫీసరుకు సెప్టెంబరువరకు టైం ఉంది ఈ కారణంగా సంవత్సరం పాటు టైం తీసుకోవలసిన అవసరం లేదు. ఎమర్జెన్సీ కాలంలో ఎన్నికలు లేనందున ఆఫీసర్ల ద్వారానే పనులు జరగవలసి ఉన్నందున ప్రజలు నానా ఇక్కట్లకు గురికావడం అందరికి తెలిసినదే. తమరు ఈ పట్టణంలో ఉండేవారే కనుక తమకు ఈ ఇబ్బందులు తెలుసు. నిన్ననే నా నియోజకవర్గం చాలాభాగం పర్యటించి వచ్చాను. మంత్రిగారికి విజ్ఞప్తి కూడా ఇచ్చాను. మానవునికి కావలసిన కనీస అవసరమైన మంచినీరుకూడా ప్రజలకు సప్లయి చేయలేని స్థితిలో ఉన్నామంటే సిగ్గుచేటైన విషయం. ఉదాహరణకు ఏమ్‌సిహెచ్ కాలనీ, అంబరుపేట విషయం చెబుతాను. నిజానికి పట్టణంలో ఎక్కడ చూచినప్పటికి అటువంటి పరిస్థితులే ఉన్నాయి ఆ కాలనీలో 500 ఇళ్లు ఉన్నాయి. మొత్తం 28 బ్లాకులు. చిన్న ఉద్యోగులు, పనులు చేసుకునేవారికి జాగం ఇచ్చారు.

అక్కడ సుమారు నాలుగు వేల జనాభా ఉంటే నాలుగు పంపులు మాత్రం ఉన్నాయి. వాటికికూడా ప్రెషర్ చాలక నీరు క్రిందకు పోయి పట్టుకోడం జరుగుతున్నది ఆడవారు క్యూలతో నిలబడి నీరు తీసుకోవడం సాధ్యంకాక తగాదాలు పడుతుంటారు తగాదాలలో కాళ్లు, చేతులు విరగగొట్టుకోడంకూడ ఉంది. వారు ఎవరికి మొర పెట్టుకోవాలి ? వారి ప్రతినిధి ఎవరైనా ఉంటే చెప్పుకుని చర్చించుకుని ఏదైనా పరిష్కరించుకోగలుగుతారు. స్పెషల్ ఆఫీసరు వద్దకు ప్రజలు పోవాలంటే ఎక్కడ జరుగుతోంది? ఎవరు వింటారు ? ఎంత సేపు నిలబడి నీళ్ళు తీసుకోగలరు ? డ్రైనేజికి సంబంధించి పైన ప్రొటెక్షన్ పోవడంవలన అందులో పిల్లలు పడి చచ్చిపోతున్నారు. ఆ చోటికి తీసుకువెళ్ళి నాకు చూపించారు. మొర పెట్టుకుంటే వినేవారు లేరు. చాలా రోజులుగా అట్లాగే ఉంది. అందులో ఇంకా ఎంతమంది పిల్లలు పడి చచ్చిపోవాలో ? ఆ కాలనీలో ఒక బావి ఉంటే అందులో ఒక పంప్ సెట్ పెట్టుకుంటే నీళ్ళ సమస్య పరిష్కారం అవుతుందని అనుకుని ఆ విధంగా చేస్తే మీరు ఎట్లా పంపు సెట్ పెట్టుకున్నారు. ని టెక్నికల్ అబ్జక్షన్ తీసుకుని బంద్ చేయించారు. ఏ విధంగానేనా సమస్యలు పరిష్కారం చేసేది ? వారికి సహాయం చేసేదిపోయి యీ విధంగానేనా చేసేది ? నేను మచ్చుకు చెబుతున్నాను. ఎలక్షన్లు ఎంత దూరం పోస్టుపోన్ చేసుకుంటూ పోతే అంతగా ఇబ్బందులు పెరుగుతాయి. మార్చిసరకు ఆగవలసిన పని లేదు, నవంబరునాటికి ఓటర్ల లిస్టులు తయారు చేయించి, 18 సంవత్సరాల వయస్సు వచ్చినవారినందరిని వోటర్లుగా చేర్చి, ఎన్నికలు జరిపించవచ్చును. వోటర్ల లిస్టు తయారు చేయించడానికి ఆ వ్యవధి సరిపోతుంది త్వరగా ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడానికి అందరం సహకరించి ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి నవంబరులోపల ఎన్నికలు జరిగేట్లు చేయాలని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

* శ్రీ బి. మచ్చిందర్రావు (సికింద్రాబాదు - కంటోన్మెంటు ఏరియా) :— అధ్యక్షా, వోటర్ల లిస్టును తయారు చేసేటప్పుడు హరిజనులను సపరేట్‌గా చూపించాలని కోరుతున్నాను. అధిక సంఖ్యలో షెడ్యూల్డు తరగతుల వారున్నారు. ఎలక్టోరల్ రోల్స్‌లో సపరేట్ కాలం వుంది డిలిమిటేషన్ నియోజకవర్గములు చేసేటప్పుడు తప్పకుండా వారికి ప్రత్యేక నియోజకవర్గము. ఆ పద్ధతిపై వారికి రావలసిన సీట్లు వచ్చేట్లు చూడాలి. వారికి అధిక సంఖ్యలో సీట్లు రావలసి వుంది. జంట నగరాల్లో స్లం క్లియరెన్సు చాలా జరుగుతున్నట్లు చెబుతూంటారు కాని ఎక్కడా సరిగా జరగడంలేదు. ఉదాహరణకు సికింద్రాబాదులో ఐడియల్ కాలనీ అని 300 ఇండ్లు నిర్మించారు ట్రిబుల్ స్టోరీడ్ బిల్డింగ్స్. చాలా ఇన్‌సానిటరీ కండిషన్స్ అక్కడ వున్నాయి. ఎలక్ట్రిసిటీ లేదు. నీరు ఇవ్వకముందే టెనెంట్లుగా ఉన్నవారికి ఎలాట్‌మెంట్ చేశారు. అదేవిధంగా సనత్‌నగర్, మలకపేట ఏరియాలలో కూడా ఇన్‌సానిటరీ కండిషన్స్ ఉన్నాయి. రోడ్లు త్రవ్వించిన తరువాత వారివద్ద డబ్బు తీసుకొని నల్లాలకొరకు సక్రమమైన పద్ధతిలో బాగు చేయడం లేదు. త్వరగా ఎన్నికలు జరిపించాలని కోరుతున్నాను.

శ్రీ వి. నాగేశ్వరరావు :—అధ్యక్షా, లక్ష్మీకాంతమ్మ గారు చెప్పినట్లు, ఎన్నికలు తొందరగా జరిపించే విషయములో నేను ఏకీభవిస్తున్నాను. స్పెషల్ ఆఫీసర్ల పరిపాలన కొనసాగించాలనే అభిప్రాయం మాకు లేదు. తిరిగి వోటర్ల లిస్టులు తయారు కావడానికి సుమారు 5-6 మాసాలు పడుతుంది.

వార్డుల విభజన జరగాలి. అన్ని ఫార్మాలిటీస్ పూర్తి చేయాలి కాబట్టి 6 మాసాలు అని పెట్టాము.

శ్రీ బి మఛ్చీంద్రరావు:—పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్ సర్. పార్లమెంటు ఎన్నికలకే ఎన్‌రోల్‌మెంట్ ఆఫ్ ఓటర్స్ ఒక నెలలో పూర్తి చేశారు. దీనికిఎందుకు 6 నెలలు

శ్రీ వి. నాగేశ్వరరావు:—తొందరలోనే పూర్తిచేసి ఎన్నికలు పెట్టాలనే ఉద్దేశ్యముతోనే 6 మాసాలు టైముతీసుకున్నాము. అంతవరకు ఎన్నికలు జరపకుండా వుండాలని కాదు. అన్ని ఫార్మాలిటీస్ పూర్తిచేసి ఎన్నికలు పెట్టి ప్రజా ప్రతినిధులకు పరిపాలన అప్పగించడం జరుగుతుంది. ప్రజల అవసరాలు తీరుతాయి పనులు జరుగుతాయి.

Sri B. Maschindra Rao:-I request the Minister to increase the seats according to the population.

శ్రీ వి. నాగేశ్వరరావు:—అది దానిలో రాదు

Mr. Deputy Speaker.-The question is:

"That the Hyderabad Municipal Corporation (Amendment) Bill, 1978 be taken into consideration".

The Motion was adopted and the Bill was considered.

Mr. Deputy Speaker:-The question is:

"That Clause 2 do stand part of the Bill".

The Motion was adopted and Clause 2 was added to the Bill.

Mr. Deputy Speaker;-The question is:

"That Clause 1. Enacting Formula and Long Title do stand part of the Bill".

The Motion was adopted and Clause 1, Enacting Farmula and Long Title were added to the Bill.

Sri V. Nageswara Rao:-Sir, I beg to move:

"That the Hyderabad Municipal Corporation (Amendment) Amending Bill, 1978 be passed".

Mr. Deputy Speaker:-Motion moved.

The questionis.

"That the Hyderabad Municipal Corporations (Amendment) Amending Bill, 1978 be passed".

The Motion was adopted and the Bill was passed.

Mr. Deputy Speaker:-The House now stands adjourned to meet again at 8-30 a.m. tomorrow.

As already informed by the Chief Minister the Members are requested to be present at 4-30 p.m. today to hear the address of the President of India.

(The House then adjourned to meet again at 8-30 a.m. on Thursday the 29th June, 1978.